నవతెలంగాణ

వరంగల్, హనుమకొండ, జనగామ
మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి

గురువారం 24, ఆగస్టు 2023 | 1

బతుకమ్మ వేడుకలకు ఎమ్మెల్సీ కవితను ఆహ్వానించిన దాస్యం



నవతెలంగాణ-హన్మకొండ

బతుకమ్మ పండుగను విశ్వవ్యాప్త చేసి, బతుకమ్మ ఖ్యాతిని ఖండాంతరాలు దాటించిన ఎమ్మెల్సీ కవితను బుధవారం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ కలిశారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో జరగబోయే బతుకమ్మ వేడుకలకు కవితను మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వానించారు. వినయ్ భాస్కర్ ఆహ్వానానికి సానుకూలంగా స్పందిస్తూ తప్పకుండా హాజరవుతానని కవిత హామీ ఇచ్చారు.

ఏనుమాముల వ్యవసాయమార్కెట్ పర్సన్ ఇంఛార్జిగా మల్లేశం



నవతెలంగాణ-కాశిబుగ్గ

మార్కెటింగ్ శాఖ వరంగల్ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు ఇ.మల్లేశం బుధవారం ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ పర్సన్ ఇన్చార్జిగా బాధ్యతలు స్వీకరించారు. ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం పదవీకాలం ఇటీవల ముగియడంతో పర్సన్ ఇన్చార్జిగా మల్లేశం బాధ్యత స్వీకరించారు. కాగా మార్కెట్ పర్సన్ఇన్చార్జిగా బాధ్యతలు స్వీకరించిన మల్లేశంకు ఉన్నతశ్రేణి కార్యదర్శి బీవీ రాహుల్ తోపాటు సిబ్బంది పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ అధికారులు బియబాని, రాము, రాజ్ కుమార్, నర్సింగం, గంగాధర్, నర్సింగరావు, కష్ణమీనన్, వెంకన్న, శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఆండ్రాయిడ్ యాప్ ద్వారా మోసపోయిన యువతి

ఏపీకి చెందిన మోసగాడిగా గుర్తింపు

మహిళను కాపాడిన హసన్‌పర్తి పోలీసులు



నవతెలంగాణ-హసన్‌పర్తి

షేర్‌చాట్, స్నాప్‌చాట్ ఆండ్రాయిడ్ యాప్‌ల ద్వారా యువతులను మోసం చేస్తూ డబ్బు, బంగారు ఆభరణాలను దండుకున్న యువకుడిని హసన్‌పర్తి పోలీసులు అరెస్టు చేయడంతో పాటు సకాలంలో స్పందించి ఈ మాయగాడి వద్ద నుంచి హసన్‌పర్తికి చెందిన యువతిని సైతం రక్షించారు. కాజీపేట ఏసీపీ డేవిడ్‌రాజ్ కథనం ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, సత్యసాయి జిల్లా, కొత్తచెరువు మండలం, కలమర్ల గ్రామానికి చెందిన ఇమ్రాన్ 32) అనే యువకుడు సులభంగా డబ్బు సంపాదించాలనే లక్ష్యంతో షేర్ చాట్, స్నాప్ చాట్ యాప్‌ల ద్వారా గుర్తు తెలియని మహిళలు, యువతులతో ఛాటింగ్ ముసుగులో వారికి పరిచయం చేసుకొని మహిళల నుండి డబ్బు, బంగారు నగలను దోచుకొనేందుకు ప్రణాళిక వేసుకున్నాడు. ఇందులో భాగంగా హసన్‌పర్తి మండలానికి చెందిన మహిళతో గత రెండునెలల క్రితం షేర్ చాట్ అండ్రాయిడ్ యాప్ ద్వారా నిందితుడు పరిచయం పెంచుకున్నాడు. ఈ పరిచయంతో ఇరువురు షేర్ చాట్ యాప్ ద్వారా వీడియో కాల్స్ చేసుకోవడం కూడా ప్రారంభించారు. నిందితుడు తాను అనుకున్న ప్రకారం తాను ధనవంతుడిని కావడంతో పాటు, సత్యసాయి జిల్లాలో స్వంత ఇల్లు వుందని, తన వద్దకు వస్తే ఇద్దరం కలిసి వుందామని సదరు బాధిత మహిళను నిందితుడు నమ్మించాడు. నిందితుడి సూచనల మేరకు బాధిత మహిళ తన ఇంటిలోని బంగారు ఆభరణాలను తీసుకోని ఈ నెల 8వ తేదిన ఇంటి నుండి వెళ్ళి సత్యసాయి జిల్లాలోని నిందితుడిని కలుసుకుంది. నిందితుడు ముందుగా కలిసి జీవించేందుకుగాను ముందుగా డబ్బు అవసరమని, తిరిగి ఇస్తానని బాధిత మహిళను నమ్మించి ఆమెవద్ద వున్న బంగారంలో కొంత బంగారు ముత్తూట్ ఫైనాన్స్‌లో తాకట్టుపెట్టి ఒక లక్ష యాభైవేల రూపాయలను నిందితుడి ఖాతాలోకి మళ్ళించుకున్నాడు. డబ్బురావడంతో నిందితుడు బాధిత మహిళ కలిసి అనంతరపురంలో మూడురోజులు ఉన్నారు.

అనంతరం వైజాగ్, గాజువాక, విజయవాడ, బెంగుళూరు, హంపి ప్రాంతాల్లో అతిథిగృహాలతోపాటు, తెలిసిన స్నేహితుల ఇండ్లలో బస చేసారు. ఇంటి నుండి మహిళ అదృశ్యం కావడంతో సదరు మహిళ కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు ఇవ్వడంతో కేసు నమోదు చేసుకున్న హసన్‌పర్తి పోలీసులు దర్యాప్తును వేగవంతం చేపట్టినట్లు తెలిపారు. ప్రస్తుతం పోలీసుల వద్ద ఉన్న అత్యాధునిక టెక్నాలజీని ఉపయోగించి నిందితుడితో పాటు బాదిత మహిళ కదలికలపై నిఘా పెట్టారు. బుధవారం నిందితుడు బాధిత మహిళతో కలిసి రైలులో హైదరాబాద్ నుంచి కాజీపేట మీదుగా విజయవాడకు ప్రయాణిస్తున్నట్లు గుర్తించి రైలులో తనిఖీలు నిర్వహించి నిందితుడు ఇమ్రాన్‌తో పాటు బాదిత మహిళను అదుపులోకి తీసుకొని విచారించారు. దీంతో నిందితుడు ఇమ్రాన్ నేరాన్ని అంగీకరించడంతో పాటు గతంలోను ఇలాంటి నేరానికి పాల్పడుతున్నట్లు అంగీకరించినట్లు ఏసీపీ డేవిడ్ రాజ్ వివరించారు. బాదిత మహిళను క్షేమంగా వారి కుటుంబ సభ్యులకు అప్పగించి నిందితుడు ఇమ్రాన్‌ను అరెస్టుచేసి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. బాదిత మహిళను క్షేమంగా వారి కుటుంబ సభ్యులకు అప్పగించడంతో పాటు నిందితుడిని పట్టుకోవడంలో కీలకంగా నిలిచిన కాజీపేట ఏసీపీ డేవిడ్ రాజ్, హసన్‌పర్తి ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపి, ఎస్సై రాజు, ఏఏఓ సల్మాన్‌పాషా, క్రైం కానిస్టేబుల్ క్రాంతికుమార్‌లను వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి.రంగనాథ్ అభినందించారు. అంతేకాకుండా గుర్తు తెలియని వ్యక్తులతో సామాజిక మాధ్యమాల ద్వారా పరిచయాలు పెంచుకోవద్దని అది అత్యంత ప్రమాదకరమని యువతకు పోలీస్ కమిషనర్ సూచించారు.

ట్రాన్స్‌ఫార్మర్ మీద పడి రైతు మృతి



నవతెలంగాణ-ఎల్కతుర్తి

ప్రమాదవశాత్తు ట్రాన్స్‌ఫార్మర్‌పైన పడి రైతు మృతి చెందిన సంఘటన మండలంలోని జగన్నాధపురం గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. ఎస్సై గోదారి రాజకుమార్, రైతులు తెలిపిన వివరాల మేరకు, వ్యవసాయబావులకు సంబంధించిన ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోవడంతో అక్కడి ట్రాన్స్‌కో హెల్పర్, రైతులు ట్రాన్స్‌ఫార్మర్‌ను రిపేర్‌నిమిత్తంతరలిస్తుండగా ప్రమాదవశాత్తు ట్రాన్స్‌ఫార్మర్ మీదపడి, అదే గ్రామానికి చెందిన పెండ్యాల ఆనందం అనే రైతు చనిపోయినట్లు ఎస్సైపేర్కొన్నారు. కుమారుడు మధుకర్ ఫిర్యాదు మేరకు ఎస్సై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేసుకున్నట్లు పేర్కొన్నారు.

లారీ ఢీకొని వృద్ధుని మృతి



నవతెలంగాణ-ఎల్కతుర్తి

లారీ ఢీకొని వృద్ధుడు మృతి చెందిన సంఘటన మండలంలోని ఇందిరానగర్ గ్రామ శివారులోని బస్టాండ్ వద్ద చోటుచేసుకుంది.ఇంద్రనగర్ చెందిన గంగారం గట్టయ్య (64) పింఛన్ తీసుకోవడానికి ఎల్కతుర్తికి వెళ్తూ బస్టాండ్ వద్ద నిల్చుని ఉన్నాడు. ముల్కనూర్ నుండి ఎలుకతుర్తి వైపు వస్తున్న లారీ అతివేగంతో వచ్చి ఢీకొనడంతో రెండుకాళ్లు నుజ్జునుజ్జయి అక్కడికక్కడే చనిపోయినట్లు స్థానికులు తెలిపారు. కుమారుడు నిరంజన్ ఫిర్యాదు మేరకు ఎస్సై గోదారి రాజకుమార్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

ఉన్నత చదువులకు పేదరికం అడ్డుకాదు

ఒకే కుటుంబంలోని అక్కాచెల్లెళ్లు ఇద్దరూ వైద్యులే





నవతెలంగాణ-హనుమకొండ/సంగెం

చదువుకోవడానికి పేదరికం అడ్డు కాదని నిరుపేద కుటుంబానికి చెందిన జనగాం హరిప్రియ నిరూపించారు. వివరాల్లోకి వెళితే మండలంలోని ఎల్గూర్ రంగంపేట గ్రామానికి చెందిన జనగాం సురేష్ కవిత దంపతులు పేదరికం దృష్ట్యా హనుమకొండలో ఒక చిన్న డబ్బాదుకాణం నడుపుతూ వారి ఇద్దరు కుమార్తెలను చదివించారు. ఈ సంవత్సరం నీట్ పరీక్షలో వారి చిన్న కూతురు జనగాం హరిప్రియ ఉత్తీర్ణురాలై ప్రభుత్వ కోటాలో ఎంబిబిఎస్ సీటు సాధించింది. బుధవారం ప్రకటించిన ఫలితాల్లో కన్వీనర్ కోటాలో భూపాలపల్లి ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సీటు సంపాదించింది. గత సంవత్సరం హరిప్రియ సోదరి జనగాం శరణప్రియ కూడా కన్వీనర్ కోటాలోనే కొత్తగూడెం ప్రభుత్వ వైద్య కళాశాలలో సీటు సాధించడం విశేషం. ఒకే కుటుంబంలో ఇద్దరు అక్కాచెల్లెళ్లు ఎంబీబీఎస్ సీటు సంపాదించడంతో పలువురు అభినందించారు. చిన్న డబ్బాదుకాణం నడుపుకుంటూ ఇద్దరు కూతుళ్లను ఎంబీబీఎస్ చదివిపిస్తూ, ఉన్నత చదువులకు పేదరికంఅడ్డుకాదని నిరూపించిన తండ్రిసురేష్‌ను పలువురు అభినందిస్తున్నారు.

అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్సే : చల్లా



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ప్రతిపక్షాలు తలకిందులు తపస్సు చేసినా, ఎన్ని కుట్రలు చేసినా మళ్లీ అధికారంలోకి వచ్చేది బిఆర్ఎస్ పార్టీయేనని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి స్పష్టం చేశారు. బుధవారం హన్మకొండలోని తన స్వగృహంలో ఏర్పాటు చేసిన స మావేశంలో సంగెం మండలంలోని పలు గ్రామాలకు చెందిన కళ్యాణలక్ష్మీ లబ్దిదా రులకు చెక్కులను పంపిణీ చేశారు. నాపై నమ్మకంతో మరోమారు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి త్వం ఇచ్చినందుకు సీఎం కేసీఆర్‌కు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో బిఆర్ఎస్ ప్రజాప్రతినిదులు, అధికారులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమ పథకాల పుట్టినిల్లు తెలంగాణ : మంత్రి ఎర్రబెల్లి



ప్రచారం అవసరం లేదు.. ప్రజాసేవే ముఖ్యం

యువత బంగారు భవిష్యత్తుకు శాయశక్తులా కృషి

సొంత డబ్బులతో నియోజకవర్గ ప్రజలను ఆదుకుంటున్న

పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

నవతెలంగాణ-రాయపర్తి

ప్రజా సంక్షేమ పథకాల పుట్టినిల్లు తెలంగాణ రాష్ట్రం అని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళాను ప్రారంభించారు. తదుపరి లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులు అందజేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న పనులు ఏ ప్రభుత్వం చేయలేదనేది జగమెరిగిన సత్యం అని వ్యాఖ్యానించారు. తాము చేపడుతున్న సంక్షేమం పట్ల ప్రచారం అవసరం లేదని ప్రజాసేవే ముఖ్యమని స్పష్టం చేశారు. 60 ఏళ్లలో కాంగ్రెస్ పార్టీ చేసింది శూన్యం అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నీళ్లు, నిధులు, అభివృద్ధి చేస్తే ఎవరు వద్దన్నారని దుయ్యబట్టారు. కేసీఆర్ సాగునీరు, తాగునీరు, కరెంట్, రైతు బంధు, దళితబంధు, డబుల్ బెడ్ రూములు, కళ్యాణ లక్ష్మీ, సబ్సిడీ ఎరువులు, మన ఊరు మనబడి వంటి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి అమలు చేయడం గర్వకారణం అన్నారు. తెలంగాణ రాష్ట్ర పథకాలను చూసి ఇతర రాష్ట్రాలు నేర్చుకుంటూ ఆదర్శంగా తీసుకుంటున్నాయన్నారు.

కరోనాలో సొంతగా 5 కోట్ల రూపాయలతో ఆనందయ్య మందు, నిత్యావసర వస్తువులు నియోజకవర్గ ప్రజల కోసం ఖర్చు చేశాను అని తెలిపారు. మండలానికి అంబులెన్స్ ఇచ్చాను అని చెప్పారు. పాలకుర్తి నియోజకవర్గ ప్రజల కోసం ఎంతటి కష్టమైన పడతాఅన్నారు. మహిళలకు కుట్టుమిషన్ శిక్షణ ఇస్తున్నామని.. కుట్టుమిషన్ నేర్చుకున్న ప్రతి ఒక మహిళకు జీవనోపాధి కల్పిస్తామని హామీ ఇచ్చారు. కుటుంబ సభ్యులు ఇస్తున్న డబ్బులతో ప్రజలకి సేవలు అందిస్తున్న అని పేర్కొన్నారు. నాలుగు కోట్లు ఖర్చు చేసి యువతకు డ్రైవింగ్ లైసెన్సులు ఇస్తున్న అన్నారు. వాహనాలు ఉన్న ప్రతి ఒక్కరికి లైసెన్స్ ఉండలనేదే నా లక్ష్యం అన్నారు. హెల్మెట్లు కూడా ఇస్తా అని హామీ ఇచ్చారు.



ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి సంసిద్ధం అవుతున్నానని తెలిపారు. యువత వర్ధిడిలో జరుగుతున్న ఉత్సవాలకు పెద్దఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఆర్డీఓ ఆఫ్రిన్‌సిద్దిఖీ, ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జడ్పీటీసీ రంగు కుమార్, ఎంపీడీఓ కిషన్, ఎంపిఓ రాంమ్మోహన్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మునావత్ నరసింహనాయక్, రైతుబంధు మండల కో-ఆర్డినేటర్ సురేందర్‌రావు, పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, సర్పంచులు గారె నర్సయ్య, గోవర్ధన్ రెడ్డి, సుమతి యాదవరెడ్డి, దీప్లా, హేమలత రవీందర్‌రెడ్డి, సూదులు దేవేందర్, శ్రీలత శ్రీనివాస్, ఎంపీటీసీ ఐత రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

స్టేషన్ ఘన్‌పూర్‌లో గులాబీ జెండా ఎగురవేస్తాం : కడియం

రాజయ్య అందుకు కట్టుబడి ఉంటానన్నారు

బీజేపీ కాంగ్రెస్ పార్టీలు ఓట్లకోసం రాజకీయాలు

నవతెలంగాణ-లింగాలఘనపురం

స్టేషన్‌ఘన్‌పూర్‌లో గులాబీ జెండా ఎగురవేస్తాం.. రాజయ్య అందుకు కట్టుబడి ఉంటానని చెప్పారని, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఓట్లకోసం రాజకీయాలు చేస్తున్నాయని స్టేషనఘన్‌పూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. బుధవారం మండలంలోని నెల్లుట్ల ఆర్టీసీ కాలనీ బైపాస్ వద్ద ఆయనకు జడ్పీటీసీ రాష్ట్ర యువనాయకులు గుడి వంశీధర్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ ఎత్తున స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరికి పల్లా రాజేశ్వర్ రెడ్డి, జడ్పీ చైర్మన్ సంపత్‌రెడ్డిలు పెద్ద గజమాలతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ, కాంగ్రెస్ పార్టీలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయం, ఓట్లకోసం కాంగ్రెస్ మాట్లాడుతుందని మతిలేని, నీతిలేని రాజకీయాలు కాంగ్రెస్, బీజేపీలు చేస్తున్నాయన్నారు. స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగురవేస్తామని కడియం శ్రీహరి ధీమా వ్యక్తం చేశారు. రాజయ్య సహకరిస్తారా ? అని విలేకరులు ప్రశ్నించగా కేసీఆర్ నిర్ణయానికి రాజయ్య కట్టుబడి ఉంటానని ఇప్పటికే ప్రకటించారు. అందరం కలిసి కేసీఆర్ నాయకత్వంలో పనిచేసి బీఆర్ఎస్‌ను గెలిపించుకుంటామని కడియం అన్నారు.

నియోజకవర్గంలో ప్రజల అభిప్రాయాలు, సర్వేలు చేసిన సీఎం కేసీఆర్ టిక్కెట్‌లు ప్రకటించారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు సీఎం కేసీఆర్ పాలన పట్ల సంతోషంగా ఉన్నారు. మూడవ సారి కేసీఆర్ సీఎం కావడం ఖాయం. ప్రజలు కేసీఆర్‌ను మరోసారి ఆశీర్వదించటానికి సిద్ధంగా ఉన్నారన్నారు. గత రెండు రోజుల క్రితం అసెంబ్లీ ఎన్నికల్లో బరిలోనిలిచే బీఆర్ ఎస్ అభ్యర్థుల జాబితాను సీఎంకేసీఆర్ ప్రకటించిన విషయం తెలిసిందే. స్టేషన్ ఘన్‌పూర్ నియోజక వర్గంలో ప్రస్తుత ఎమ్మెల్యే రాజయ్య స్థానంలో కడియం శ్రీహరిని ఎమ్మెల్యే అభ్యర్థిగా సీఎం కేసీఆర్ ప్రకటించారు.





తనకు టికెట్ ఇవ్వకపోవటం పట్ల రాజయ్య స్పందిస్తూ సీఎం కేసీఆర్ గీసిన గీతనుదాటేది లేదని, ఆయన ఆదేశాలను పాటిస్తూ బీఆర్ఎస్ శ్రేణులు ప్రతిఒక్కరూ ముందుకు పోవాలని అన్నారు. తన స్థాయికి తగ్గకుండా అవకాశం కల్పిస్తానని, ఇప్పటికంటే ఉన్నతంగా చూస్తానని సీఎం హామీ ఇచ్చారని రాజయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు చిట్ల స్వరూపరాణిభూపాల్ రెడ్డి, గణపతి, శ్రీధర్, చిన్నయాదమ్మ, ఎంపిటిసిలు కష్ణవేణి శ్రీనివాస్‌రెడ్డి, రాజిరెడ్డి, సిద్దులు, నాయకులు భాస్కర్ రెడ్డి, బొయిని రాజు, చంద్రమౌళి, గంగధర్, నాగరాజు, కష్ణ, నాగేందర్, ఆనందం, బాలరాజు, కృష్ణారెడ్డి, రాజు, చంద్రయ్య, పాల్గొన్నారు.

బీసీలకు ద్రోహం చేసిన కేసీఆర్‌కు గుణపాఠం తప్పదు

బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్రాములు



నవతెలంగాణ-హన్మకొండ

జనాభా ప్రాతిపదికన బీసీలకు సీట్లు కేటాయించాలని రాష్ట్రవ్యాప్తంగా బీసీలు ఆందోళనలు నిర్వహిస్తుంటే 56 శాతంపైగా జనాభా ఉన్న బీసీలకు రానున్న శాసనసభఎన్నికల కోసం కెసిఆర్ ప్రకటించిన బీఆర్ఎస్ అభ్యర్థులలో కేవలం 20 శాతం సీట్లు మాత్రమే బీసీలకు కేటాయించడం బీసీలకు ద్రోహం చేయడమేనని బీసీహక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు తాటిపాముల వెంకట్రాములు విమర్శించారు. పది శాతం కూడా లేని అగ్రవర్ణాలకు 50శాతానికి పైగా సీట్లు కేటాయించడం ముఖ్యమంత్రి నిజస్వరూపాన్ని భూస్వామ్య ఫ్యూడల్ మనస్తత్వాన్ని బయటపెట్టిందన్నారు. బి.ఆర్.ఎస్ పాలన లో బీసీలకు అడుగడుగున అన్యాయమే జరిగిందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో 34 శాతంఉన్న బీసీల రిజర్వేషన్లు23 శాతానికి తగ్గించిన ఘనత కేసిఆర్ కి దక్కిందన్నారు. బీసీ కార్పొరేషన్ ద్వారా రుణాల కోసం ఐదున్నర లక్షల మంది దరఖాస్తు చేస్తే ఏ ఒక్కరికి ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. ఎన్నికల ముందు బీసీల లోని కొద్ది కులాలకు మాత్రమే బీసీబంధు ప్రకటించడం అది కూడా అమలు జరపకుండా దగా చేయడం, గృహలక్ష్మి మొదలైన పథకాలను ఎన్నికల ముందు ప్రవేశపెట్టి ఆర్భాటంగా ప్రచారం చేసినంత మాత్రాన ప్రజలు నమ్మబోరన్నారు. ఎవరైనా ఒకటి రెండుసార్లు మోసంచేయగలరు కానీ ఎల్లకాలం చేయలేరన్నారు. బీసీలు రాజకీయ చైతన్యంతో సంఘటితమై దగాకోరు పాలకులకు గుణపాఠం చెప్పాలన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ తో సహా రాజకీయ పార్టీలు బీసీలకు జనాభా ప్రాతిపదికన సీట్లు కేటాయించాలని లేనిచో బీసీలఆగ్రహానికి గురికావలసి వస్తుందని వెంకట్రాములు హెచ్చరించారు.

వికలాంగుల జీవితాల్లో వెలుగులు నింపుతున్న ప్రభుత్వం

రాష్ట్ర దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవరెడ్డి



నవతెలంగాణ-భూపాలపల్లి

వికలాంగుల జీవితాల్లో రాష్ట్ర ప్రభుత్వం వెలుగులు నింపుతోందని రాష్ట్ర దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మెన్ వాసుదేవ రెడ్డి అన్నారు. బుధవారం జయశంకర్-భూపాలపల్లిలోని ఇల్లందు క్లబ్ హౌస్‌లో ఏర్పాటు చేసిన దివ్యాంగులకు అదనంగా పెన్షన్ పెంపుదల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ భవ్యేశ్ మిశ్రా ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇచ్చినమాట ప్రకారం దివ్యాంగుల బ్యాంకు ఖాతాలలో రూ. 4016 పెన్షన్ జూలై మాసం నుంచి ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. దివ్యాంగుల పెన్షన్‌పెంపు సందర్భంగా సీఎం కేసీఆర్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపిన సమయంలో గృహలక్ష్మి పథకంలో దివ్యాంగులకు రిజర్వేషన్ కల్పించాలని చేసిన విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించి దివ్యాంగులకు 5శాతం, మైనారిటీలకు లక్ష రూపాయల ఆర్థిక సహాయంలో సైతం 5శాతం రిజర్వేషన్ కల్పించారన్నారు. రెండు పడక గదులలో సైతం దివ్యాంగులకు ఐదు శాతం కోట కేటాయించినట్టు తెలిపారు. భూపాలపల్లిజిల్లాలో నిర్మించిన 1000 డబుల్‌బెడ్‌రూం ఇండ్లలో దివ్యాంగులకు కోటా ప్రకారం ఇండ్లు గ్రౌండ్ ఫ్లోర్లు కేటాయించామన్నారు.

దివ్యాంగులకు పెన్షన్ కింద ప్రభుత్వం ఇప్పటివరకు 10 వేల 312 కోట్ల నిధులు విడుదల చేసిందని, గతంలో 3లక్షల మంది దివ్యాంగులకు పెన్షన్ అందిస్తే నేడు ఆ సంఖ్య 5 లక్షల 11 వేలకు పెరిగిందని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా భూపాలపల్లి జిల్లాలో దివ్యాంగులకు ప్రత్యేకంగా కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయడం జరిగిందని, దీనికి కృషిచేసిన స్థానిక ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్లను అభినందిస్తున్నట్లు ఆయన తెలిపారు. భూపాలపల్లి అభివద్ధి దిశగా ఎమ్మెల్యే ప్రతి నిత్యం కృషి చేస్తున్నారని, ఈ భూపాలపల్లి పట్టణానికి ఔటర్‌రింగ్‌రోడ్డు మంజూరు చేయడం జరిగిందని, ప్రజా సంక్షేమం అభివద్ధి దిశగా పయనిస్తున్న భూపాలపల్లిలో స్థానిక ఎమ్మెల్యేకు ప్రజలుఅండగా ఉండాలని పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 6863మంది దివ్యాంగులకు రూ .2,75,61,808లు అందిస్తున్నామని కలెక్టర్ అన్నారు. జిల్లాలో 25 లక్షల రూపాయలతో దివ్యాంగుల కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేశామని దానిని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ గారిచే ప్రారంభించడం జరిగిందని, అందులో మౌలిక సదుపాయాల కల్పనకుసైతం నిధులు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ప్రభుత్వం పథకాలు జిల్లాలో పారదర్శకంగా అమలు చేస్తామని, రెండు పడక గదుల ఇండ్ల కేటాయింపులో ఎలాంటి ఆరోపణలు లేకుండా పారదర్శకంగా చేయడం జరిగిందని అదేవిధంగా గృహలక్ష్మి పథకంలో సైతం లబ్దిదారులను అత్యంత పారదర్శకంగా ఎంపిక చేస్తామని పేర్కొన్నారు.

ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా దివ్యాంగులకు సంక్షేమ భవనం ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. పెరిగిన రూ.4016 పెన్షన్‌లతో నియోజకవర్గంలో దాదాపు 5319మంది దివ్యాంగులకు రూ.21,361,104లు అందిస్తుందని, ప్రభుత్వ పరమైన సంక్షేమ పథకాల్లో వికలాంగులకు ప్రత్యేక రాయితీ కల్పిస్తుందని తెలిపారు. దివ్యాంగుల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారన్నారు. పథకాల రూపంలో అన్ని వర్గాలకు ఆర్థికలబ్ధిని అందజేస్తూ ముందుకు సాగుతున్నారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ వైస్ చైర్ పర్సన్ శోభారాణి, మున్సిపల్ చైర్ పర్సన్ వెంకట రాణి సిద్దు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, ఎంపీపీలు, సర్పంచులు కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు సంబంధిత అధికారులు దివ్యాంగులు వద్దులు తదితరులు పాల్గొన్నారు.

దేశానికే ఆదర్శంగా సంక్షేమ పథకాలు

వికలాంగులకు పెన్షన్ ఉత్తర్వు పత్రాలను అందజేసిన అరూరి



నవతెలంగాణ-వర్ధన్నపేట

ఆసరా అవసరమైన దివ్యాంగులకు అందిస్తున్న మొత్తాన్ని పెంచిన ముఖ్యమంత్రి కేసీఆర్ వారికీ మరింత ఆర్థిక భరోసా కల్పించారాని బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ తెలిపారు. బుధవారం వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ఎంఎంఆర్ గార్డెన్స్‌లో నియోజకవర్గ పరిధిలోని పర్వతగిరి, వర్ధన్నపేట మండలాల వికలాంగులకు పెంచినపెన్షన్ ఉత్తర్వు పత్రాలను ఎమ్మెల్యే అరూరి రమేష్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఏరాష్ట్రంలో లేనివిధంగా దివ్యాంగుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నారని తెలిపారు. అత్యధిక పింఛన్లు ఇస్తున్న రాష్ట్రంగా తెలంగాణ ఇతరరాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు ఆర్థిక భరోసా కల్పిస్తూ వారికీ నెలకు అందించే పెన్షన్ ను రూ.3116ల నుండి రూ.4116లకు పెంచినట్లు వెల్లడించారు. నియోజకవర్గ పరిధిలో 5,265మంది వికలాంగులకు నెలకు రూ.2,11,44,240లు కేటాయిస్తున్నట్లు వివరించారు. అలాగే దివ్యాంగులకు పెన్షన్ పెంచడం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 5,11,656 మంది దివ్యాంగులకు లబ్ధి చేకూరుతుందని తెలిపారు. పెన్షన్ పెంపువల్ల నెలకు రూ.205.48 కోట్లు ఆసరా కింద రాష్ట్రంలోని దివ్యాంగులకు అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అప్పారావు, జెడ్పిటిసి మార్గం బిక్షపతి, మున్సిపల్ చైర్‌పర్సన్ ఆంగోత్ అరుణ, పిఏసిఎస్ చైర్మన్ రాజేష్ కన్నా, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వికలాంగులు పాల్గొన్నారు.

ఆశా కార్యకర్తలకు ఫిక్స్‌డ్ వేతనం రూ.18 వేలు ఇవ్వాలి

సీఐటీయూ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ, కలెక్టరేట్ ముట్టడి

మద్దతు తెలిపిన ములుగు ఎమ్మెల్యే ధనసరి సీతక్క





నవతెలంగాణ-ములుగు

ఆశా కార్యకర్తలకు ఫిక్స్‌డ్ వేతనం రూ.18 వేలు, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం డిఎల్ఆర్ ఫంక్షన్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి ధర్నా కార్యక్రమం చేశారు.ధర్నా అనంతరం కలెక్టరేట్ ఏఓ ప్రసాద్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ ధర్నా కు మద్దత్తు గా ములుగు ఎమ్మెల్యే దనసరి అనసూయ అలియాస్ సీతక్క మాట్లాడుతూ ఆశా కార్యకర్తలు అనేక పనిఒత్తిడి తట్టుకొని నిత్యం సేవలు అందిచటం వల్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి అవార్డ్స్, రివార్డ్ పొందారు. కనీస వేతనం నిర్ణయం చేయాలని ఆందోళన చేస్తుంటే నిర్లక్ష్యం వహిస్తూ అందరిని రోడ్ మీద పడ వేశారు అన్నారు. కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి పని చేశారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఆశాలకు భారీగా వేతనాలు ఇస్తున్నామని చెబుతూ ఆచరణలో మాత్రం పారితోషికాలు ఇస్తూ అన్యాయం చేస్తున్నారన్నారు. మీ న్యాయమైన డిమాండ్లు సాధించే వరకు పోరాడాలని అందుకు మీకు అండగా ఉంటామని అన్నారు. కనీసవేతనం రూ.18 వేలు వచ్చేవరకు పోరాటం చేయాలనీ అన్నారు. ప్రభుత్వము వెంటనే చర్చించి ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయం చేయాలని డిమాండ్ చేశారు.


సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ మాట్లాడుతు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం ఇచ్చిన కరోనా రిస్క్ అలవెన్స్ తన ఖాతాలో వేసుకుంది కానీ విడుదల చెయ్యటానికి చేతులు రావటం లేదు అన్నారు. ఆరు నెలల పిఆర్సి ఎరియర్స్ ఇవ్వకుండా అందరికీ కంటే ఎక్కువ జీతం ఇస్తున్నామని మంత్రి హరీష్ రావు మేము ఇస్తున్నదే గొప్ప అన్నట్లు ప్రకటనలు చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ లో ఫిక్స్ వేతనం రూ.10000 అమలు చేస్తున్నారు.కేరళ రాష్ట్రంలో 18000 ఇస్తున్నారు. ధనిక రాష్ట్రం బంగారు తెలంగాణలో కనీసం ప్రమాద భీమా సౌకర్యం పొందలేని దౌర్భాగ్య పరిస్థితి నెలకొన్నది. కంటి వెలుగు,లెప్రసీ,మలేరియా, టిబి సర్వేల బిల్లులు అన్నారు. సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎండి అంజాద్ పాషా, కేజికెఎస్ జిల్లాకార్యదర్శి గుండెబోయిన రవిగౌడ్, తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆర్.నీలాదేవి, చుంచు మంజుల, సంధ్య, మాధవి, జ్యోతి, నాగమణి, ఉషా, సరిత, పాప, శోభ, రమాదేవి, రాధ, రాజ్యలక్ష్మి, మధు రాణి,ఖాసీం బి,స్వరూప, కవిత, రజిత, సుమలత, శ్రావణి, 350 మంది ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆశావర్కర్ల సమస్యలు పరిష్కరించాలి : ఎమ్మెల్యే సీతక్క

ఆశావర్కర్ల సమస్యలు పరిష్కరించాలనీ,పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఆశావర్కర్ల కు 18 వేల ఫిక్సుడ్ జీతం ఇవ్వాలనీ ఆశావర్కర్ల ధర్నాకు ఎమ్మెల్యే సీతక్క మద్దతు తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆశావర్కర్లు చేస్తున్న ధర్నాకు మద్దతు తెలిపి సీతక్క మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం వస్తె మన బ్రతుకులు మారుతాయి అని నమ్మిన అన్ని వర్గాల ప్రజలను కెసిఆర్ నట్టేట ముంచిన పరిస్థితి ఉందన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా అశాలకు ఇస్తున్న పారితోషికం రూ.18వేలు ఇవ్వాలనీ టిబిస్పూటమ్ డబ్బలను ఆశావర్కర్లతో మోపించే పనిని రద్దు చేయాలన్నారు. టిబి, లెప్రసి కంటి వెలుగు తదితర పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలన్నారు. ఆశాల పనిభారం తగ్గించాలనీ, జాబ్ ఛార్జ్ ను విడుదల చేయాలనీ, 2021 జులై నుండి డిసెంబర్ వరకు 6 నెలల పిఆర్సి ఎరియర్స్ వెంటనే ఇవ్వాలన్నారు. క్వాలిటీ తో కూడిన 5 యేండ్ల పెండింగ్‌యూనిఫాంలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్,కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్ల పెల్లి రాజేందర్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బైరెడ్డి బాగ్‌వాన్‌రెడ్డి, మండల అధ్యక్షులు చాంద్‌పాషా, వర్కింగ్ కమిటీ అధ్యక్షులు నల్లెల భరత్ కుమార్,సహకార సంఘం వైస్ చైర్మన్ మర్రి రాజు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మట్టే వాడ తిరుపతి, యూత్‌కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కుల రేవంత్ యాదవ్, మండల ఉపాధ్యక్షులు అర్షం రఘు, సీఐటీయూ నాయకులు రత్నం రాజేందర్,రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రుడిపై మన అడుగు అద్భుత విజయం


మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



నవతెలంగాణ-వరంగల్

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) చేపట్టిన మూన్ మిషన్ చంద్రయాన్-3 విజయవంతమవడం చరిత్రలో అత్యంత అద్భుత విషయమని రాష్ట్ర పంచాయతీరాజ్ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. బుధవారం సాయంత్రం 6.04 గంటలకు ల్యాండర్ విక్రమ్ చంద్రుడి దక్షిణ ధృవంపై సాఫ్ట్‌ల్యాండ్ అయ్యింది. దీంతో ఈ ఘనత సాధించిన తొలి దేశంగా భారత్ నిలిచింది. చంద్రుడి పై మన తొలి అడుగుపడింది. ఇది మన పయనానికి దారి తీస్తుంది. భవిష్యత్తులో మరిన్ని విజయాలకు అంకురార్పణ జరిగిందన్నారు. ఇది భారత జాతి గర్వించదగ్గ విషయమని ఇస్రో శాస్త్రవేత్తలకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు.

పట్టణాభివృద్ధికి నిధులు మంజూరు : ఎమ్మెల్యే పెద్ది



నవతెలంగాణ-నర్సంపేట

నర్సంపేట పట్టణాభివద్ధికై రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన ఎమ్మెల్యే మాట్లాడుతూ మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ నర్సంపేట పర్యటనకు వచ్చిన క్రమంలో విజ్ఞప్తి మేరకు పట్టణంలో మౌళిక సదుపాయాలను మరింతగా మెరుగుపరచడానికి టీయుఎఫ్ఐడీసీ కింది రూ. 20 కోట్ల నిధులను మంజూరుకు అంగీకరించారని గుర్తు చేశారు. జీవో 630 ద్వారా ఇట్టి నిధులను మంజూరు చేసినట్లు ఈ ఉత్తర్వుల్లో పేర్కొన్నట్లు చెప్పారు. నర్సంపేటను ఆదర్శవంతంగా అభివృద్ధి చేయడానికి దోహదపడతాయన్నారు. వేగవంతంగా సాంకేతిక అనుమతి తీసుకొని పనులను చేపట్టాలని అధికారులకు, పాలక వర్గానికి సూచించారు. పట్టణాభివృద్ధికి ఎమ్మెల్యే అధిక నిధులు మంజూరు చేయించి నందుకు మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజనీకిషన్, కౌన్సిలర్‌లు కృతజ్ఞతలు తెలిపారు.

ఎమ్మెల్యే ఆరూరికి గజమాలతో సత్కారం



నవతెలంగాణ-కాశిబుగ్గ

ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటించిన జాబితాలో వర్ధన్నపేట నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ అభ్యర్థిగా ఆరూరి రమేష్‌కు మూడవసారి అవకాశం దక్కడం పట్ల గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం 14వ డివిజన్ అధ్యక్షుడు ముదుసు నరసింహ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ను తన నివాసంలో కలిసి గజమాలతో ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు. రాబోయే ఎన్నికలలో వర్ధన్నపేట నుండి ఆరూరి రమేష్ ను మరోసారి భారీ మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. 14వ డివిజన్‌కు చెందిన గణిపాక శివ ఆధ్వర్యంలో పలువురు యువకులు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే ఆరూరి రమేష్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో 14వ డివిజన్ కార్పొరేటర్ తూర్పాటి సులోచనసారయ్య, డివిజన్‌మహిళా అధ్యక్షురాలు మాధవి సీనియర్ నాయకులు గంద్రతి భాస్కర్, కేతిరి రాజశేఖర్, సుభాష్, మల్లయ్య, రాజేందర్, కళ్యాణ్, అజాం, అఫ్జల్, రాజాపోషాలు, స్టాలిన్, సుదర్శన్, నగేష్, చోటు, యాదగిరి, గోవిందు, సతీష్, ఎలియా, శంకర్, సలీం, శ్రీను, అజయ్, రాజు, హరిబాబు, మహేష్, గోపాల్, బాబు, విజయ, సమ్మక్క, మరియా, కోమల తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే దొంతి గ్రామాల సందర్శన

నవతెలంగాణ-చెన్నారావుపేట

ఇటీవల మండల కేంద్రంలో మృతి చెందిన జట్టబోయిన పైడి కుటుంబాన్ని బుధవారం మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పరామర్శించారు. ఎల్లాయిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్‌నాయకుడు భాషబోయిన మహేష్-లావణ్య దంపతులకు కుమార్తె చిన్నారి స్నేహిత సారీ ఫంక్షన్ వేడుకలకు మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరైచిన్నారిని ఆశీర్వదించారు. ఆయన వెంట నాయకులు కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్, మొగిలి వెంకట్ రెడ్డి, మంద యాకయ్యగౌడ్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, నన్నెబోయిన రమేష్ యాదవ్,మంచాలసదయ్య, సర్పంచ్ సిద్దేన రమేష్, భూక్య భాస్కర్,భూక్య మోహన్‌నాయక్, బండి హరీష్, రూపిక శ్రావణ్ కుమార్, సురేష్, నర్సు నాయక్, చిప్ప ఈశ్వర్,భాష బోయిన బిక్షపతి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శ్యామల చెరువు కబ్జాపై జడ్సన్ ఆరోపణలు అవాస్తవం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

గ్రేటర్ వరంగల్ బల్దియా పరిధిలోని 55 వ డివిజన్‌లోని సర్వే నంబర్ 642 లో గల శ్యామల చెరువు 67.20 ఎకరాలు ఎఫ్‌టిఎల్ పరిధిలోని చెరువు భూమి కబ్జాకు గురైందని కాంగ్రెస్ నాయకులు బక్క జడ్సన్ ఇటీవల ఎమ్మెల్యే ఆరూరిపై చేసిన ఆరోపణలు నిరాధారమని,అవాస్తమని వాటిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు శ్యామల చెరువుకట్ట మీద ఉన్న శివయ్య మీద ప్రమాణం చేస్తూ శ్యామల చెరువులో ఎలాంటి అక్రమాలు జరుగలేదని దమ్ముంటే బక్క జడ్సన్ ఎన్నికల్లో పోటీ చేయాలని 57వ డివిజన్ మాజీ కార్పొరేటర్ జక్కుల వెంకటేశ్వర్లు బుధవారం మీడియాకు ముందు సవాల్ విసిరారు.అనంతరం 55 వ డివిజన్ బారాస అధ్యక్షుడు అటికం రవీందర్ గౌడ్ మాట్లాడుతూ బీజేపీ నాయకులు బూర సురేందర్ గౌడ్ 33ఫీట్లు కలిగిన నాలాను కబ్జాచేసి అక్రమంగా 5 అంతస్తుల భవనం నిర్మించారని ఆరోపించారు. అనంతరం దళిత భూముల బాధితులు సంఘాల రాజమౌళి మాట్లాడుతూ తమ కుటుంబ అవసరాల కోసం పెళ్లిళ్ల కోసం ఎఫ్టీఎల్ పరిధిలోని తమ భూములను అమ్ముకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు చింతల లక్ష్మణ్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలి

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట-ఆత్మకూరు గ్రామాల మధ్య రోడ్డు విస్తరణ పనులలో ఇండ్లు కోల్పోయిన నిర్వాసితులకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరీ చేసి ఆదుకోవాలని బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నరహరిశెట్టి రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని అర్హులకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. సంక్షేమ పథకాలను నిరుపేదలకు, అర్హులకు అందజేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-నెక్కొండ రూరల్

నర్సంపేట శాసనసభ్యుడు పెద్ది సుదర్శన్ రెడ్డి చేతుల మీదగా చంద్రుగొండ గ్రామానికి, సంబంధించి కాంగ్రెస్ కార్యకర్తలు సుమారు 30 కుటుంబాల వరకు నెక్కొండ బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సంఘని సూరన్న ఆధ్వర్యంలో బిఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జాటోత్ రమేష్ నాయక్ , జెడ్పిటిసి సరోజన, హరికిషన్ నాయక్, బిఆర్ఎస్ మండల కార్యకర్తలు పాల్గొన్నారు.

గడప గడపకు ఎమ్మెల్యే అరూరి...

లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి కళ్యాణలక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-వర్ధన్నపేట

దేశంలో పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు అండగా నిలుస్తున్న ఏకైక ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వమని వర్ధన్నపేట ఎమ్మెల్యే శ్రీ అరూరి రమేష్ అన్నారు. బుధవారం వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని పలు తండాలు, కాలనీలకు చెందిన 21మంది కల్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్దిదారులకు రూ.21,02,436లు, ఐదుగురు ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్దిదారులకు రూ.2లక్ష 93వేల రూపాయల విలువగల చెక్కులను ఎమ్మెల్యే అరూరి రమేష్ లబ్దిదారుల ఇంటింటికి వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఈ పథకం పేద ప్రజలకు ఎంతో ఆసరాగా నిలుస్తుందన్నారు. పేదల సంక్షేమానికి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సహాయంతో ఎంతో మంది పేదకుటుంబాలకు పెళ్లి భారం తగ్గిందని తెలిపారు. ఆడపిల్లల తల్లిదండ్రులు ఆర్థికంగా ఇబ్బందిపడవద్దు అనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను ప్రవేశపెట్టారని అన్నారు. ఆరోగ్యశ్రీలో వర్తించని వ్యాధులకు సీఎంఆర్ఎఫ్ ద్వారా వైద్యచికిత్సకు తగిన ఆర్థికసాయం బాధితులకు అందిస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రెడ్లవాడలో బీఆర్ఎస్‌లోకి చేరికలు

నవతెలంగాణ-నెక్కొండ

మండలంలోని రెడ్లవాడ గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సమక్షంలో బుధవారం బిఆర్ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పెద్ది పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వల్లెపు సుధాకర్, వల్లెపు మహేష్, వల్లెపు దేవేందర్, వల్లెపు కర్ణకర్తోపాటు పలువురు బిఆర్ఎస్‌లో చేరిన వారిలోఉన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ జలగం సంపత్‌రావు, సర్పంచ్ రావుల శ్రీలత ప్రసాద్, బిఆర్ఎస్ మండల నాయకులు ఆవుల శ్రీనివాస్, ఉప సర్పంచ్ వీర భద్రయ్య, గ్రామపార్టీ అధ్యక్షుడు గడుదాసు వేణుగోపాల్, ఆర్ఎస్ఎస్ కన్వీనర్ జ యరాం, ఉపాధ్యక్షుడు రావుల వెంకన్న, వెంకట నారా యణ, గడుదాసు శ్రీనివాస్, గద్దర్, భాస్కర్, శ్రీపాల్ పాల్గొన్నారు.

నాన్ లేఅవుట్ వెంచర్ చేసేవారిపై కఠిన చర్యలు

కుడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్‌రాజ్ యాదవ్



నవతెలంగాణ-హనుమకొండ

నాన్ లేఅవుట్ వెంచర్లు చేసేవారిపై కఠిన తప్పవని కుడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్ రాజ్‌యాదవ్ అన్నారు. వరంగల్ జిల్లా ఐనవోలు మండలం పంథిని, పున్నెలు గ్రామాల పరిధిలో అక్రమ వెంచర్ల ఏర్పాటు విషయం చైర్మన్ దృష్టికి రాగా ఆయన బుధవారం కుడా అధికారులను ఆదేశించారు. పంథిని గ్రామంలోని సర్వే నంబర్ 26లో లోకేష్, సాగర్ రెడ్డి అనే వ్యక్తులు దాదాపు 6ఎకరాల్లో ఏర్పాటు చేసిన అక్రమ వెంచర్‌లో ఏర్పాటు చేసిన హద్దు రాళ్లను కుడా సిబ్బంది తొలగించారు. ప్రహరీ కూల్చివేశారు. సదరు వ్యక్తులకు నోటీసులను సైతం అందజేశారు. అలాగే పున్నెలు సర్వే నంబర్ 81లో రెండు ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన వెంచర్‌తో పాటు అదే గ్రామ పరిధిలోని 583 సర్వే నంబర్ 20 గుంటలు విస్తీర్ణంలో ఉన్న మరో నాన్‌లేఅవుట్ వెంచర్ కుడా అధికారులు చర్యలు చేపట్టారు. భూ యజమానులకు నోటీసులు అందజేశారు. ఎవరు నాన్ లేఅవుట్ వెంచర్లు చేసిన ఉపేక్షించబోమని, కఠినచర్యలు చేపడతామని కుడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్ హెచ్చరించారు.

ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా వెంచర్ ఏర్పాటు చేసిన కుడా అధికారులకు సమాచారం అందించాలని కోరారు. అంతే కాకుండా నాన్ లేఅవుట్ ప్లాట్లను కొనుగోలు చేసి వినియోగదారులు ఇబ్బందులు పడద్దని సలహా ఇచ్చారు. గృహనిర్మాణ అనుమతులు, మౌలిక వసతుల లేమీతో ఇబ్బందిపడుతున్నారని వివరించారు. భూ యజమానులు ఎవరైనా వెంచర్ ఏర్పాటు చేయదలిస్తే కుడా ఆధ్వర్యంలో పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్‌షిప్ పద్ధతిలో వెంచర్లను ఏర్పాటు చేస్తున్నామని ,ఇటీవలే ఉనికిచర్లలో సైతం కుడా లేఅవుట్ వేంచర్ ఏర్పాటు చేసి అమ్మకాలు జరిపిన విషయాన్ని గుర్తు చేశారు. కావున వినియోగదారులెవరూ నాన్ లేఅవుట్ వెంచర్లలో ప్లాట్లను కొనుగోలు చేయరాదని విజ్ఞప్తి చేశారు.

నగరానికి నేపాల్, బంగ్లాదేశ్,మాల్దీవ్‌ల ప్రతినిధులు

నవతెలంగాణ-వరంగల్

నేపాల్,బంగ్లాదేశ్, మాల్దీవ్స్ దేశానికి చెందిన ప్రతినిధుల బృందం బుధవారం నగరంలో క్షేత్రస్థాయిలో పర్యటించి నగరంలో అవలంబిస్తున్న అధునా తన శానిటేషన్ స్థితిగతులను అధ్యయనం చేశారు. నేపాల్,బంగ్లాదేశ్, మాల్దీవ్స్, జ మ్మూ కాశ్మీర్‌కు చెందిన 20మంది ప్రతినిధులు, అధికారులతో కూడిన బందం శానిటేషన్‌లో బల్దియా వినూత్నంగా అమలు చేస్తున్న పద్ధతుల అధ్యయన నిమి త్తం వడ్డేపల్లిలో గల పబ్లిక్ టాయిలెట్, అమ్మవారిపేటలోని రెండు ఎఫ్ఎస్‌టీపీలు, ఎంజీఎం ఆసుపత్రిలో నిర్వహించబడుతున్న ఎస్‌టిపిను, వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌లో గల మహిళా టాయిలెట్‌లను పరిశీలించారు. స్లడ్జింగ్, డీ స్లడ్జింగ్ విధానాలను, వ్యక్తిగత మరుగుదొడ్లను పరిశీలించి వీటి నిర్మాణం తీరు ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కుడా సమావేశ మందిరంలో నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి,కమిషనర్ షేక్‌రిజ్వాన్‌బాషాలను ఆయాదేశాల ప్రతినిధుల బృందం కలిసింది.ఈ సందర్భంగా నేపాల్,బంగ్లాదేశ్, మాల్దీవ్స్ బందానికి మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ రిజ్వాన్‌తో కలసి జ్ఞాపికను అందజేశారు.

అనంతరం మేయర్ గుండు సుధారాణి వరంగల్ మహా నగరంలో అమలు చేస్తున్న అధునాతన శానిటేషన్ పద్ధ తులను గురించి వివరిస్తూ నగరంలో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ లేదని,పూర్తిగా ఆన్-సైట్ పారి శుధ్యంపై ఆధారపడడం జ రిగిందని, నగర వ్యాప్తంగా సమర్థంగా పారిశుద్ధ్య నిర్వహణకు కట్టుబడి ఉన్నామని వరంగల్ చారిత్రక నగరం, ఒకప్పుడు కాకతీయ రాజ్యానికి రాజధాని సెప్టెంబర్ 2022లో యునైటెడ్ నేషన్స్ ఎడ్యుకేషనల్, సైంటిఫిక్ అండ్ కల్చరల్ ఆర్గనైజేషన్ (యునెస్కో) గ్లోబల్ నెట్‌వర్క్ ఆఫ్ లెర్నింగ్ సిటీస్‌లో చేరిందని, అన్నారు.కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 3-10లక్షల జనాభాలోపు అత్యంతవేగంగా కదిలే నగరంగా వరంగల్ 3వస్థానం దక్కిందని, నగరాన్ని క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ 'బహిరంగ మలవిసర్జన రహితం'గా ప్రకటించి డిసెంబర్ 2017లో భారతదేశం జనవరి 2019లో ఓడీఎఫ్ తిరిగి ధవీకరించ బడిందని.స్వచ్ఛ్ సర్వేక్షణ్ 2022 ర్యాంకింగ్ లో భారత దేశంలో వరంగల్ 62వ ర్యాంక్, తెలంగాణ రాష్ట్రంలో 2వ స్థానంలో నిలిచిందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మానసపుత్రిక కార్యక్రమం ఐన హరితహారం కొరకు బల్దియా బడ్జెట్ నుండి 10శాతం నిధులు ప్రత్యేకంగా కేటాయించి మహా నగరాన్ని హరితవనంగా తీర్చిదిద్దడం జరుగుతు న్నది.జనరల్ ఫండ్ కు అదనంగా రాష్ట్ర ముఖ్య మంత్రి కేసీఆర్, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ లు ప్రత్యేకంగా ప్రతీనెలా పట్టణ ప్రగతి ద్వారా నిధులు, సీఎంహామీ తదితర పథకాల నిధులతో కేటాయించడం వల్ల నగరంలో అభివృద్ధి చేపడుతున్నట్లు తెలిపారు. గ్రేటర్ వరంగల్ లో ఇంటిగ్రే టెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేసి ఇ-గవర్నెన్స్, ట్రాఫిక్ కంట్రోల్ సిస్టమ్, సీసీటీవీ సర్వైలెన్సు సిస్టమ్, సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంటు, పెలికాన్ సిగ్నల్‌సిస్టమ్, వేరియబుల్ మెస్సేజింగ్ సిస్టమ్, పబ్లిక్ అనౌన్సెమెంటు సిస్టమ్, ఎన్విరాన్మెంటల్ సెన్సార్ సిస్టమ్, మొదగునవి ఒకే చోట నుండి పర్యవేక్షించనున్నట్లు తెలిపారు. నగరానికి జాతీయ, అంతర్జాతీయ సందర్శకులు, బాంగ్లాదేశ్, నేపాల్ దేశాల నుండి ఇప్పటికే 6 మేయర్, అధికారుల బందాలు వరంగల్‌ను సందర్శించడం జరిగిందని అన్నారు. అనేక కార్యక్రమాలు నగరంలో ప్రయోగాత్మకంగా ప్రారంభించబడి రాష్ట్ర, జాతీయ స్థాయికి స్కేల్ చేయబడ్డాయని అన్నారు. నగరం పట్టణప్రగతి ప్రజావేదిక (సిటిజన్ ఎంగేజ్‌మెంట్ ప్లాట్ ఫాం)ను స్థాపించి, డి-స్లడ్జింగ్ ప్రచారాలు అమలులో ఈ సమూహం కీలక పాత్ర పోషిస్తుందని, నగరం లో ఆదర్శ కాలనీలో షెడ్యూల్డ్ డెస్లడ్జింగ్ ప్రారంభించబడిందన్నారు. కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా జిడబ్ల్యూఎంసీ పరిధిలోని 66 వార్డ్‌లలో నిర్వ హించిన బడుతున్న శానిటేషన్, బయో మైనింగ్, వాహనాలకు జీపీ ఎస్, ఉద్యోగులకు బయో మెట్రిక్ హాజరు, ఎఫెస్టిపి, ఎస్టీపి, ఆదాయ వ్యయాలు గురించి వివరించారు.అంతకుముందు బల్దియా లో అమలు చేస్తున్న అధునాతన శాని టేషన్ పద్ధతులు, అభివద్ధి పై రూపొందించిన డాక్యు మెంటరీని ఈ సందర్భంగా ప్రదర్శించా రు.



ఈ కార్యక్రమంలో సీఎంహెచ్ ఓ డాక్టర్ రాజేష్, ఆస్కి ప్రతినిధులు రాజ్ మోహన్, అవినాష్, ఓం ప్రకాష్‌తోపాటు నేపాల్, బంగ్లాదేశ్, మాల్దీవ్స్ ప్రతినిధులు ఫరియా తస్నిమ్, తజ్రినా హబీబ్ అనన్య, తదితరులు పాల్గొన్నారు.

తీరుమారని అధికారులపై ఎంపీపీ ఆగ్రహం



నవతెలంగాణ-నడికూడ

మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం ఎంపీపీ మచ్చా అనసూర్య అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మండలంలోని జెడ్పీటీసీ, ఎంపీటీసీలు సభ్యులు, సర్పంచులు కో-ఆప్షన్ మెంబర్లు మండలంలోని అన్ని శాఖల అధికారులు సమావేశానికి హాజరుకావాలని ముందస్తు సమాచారం అందించిన కొంతమంది అధికారులు గై హాజరు కావడంపై ఎంపీపీ మండిపడ్డారు. ఇందులో గైహాజరైన శాఖలు ఎక్సైజ్ శాఖ, మత్స్యశాఖ, రోడ్లు, భవనాల శాఖ, జిల్లా గ్రామీణ అభివద్ధి శాఖ. ఇలా అధికా రులు రాకపోతే ఆయాశాఖలకు సంబంధించిన సమస్యలపై ఎవరు సమాధానం చెప్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత సర్వసభ్య సమావేశంలో కూడా పలుమార్లు హెచ్చరించిన సమావేశానికి రాకపోవడం నిర్లక్ష్యానికి నిదర్శనమని వారిపై చర్యల నిమిత్తం ఉన్నతాధికారులకు నివేదిక తయారుచేసి పంపించడం జరుగుతుందని తెలిపారు. వచ్చిన వారి శాఖలకు సంబంధించిన పూర్తి నివేదికలను వివరించారు. అనంతరం గ్రామాలలోని సమస్యలపై మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కోడపాక సుమలత కరుణాకర్, వైస్ ఎంపీపీ చంద కుమారస్వామి, ఎంపీడీవో రాజేంద్రప్రసాద్, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పోడు సాగు దారులందరికి పట్టాలు ఇవ్వాలి : ఏఐకేఎంఎస్

నవతెలంగాణ-కాశిబుగ్గ

అటవీ భూమి గత 40సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్నా ఆదివాసులందరికీ పట్టాలు ఇవ్వాలని అఖిలభారత రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాస్కర్ డిమాండ్ చేశారు. బుధవారం ఎల్బీనగర్ లోని ఐఎఫ్టియు కార్యాల యంలో మామిడాల బిక్షపతి అధ్యక్షతన జరిగిన ఏఐకేఎంఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి భాస్కర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా ఇటీవల మరణించిన రామచంద్రయ్య, ప్రజా గాయకుడు గద్దర్ కు నివాళులు అర్పించారు. అనంతరం భాస్కర్ మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసులందరికీ పట్టాలిస్తానని ప్రకటించి దరఖాస్తు చేసుకున్న వారిలో సగం మందికి మాత్రమే ఇచ్చిందని పోడు భూములు రక్షించుకొనుటకు ఆదివాసులు చేసినటువంటి పోరాటంలో రాష్ట్ర ప్రభుత్వం అనేకమంది పై అక్రమ కేసులు బనాయించిందని వాటిని వెనక్కి తీసుకోవాలన్నారు. సమావేశంలో రాష్ట్ర నాయకులు గౌని ఐలయ్య, హుమ్లా, సత్యనారాయణ, మొగిలి ప్రతాపరెడ్డి, గిరి, రాచర్ల బాలరాజు పాల్గొన్నారు.



మోకాళ్ల మీద నిలబడి ఏఎన్ఎంల నిరసన



నవతెలంగాణ-హనుమకొండ

కెసిఆర్ ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని రెండవ ఏఎన్ఎంలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వరంగల్ జిల్లాలోని 2వ ఏఎన్ఎంలు లు 8వ రోజు సమ్మెలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మోకాళ్ళమీద కాళ్లపై నిలబడి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర సివిల్ సప్లై హమాలీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గుంపెల్లి మునిశ్వర్, ఏఐటీయూసీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్‌లు మాట్లాడుతూ నోటిఫికేషన్ రద్దు చేయాలని, రెగ్యులర్ చేసేంతవరకు సమ్మెను విరమించే ప్రసక్తి లేదన్నారు, కరోనా సమయంలో మరణించిన ఏఎన్ఎం లకు కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షులు కందిక చెన్నకేశవులు, జిల్లా ఉపాధ్యక్షులు ఎండి.యాకోబు, విక్టోరియా, సుమలత ఏఎన్ఎం ల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు సుజాత, కార్యదర్శి రజిత, ఏఎన్ఎంలు శ్యామల, సులోచన, చంద్రకళ ,రజిత దేవయాని, అనిత ,సుజాత, సరిత ప్రసన్న రాధిక , సుభాషిని తదితరులు పాల్గొన్నారు.

విదేశాల్లో విద్యనభ్యసించే మైనార్టీలకు ఉపకార వేతనాలు

నవతెలంగాణ-సుబేదారి

మైనారిటీ అభ్యర్థులు విదేశాల్లో చదువుటకు స్కాలర్షిప్స్ కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి మేన శ్రీను తెలిపారు. తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వము రాష్ట్రంలోని అల్ప సంఖ్యాక వర్గాల వారు విదేశాలలో పై చదువుల నిమిత్తము సిఎం ఓవర్సీస్ స్కాలర్షిప్ పథకము ద్వారా పోస్టు గ్రాడ్యుయేట్, డాక్టరల్ స్టడీస్ కొరకు అమెరికా, ఆస్ట్రేలియా, లండన్, కెనడా, ఫ్రాన్స్, జర్మనీ, జపాన్, న్యూజిలాండ్ ,సింగపూర్ దేశాలలోచదువుటకు అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి ఆయన తెలిపారు. స్ప్రింగ్ సీజన్ 2023అడ్మిషన్ తీసుకున్న అర్హత కలిగిన అభ్యర్థులు **www.telanganaepass.cgg.gov.in** వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలి. ఆన్ లైన్ నందు సమర్పించిన దరఖాస్తు , జత పత్రాలు జిల్లా మైనారిటీల సంక్షేమ అధికారి, హనుమకొండ కార్యాలయములో సమర్పించవలెనని అన్నారు. విద్యార్థుల తల్లితండ్రుల వార్షిక ఆదాయము రూ.5లక్షలలోపు ఉండాలి,ఇట్టి పథకము క్రింద ఎంపిక చేయబడిన ప్రతి విద్యార్థికి స్కాలర్ షిప్, ఆర్థిక సహాయము ఇరవై లక్షలు రెండు విడుతలలో చెల్లించబడునని తెలిపారు. ఒక వైపు విమాన ప్రయాణ చార్జీలు అరవై వేలు మించకుండా చెల్లించబడునని తెలిపారు.

దరఖాస్తులు ఆన్‌లైన్ నందు 21 సెప్టెంబర్ 5 గంటల వరకు నమోదు చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకు హనుమకొండ కలెక్టరేట్ 2వ ఫ్లోర్‌లోని మైనారిటీ ఆఫీస్ లో సంప్రదించాలన్నారు.

ఎమ్మెల్యే పెద్దికి ఓటమి తప్పదు



నవతెలంగాణ-చెన్నారావుపేట

దళిత బంధు, బీసి కుల వృత్తుల ఎంపికలో నిజమైన లబ్ధిదారులకు కాకుండా కమిషన్లకు కక్కుర్తి పడి అధికార పార్టీ నాయకులకు కేటాయిస్తున్న ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డికి వచ్చే ఎన్నికల్లో ఓటమి తప్పదని మండల సామాజిక కార్యకర్త తొగరు చెన్నారెడ్డి హెచ్చరించారు. బుధవారం మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు నిరసన దీక్ష చేపట్టారు. అనంతరం దళిత సంఘాల నాయకులు నిరసనకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా చెన్నారెడ్డి మాట్లాడుతూ, అధికార పార్టీ నాయకుల ప్రమేయంతో అనర్హులను ఎంపిక చేస్తున్నారని దీనితో నిజమైన లబ్ధిదారులకు తీవ్ర అన్యాయం జరుగుతున్నదని, వాటిపై జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించాలని స్పందించే వరకు దీక్ష కొనసాగిస్తామని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ స్పందించి అక్రమాలకు తావు లేకుండా గ్రామసభల ద్వారా దళితబంధు, బీసీ కులవృత్తుల పథకం వాస్తవ లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ వారికే దక్కేలాగా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని లేని పక్షంలోఈ పోరాటం మరింత ఉధతం చేస్తామని హెచ్చరించారు. దళిత బంధు పథకాన్ని రూ.10లక్షలను ఐదుగురు పంచుకోవాలని లబ్ధిదారులను ఎమ్మెల్యే బెదిరిస్తున్నారని చేతనైతే మరిన్ని యూనిట్ తీసుకొచ్చి దళితులందరికీ దళిత బంధు అందేలా చేయాలన్నారు. ఈ పంపకాల ద్వారా కమిషన్లు పొందాలనుకునే ఆలోచన ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మానుకోవాలని, పద్ధతి మార్చుకోకపోతే రాబోయే ఎలక్షన్లో ప్రజలు ఓట్లద్వారా తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. నిరసనలో కార్యక్రమంలో మంద శంకర్, సముద్రాల బిక్షపతి, వంగపండ్ల రాజు, నూనె స్వామి, రాధారపు వీరస్వామి, ఇండ్ల సునీల్, ఎండి ఆసిఫ్, ఎండి సుభాన్, ఆకుల పల్లి అజయ్, పిల్లల వీరన్న, యాట శరత్ తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి



నవతెలంగాణ-హనుమకొండ

రాష్ట్రంలోని విద్యారంగ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించా లని రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వానికి టికెట్ల పంపకాల మీద ఉన్న శ్రద్ధ విద్యారంగ సమస్య పరిష్కరించ డానికి సమయం దొరకడం లేదని ఎబివిపి రాష్ట్ర కార్య సమితి సభ్యులు కుంట హర్షవర్ధన్ అన్నారు. హనుమకొండ లోని ఏబీవీపీ ఆధ్వర్యంలో సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలోజిల్లా కన్వీనర్ అయిత నిఖిల్, వరంగల్ మహా నగర కార్యదర్శి ఆరేపల్లి సుజిత్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అరుణ్, నయీమ్‌నగర్ జోనల్ ఇన్చార్జ్ మనోజ్ హనుమకొండ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ సాకేత్, ఎబివిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ పేదలకు ఓ వరం : చల్లా

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

సీఎంఆర్ఎఫ్ పేద ప్రజలకు ఒక వరమని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. బుధవారం హన్మకొండలోని తన స్వగృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నియోజకవర్గంలోని 14 మంది వ్యాధి బాధితులకు రూ.7.72 లక్షల సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారన్నారు. సీఎం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు ఎన్నటికీ మరిచిపోలేరన్నారు. ప్రతిగ్రామం అభివృద్ధి బాటలో నడిచేందుకు తెలంగాణ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా ప్రజల మద్దతు సీఎం కేసీఆర్‌కు, బిఆర్ఎస్‌కు మాత్రమే వుంటుందన్నారు. వచ్చే ఎన్నికల్లో మూడోసారి బిఆర్ఎస్ అధికారంలోకి రావడం, పరకాలలో గులాబీ జెండా మరోసారి ఎగురవేయడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, లబ్దిదారులు పాల్గొన్నారు.

వృథానీటిని నిలువరించేందుకు రైతుల శ్రమదానం

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని గట్లకానిపర్తి గ్రామంలోని బంధం చెరువు ఇటీవల కురిసిన వర్షాలతో మత్తడి దెబ్బతిని నీరు వృథాగా పోతుండడంతో బుధవారం ఆయకట్టు రైతులు శ్రమదానం చేసి మరమ్మతు పనులు చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ రైతులు వలుగుల ప్రభాకర్, అనంతుల అశోక్, మోరే నాగరాజు, వెంకటేశ్వర్లు, నరేడ్ల అఖిల్, లక్కర్స్ కవిరాజులు మాట్లాడుతూ ప్రతి ఏడాది వరద తాకిడికి చెరువు మత్తడి పై లేయర్ పోతుండడంతో సాగునీరు వధాగా పోతున్నట్లు తెలిపారు. నీటిపారుదలశాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధుల దష్టికి తీసుకెళ్లిన పట్టించుకోక పోవడంతో తమ సొంత ఖర్చులతో మట్టి పోసి మరమ్మతు పనులను చేపట్టుకుంటున్నట్లు రైతులు తెలిపారు. చెరువులో సమృద్ధిగా నీరు ఉంటేనే వేసవి కాలంలో కూడా తూముల ద్వారా వేల ఎకరాల్లో వరి పంట సాగు చేసుకోవచ్చని రైతులకు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చెరువు మత్తడి మరమ్మతు చేసి ఆయకట్టు సాగుకు నీటిని కాపాడాలని రైతులు కోరారు.

యువతకు ఒకసారి అవకాశం ఇవ్వండి : డీఎస్పీ



నవతెలంగాణ-నడికూడ

ధర్మ సమాజ్ పార్టీ పరకాల ఎమ్మెల్యే అభ్యర్థి పూరెళ్ల రమేష్ పాదయాత్ర మూడవరోజు విజయవంతంగా కొనసాగు తుంది. ఈనెల 21న ప్రారంభమైన పాదయాత్ర మూడవరోజు రాయపర్తిలో ఇంటింటి ప్రచారం చేశారు. పర్యటనలో భాగంగా పూరెల్ల రమేష్ మాట్లాడుతూ రాయపర్తి గ్రామంలో అనువంత అభివద్ధి లేదని బిఆర్ఎస్ ప్రభుత్వం పై మండిపడ్డారు. గ్రామంలో డబల్ బెడ్ రూమ్ లు, దళితబంధు, మూడెకరాల భూమి మాటలకే పరిమితమైంది, సరైన డ్రైనేజీ వ్యవస్థ లేక నిత్యం ప్రజలురోగాల సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారు. ఇప్పటివరకు గ్రామంలో అభివృద్ధి చేయకపోగా దళితులను బెదిరించి భయభ్రాంతులకు గురిచేసి దౌర్జన్యంగా అక్రమంగా వారి పట్టా భూములను లాక్కుని రైతు వేదికను నిర్మించారని ధర్మారెడ్డిపై ధ్వజమెత్తారు. ప్రజల పట్ల ప్రేమ లేని అగ్రకుల పార్టీల అభ్యర్థుల మదపుటేనుగులను రాబోవు ఎన్నికల్లో ఓడించి ప్రజల తరపున బరిలో ఉన్న ధర్మ సమాజ్ పార్టీకి పరకాలలో పట్టంకట్టాలని కోరారు. అనంతరం పులిగిల్ల గ్రామానికి చేరుకుని ఇంటింటా ప్రచారం చేసి వరికోల్ గ్రామానికి చేరుకుంది. ఈరోజు మొదలైన పాదయాత్ర రాత్రి కి నార్లపూర్ గ్రామానికి చేరుకుంటుందనీ తెలిపారు. కార్యక్రమంలో డీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి రాజు పూలమాల, జిల్లా నాయకులు మేకల యుగేందర్, గోల్కొండ రాజేష్, నియోజకవర్గ నాయకులు కె. ప్రతాప్, తిరుపతి, రాజు, రాజుకుమార్, రాజేష్, విష్ణు, ప్రవీణ్, రాహుల్, తరుణ్, పాదయాత్ర ఇన్చార్జి రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

రంగు ప్రణయ్‌కి మంత్రి ఎర్రబెల్లి అభినందనలు

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రానికి చెందిన డాక్టర్ రంగు ప్రణయ్ గౌడ్ ఈ నెల 13 న అదిలాబాద్ జిల్లా లోని రాజీవ్ గాంధీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ కాళోజి నారాయణరావు యూనివర్సిటీ ఆఫ్‌హెల్త్ సైన్స్ వారు 2017 బ్యాచ్ లో ఎంబిబిఎస్ పూర్తి చేసి పట్టా పొందిన సందర్భంగా బుధవారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆయన నివాసం లో రంగు ప్రణయ్ ని ఆప్యాయంగా పలకరించి శాలువాతో సన్మానించి పుట్టిన గడ్డకు, తల్లిదండ్రులకు నీ వైద్యసేవల ద్వారా మంచి పేరు తీసుకురావాలని అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వరరావు, ఉప సర్పంచ్ రంగు జనార్ధన్, ఎంపిటిసి మాడుగుల రాజు, దొనికెన రాజు, పేరు వెంకటేశ్వర్లు,ప్రణయ్ తల్లిదండ్రులు రంగు రజిత,కుమార్ పాల్గొన్నారు.





కుల వృత్తుల వారికి వెన్నెముక కేసీఆర్

జెడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి

నవతెలంగాణ - ములుగు

కుల వత్తులు చేసుకునే వారికి వెన్నెముక ముఖ్యమంత్రి కేసీఆర్ అని ములుగు జెడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి అన్నారు. బుదవారం వెంకటపూర్ మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాస్ ఆధ్వర్యం లో సాంప్రదాయ కులవృత్తుల అభివద్ధి పథకంలో భాగంగా పంపిణీ చేసే 46 మంది లబ్ధిదారులకు రూ.46 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుల వృత్తులు చేసుకునే వారు ఆర్థికంగా అభి వృద్ధి చెందేందుకు ప్రభుత్వం రూ.లక్ష సహాయం చేస్తున్నదని అన్నారు. బీఆర్ఎస్ పాలనలో చేనేత కార్మికులకు, కల్లు గీత కార్మికులకు పింఛన్లు ఇచ్చామని, గొల్ల కుర్మలకు గొర్రెల పంపిణీ చేశామని అన్నారు. మత్స్యకారులకు ఉచితంగా చేప పిల్లలు, రొయ్యల పిల్లల పంపిణీ చేసినట్టు తెలిపారు. ప్రజలందరూ బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు.

25 వరకు ఆన్లైన్‌లో పొందుపర్చాలి : కలెక్టర్

నవతెలంగాణ - ములుగు

గృహలక్ష్మి దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను పూర్తి చేసి 25(శుక్రవారం) వరకు ఆన్‌లైన్‌లో పొందుపర్చాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ తాడ్వాయి తహసీల్దార్ కార్యాలయంను సందర్శించి గృహలక్ష్మి, ఓటర్ జాబితా నమోదు తదితర అంశాలపై మండల ప్రత్యేక అధికారి, తహసీల్దార్, ఎంపీడీఓలతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. గృహలక్ష్మి పథకం కింద ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం లబ్ధిదారులను ఎంపిక చేయాలన్నారు. ఇండ్ల నిర్మాణానికి 3 లక్షల రూపాయలను ప్రభుత్వం అందిస్తుందని తెలపారు. లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలని పేర్కొన్నారు. 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరు అక్టోబర్ 1 నాటికి ఓటర్ నమోదు చేసుకునేలా కృషి చేయాలని సూచించారు. ఓటరుగా నమోదు కాని వాళ్ళని గుర్తించి మొబైల్ నెట్‌వర్క్ టవర్ల ఏర్పాటు కోసం అనువైన స్థలంను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ సత్య పాల్ రెడ్డి, మేడారం దేవస్థానం ఈఓ రాజేందర్, మండల ప్రత్యేక అధికారి అప్పయ్య, తహసిల్దార్ రవీందర్, ఎంపీడీవో ప్రసాద్, బిఎల్ఓ లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా విచారణ చేపట్టాలి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి పుల్ల కరుణాకర్

నవతెలంగాణ-భూపాలపల్లి

రానున్న సాధారణ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని సంబంధిత పోలిస్ అధికారులు ఆయా గ్రామాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ప్రతి కేసులో పారదర్శకంగా విచారణ జరపాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ పుల్ల కరుణాకర్ అన్నారు. బుధవారం జిల్లా పోలిస్ కార్యాలయంలో డీఎస్పీ, సీఐలు, ఎస్సైలతో నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ముందుగా జిల్లాలోని అన్ని పోలిస్టేషన్లలో పెండింగ్ కేసుల వివరాలను అడిగి తెలుసుకుని సత్వర పరిష్కారానికి కృషి చేయాలని ఆదేశించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ భాదితులకు న్యాయం చేకూర్చేలా పోలీసుల పనితీరు ఉండాలని అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల పట్ల కఠినంగా వ్యవహరించాలని, ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎన్ఫోర్స్మెంట్ వర్క్ పకడ్బందీగా అమలు చేయాలన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న దష్ట్యా బైండోవర్, ఎక్సైజ్ కేసులు, ఎన్‌బిడబ్ల్యు అమలు, ఆయుధాల డిపాజిట్ పై దృష్టి పెట్టాలని అన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటులో ప్రజలు భాగస్వాములయ్యేలా ప్రోత్సహించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పి శ్రీ రామోజు రమేష్, ఏఆర్ అదనపు ఎస్పీ వి శ్రీనివాస్, భూపాలపల్లి, కాటారం డీఎస్పీలు ఏ రాములు, జి రామ్మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ ఆర్జీలు త్వరితగతిన పూర్తి చేయాలి

జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) వేణుగోపాల్

నవతెలంగాణ-మంగపేట

పెండింగ్ అర్జీలను త్వరితగతిన పూర్తి చేయాలని మండల రెవెన్యూ అభివృద్ధి అధికారులకు జిల్లా అడిషనల్(రెవెన్యూ) కలెక్టర్ వేణుగోపాల్ సూచించారు. బుధవారం మండలానికి వచ్చిన ఆయన తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. అనంతరం మండల అభివృద్ధి అధికారి, తహసీల్దార్, ఇతర కార్యాలయ సిబ్బందితో అత్యవసర సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. గృహలక్ష్మి ధరఖాస్తులు, కళ్యాణలక్ష్మి, షాధిముబారక్ సర్టిఫికేట్ల వెరిఫికేషన్‌లో ఆలస్యం చేయవద్దని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో తహసీల్దార్ బైరి వీరస్వామి, ఎంపిడిఓ కర్నాటి శ్రీధర్, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ షకీల్ పాషా, డీటీ మల్లేశ్వరరావు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు కుమారస్వామి, ఏసుపాదం, జూనియర్ అసిస్టెంట్ నంద కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

'సార్వత్రిక విద్య ఎంతో సులభమైంది'

నవతెలంగాణ-మొగుళ్ళ పల్లి

సార్వత్రిక విద్య ఎంతో సులభమైనదని, వరంగల్ ఉమ్మడి జిల్లా ఓపెన్ స్కూల్ కో ఆర్డినేటర్ మురాల శంకర్ రావు, ఓపెన్ స్కూల్ మొగుళ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సామల రమేష్ అన్నారు. ఓపెన్ స్కూల్ ప్రాధాన్యత పై అవగాహనలో భాగంగా బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఓపెన్ టెన్త్ , ఇంటర్లో ప్రవేశాలకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించి వారు మాట్లాడారు. సామాజికంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాలు, మహిళలు,వివిధ వృత్తి పనుల వారు వారికి ఇష్టమైన సబ్జెక్టులను ఎంపిక చేసుకొని ఆదివారం, సెలవు దినాల్లో ముఖా ముఖి తరగతులకు హాజరై కోర్సు పూర్తి చేయవచ్చన్నారు. ఓపెన్ టెన్త్,ఇంటర్లలో ప్రవేశాలు పొందగోరే అభ్యర్థులు అధ్యయన కేంద్రాల కోఆర్డినేటర్లను సంప్రదించి ఆన్లైన్లో సంబంధిత రుసుం చెల్లించి ప్రవేశాలు పొందాలన్నారు.ప్రవేశాలకు చివరి తేదీ అపరాద రుసుముతో ఈ నెల 31వరకు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కో ఆర్డినేటర్ కుమారస్వామి,ఉపాధ్యాయులు వెంకన్న, సురేందర్, అనిల్, రాజు, కవిత, తిరుపతి, విజిత, శ్రీకల, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

వారికి ఓపెన్ స్కూల్ వరం లాంటిది : తహసీల్ధార్

నవతెలంగాణ-చిట్యాల

సార్వత్రిక విద్య ఎంతో సులభమైనదని, చదువు మధ్యలో మానేసిన వారికి ఓపెన్ స్కూల్ ఓ వరం లాంటిదని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసీల్ధార్ పి సుమన్ అన్నారు. ఓపెన్ స్కూల్ ప్రాధాన్యత పై అవగాహనలో భాగంగా బుధవారం చిట్యాలలోని తహసీల్ధార్ కార్యాలయంలో తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఓపెన్ టెన్త్ , ఇంటర్‌లో ప్రవేశాలకు సంబంధించిన పోస్టర్,బ్రోచర్‌ను వరంగల్ ఉమ్మడి జిల్లా ఓపెన్ స్కూల్ కో ఆర్డినేటర్ మురాల శంకర్ రావు, చిట్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అసిస్టెంట్ కో ఆర్డినేటర్ బుర్ర సదయ్యలతో కలిసి ఆవిష్కరించారు. ప్రవేశాలకు ఈనెల 31వరకు చివరి తేదీ అన్నారు. హెడ్మాస్టర్ శ్రీరాం రఘుపతి, ఉపాధ్యాయులు బుర్ర సదయ్య, ,వాడికారి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

కష్టపడి పనిచేసే వారికి అవకాశం కల్పించాలి

ములుగు ఎమ్మెల్యే సీతక్క

నవతెలంగాణ-గోవిందరావుపేట



ప్రజల కోసం కష్టపడి పనిచేసే వారికి అవకాశం కల్పించాలని ములుగు ఎమ్మెల్యే సీతక్క అన్నారు. బుధవారం మండల కేంద్రంలో కమ్మ సంఘం కళ్యాణ మండపంలో కాంగ్రెస్ పార్టీ మండల విస్తృతస్థాయి సమావేశం మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే సీతక్క హాజరై మాట్లాడారు. లక్నవరం కాలువల గండ్లు పూడ్చి రైతులకు సాగు నీరందించాలని డిమాండ్ చేశారు. ఓట్ల కోసం అధికార పార్టీ చేసే గారడీ మాటలు నమ్మవద్దని అన్నారు. మండలంలో ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల లక్నవరం ప్రధాన కాలువలు దెబ్బ తిన్నాయని, వరి నాట్లు వేయకుండా రైతులు ఎదురుచూస్తున్న కూడా ప్రభుత్వం కాలువల గండ్లు పూడ్చట్లేదన్నారు. అర్హులైన పేదలందరికీ ఇండ్లు ఇస్తామని చెప్పిన కేసీఆర్ నియోజకవర్గానికి 3000 మాత్రమే ఇస్తామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. మండలంలో దాదాపు 2000 కు పైగా బీసీ కుటుంబాలు, 1000కి పైగా మైనారిటీ కుటుంబాలు ఉన్నాయని, బీసీ బంధు, మైనారిటీ బంధు 20, 30 కుటుంబాలకు మాత్రమే ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. మండలంలో పట్టుమని పది మందికి కూడా పోడు పట్టాలు ఇవ్వకుండా మోసం చేశారని అన్నారు. పంట రుణమాఫీ చేస్తానని నమ్మించి ఐదు సంవత్సరాలు దగ్గరికి వస్తున్న ఇంతవరకు పంట మాఫీ జరగలేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే సాగు చేసే ప్రతి ఒక్కరికీ పట్టాలు ఇస్తామని, పోడు భూములకు పట్టాలు అందిస్తామని, రైతులకు వెంటనే 2లక్షల రుణమాఫీ చేస్తామని, అర్హులైన ప్రతి వారికి ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని, ఇంటి నిర్మాణానికి 5లక్షల రూపాయలు తదితర అందజేస్తామన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజల సొమ్మును దోచుకుంటున్న బీఆర్ఎస్నుు గద్దె దించాలని కోరారు. అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరిన 150మందికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి కూచన రవళి రెడ్డి, మండల ఇన్‌చార్జి కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాంనాయక్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపెల్లి రాజేందర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవిచందర్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వంగ రవియాదవ్, ఎస్.సి.సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి సుధాకర్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కొమరం ధనలక్ష్మి, ఆర్‌టిఐ. జిల్లా అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు పాశం మాధవ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి జెట్టి సోమయ్య, జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి జంపాల చంద్రశేఖర్, జిల్లా ప్రచార కార్యదర్శి సూదిరెడ్డి జనార్ధన్ రెడ్డి, జిల్లా కార్యదర్శి సూదిరెడ్డి జయమ్మ, గోపిదాసు రజిత, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలి

60మంది యువత కాంగ్రెస్‌లో చేరిక

మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

నవతెలంగాణ-మల్హర్‌రావు



ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికుడిలా పని చేయాలని జాతీయ కాంగ్రెస్ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామానికి చెందిన 60మంది యువకులు యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గడ్డం క్రాంతి, గ్రామ శాఖ యూత్ అధ్యక్షుడు మెంనం శ్రీనివాస్ ఆధ్వర్యంలో, ఎమ్మెల్యే శ్రీదర్ బాబు సమక్షంలో బుధవారం బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా యువకులకు కండువా కప్పి కాంగ్రెస్ పార్టీ లోకి ఎమ్మెల్యే సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు నుండి బీఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పటి వరకు బడుగు బలహీన వర్గాలకు చేసిందేమిలేదన్నారు. 2018 ఎన్నికలకు ముందు నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తానని సీఎం కేసీఆర్ మాట తప్పినట్టు విమర్శించారు. స్వరాష్ట్రం ఏర్పడ్డాక మిగులు బడ్జెట్ తో మొదలైన తెలంగాణ ప్రభుత్వం నేటికి సుమారు రూ.5 లక్షల కోట్ల అప్పులు చేసిందన్నారు. నిత్యవసర సరుకుల మీద అధిక రేట్లు పెంచి పేద ప్రజలకు పెనుబండగా కేసీఆర్ మారారని అన్నారు. రుణమాఫీ, ఉచిత కరెంటు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని కొనియాడారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక రైతులకు ఒకేసారి రూ.2లక్షల రుణమాఫీ, 24 గంటల ఉచిత కరెంటు ఇస్తామని హామీ ఇచ్చారు. నాడు కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు మంథని నియోజకవర్గానికి అనేక విద్యాసంస్థలను తీసుకొచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి మంథని నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఇంచార్జ్ ఎరవెల్లి విలాస్ రావు, భూపాలపల్లి జిల్లా డిసిసి అధ్యక్షులు ఐత ప్రకాశ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఐతా రాజిరెడ్డి, మండల రాహుల్, చీమల సందీప్, మహేష్ గౌడ్, కోడి రవికుమార్ ,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్





ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని సీఐటీయూ నాయకులు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మెట్టుకొండ లక్ష్మి, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నూరి రమేష్ మాట్లాడుతూ... రాష్ట్రంలో ఆశా వర్కర్లు గిరిజన ప్రాంతాల్లో 32 సంవత్సరాలు, మైదాన ప్రాంతంలో 18 సంవత్సరాల నుండి పనిచేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ పథకాలు, తదితర అన్నిరకాల పనులను ఆశాలతో చేయిస్తున్నారని అన్నారు. అయినా వారికి కేవలం రూ. 9,750 పారితోషికం చెల్లించడం సరికాదన్నారు. వారి పారితోషికాలను రూ.18,000 పెంచి ఫిక్సిడ్ వేతనం నిర్ణయించాలని డిమాండ్ చేశారు. శాంతియుతంగా ధర్నా చేస్తున్న ఆశాలు, సీఐటీయూ నాయకులను ధర్నాను ముగించి తిరిగి వెళ్లాలని పోలీసులు కోరారు. కలెక్టర్ వచ్చేంతవరకు తిరిగి వెళ్ళేది లేదనడంతో సీఐటీయూ నాయకులు రాష్ట్ర నాయకులు బందు సాయిలు, జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నూరీ రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు అడప సంతోష్ ల ను పోలీసులు అరెస్టు చేసి పోలిస్ స్టేషన్‌కు తరలించారు. అక్కడే ఉన్న సుమారు 300 మంది ఆశా వర్కర్లు మాట్లాడుతూ... అరెస్టు చేసిన నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేసారు. చేసేదేమీ లేక పోలీసులు వారిని తిరిగి కలెక్టర్ కార్యాలయం వద్దకు తీసుకొచ్చారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అక్కడికి చేరుకొని వారి సమస్యలను అడిగి తెలుసుకుని సమస్య పరిష్కారానికికృషి చేస్తానని హామీ ఇచ్చారు. డీఎంహెచ్‌ఓను పిలిపించుకుని పలు సూచనలు చేశారు. పెండింగ్ లెప్రెసి, కంటి వెలుగు, టిబి ఎండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేస్తానని అది కూడా రేపు సాయంత్రం లోగా చేస్తానని డీఎంహెచ్ఓ హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే డీఎంహెచ్‌ఓకు వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర నాయకులు బంధు సాయిలు, జిల్లా ఉపాధ్యక్షులు అడప సంతోష్, జిల్లా కమిటీ సభ్యులు ఆకుదరి రమేష్, గోలి శ్రీనివాస్ రెడ్డి, అతోట శ్రవణ్, రాజేందర్, ఆశ యూనియన్ అధ్యక్షురాలు విజయ, కోశాధికారి హాయిరెడ్డి తిరుమల, జిల్లా ఉపాధ్యక్షురాలు రాధిక, జిల్లా సహాయ కార్యదర్శి రాజేశ్వరి, జయప్రద, తదితరులు పాల్గొన్నారు.

సెకండ్ ఏఎన్ఎంలను భేషరతుగా రెగ్యులర్ చేయాలి

కొనసాగుతున్న నిరువదిక సమ్మె

ఎమ్మెల్యే సీతక్క మద్దతు

నవతెలంగాణ - ములుగు



సెకండ్ ఏఎన్ఎంలు అందరినీ భేషరతుగా రెగ్యులర్ చేయాలని, ఎన్ఎంల నిరువదిక సమ్మెకు కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత, ఎమ్మెల్యే సీతక్క మద్దతు తెలిపి కోరారు. సెకండ్ ఏఎన్ఎంల, అసోసియేషన్, ఏఐటీయూసీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా బుదవారం 8వ రోజు ములుగు జిల్లా కేంద్రంలోని గాంధీ సెంటర్‌లో కండ్లకు గంతలతో నిరసన తెలిపారు. సీతక్క పాల్గొని వారికి సంఘీభావం తెలిపి మాట్లాడారు. ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు దుర్వినియోగం చేస్తూ సెకండ్ ఏఎన్ఎంలను మాత్రం రెగ్యులర్ చేయట్లేదన్నారు. 16 సంవత్సరాలుగా గ్రామీణ ప్రాంతాలలో పోలియో చుక్కలతో ప్రారంభించి, అనేకమైన ఆరోగ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం స్పందించి పరీక్షలతో సంబంధం లేకుండా రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఓవైపు రెగ్యులర్ కోసం వారు పోరాటం చేస్తూ ఉంటే కొత్త నోటిఫికేషన్ విడుదల చేసి ఇంకా ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే వారందరిని రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చారు. హెల్త్ కార్డులు, ఎక్స్‌గ్రేషియా కారుణ్య నియామకాలు, తదితర అనేక సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్,కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్ల పెల్లి రాజేందర్ గౌడ్, ఏఐటీయూసీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బై రెడ్డి బాగ్ వాన్ రెడ్డి, మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు నల్లెల భరత్ కుమార్,యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కుల రేవంత్ యాదవ్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మట్టే వాడ తిరుపతి,ఎంపీటీసీ మవురపు తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

వనదేవతలను దర్శించుకున్న జిల్లా కలెక్టర్

నవతెలంగాణ-తాడ్వాయి





మేడారంలో పొట్ట పండుగను పురస్కరించుకొని ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సమ్మక్క- సారలమ్మ వనదేవతలను ఆర్డిఓ సత్యపాల్ స్థానిక తహసీల్దార్ తోట రవీందర్, మేడారం ఈవో రాజేంద్రంతో కలిసి బుధవారం దర్శించుకు న్నారు. పూజారులు, ఎండోమెంట్ అధికారులు ఆలయ సాంప్రదాయాల ప్రకారం డోలు వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. వనదేవతలకు ఇష్టమైన పసుపు, కుంకుమ, చీరే, సారే సమర్పించి సమ్మక్క- సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు వనదేవతలకు ప్రత్యేక మొక్కలు చెల్లించారు. అనంతరం పూజార్లు, ఎండోమెంట్ అధికారులు కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఆర్డీవో సత్యపాల్, స్థానిక తాసిల్దార్ తోట రవీందర్ కు శాల్వాలు కప్పి ఘనంగా సన్మానించి, ప్రసాదం అందించారు. కాగా తాడ్వాయి ఎస్సై ఓంకార్ యాదవ్ సివిల్, సిఆర్పిఎఫ్ బలగాలతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ ఈవో రాజేంద్రం, సూపరింటెంట్ క్రాంతి, సిబ్బంది మధు, రాజేశ్వరరావు, రఘు, పూజార్లు జనార్ధన్, మునేందర్, అరుణ్, కష్టయ్య లక్ష్మణరావు, దశరథం పాపారావు, ప్రోటోకాల్ అధికారి గొప్ప సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

కులవృత్తులను ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం

ఎంపీపీ సూడి శ్రీనివాసరెడ్డి

నవతెలంగాణ-గోవిందరావుపేట



కులవృత్తులను బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని ఎంపీపీ సూడి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన 54మంది బీసీ కుల వృత్తుల వారికి రూ.లక్ష చెక్కులను అందించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రూ.లక్ష ఆర్థికసాయం నిరంతర ప్రక్రియ అన్నారు. గత ప్రభుత్వాలు కేవలం బీసీలను బలహీన వర్గాల వారిని ఓట్లు వేసే యంత్రాలుగా ఉపయోగించుకున్నారని అన్నారు. కానీ, స్వరాష్ట్రంలో కులవృత్తులకు పూర్వ వైభవం వచ్చేలా సీఎం కృషి చేస్తున్నారని అన్నారు. చేనేత, కల్లు గీత కార్మికులకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు. గొల్ల కురుమలకు ఉచితంగా గొర్రెల పంపిణీ చేశారన్నారు. సంక్షేమ పథకాలలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ అల్లం రాజకుమార్ మండల అధ్యక్షులు సూరపునేని సాయికుమార్, గోవిందరావుపేట రైతు బందు కోఆర్డినేటర్ పిన్నింటి మధుసూదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి లకావత్ నరసింహ నాయక్, పత్వీరాజ్ ఉట్ల సోషల్ మీడియా కోఆర్డినేటర్,ఎంపీటీసీలు ఆలూరి శ్రీనివాసరావు, వెలిశాల స్వరూప,నాగలక్ష్మి,చాపల ఉమాదేవి,తొలి మలిదశ గోవిందరావుపేట ఉద్యమకారుల సంఘం అధ్యక్షులు అజ్మీర సురేష్, గ్రామ కమిటీ అధ్యక్షులు అక్కినపల్లి రమేష్,బండి రాజశేఖర్,వంగరి ప్రభాకర్, మేడారం ట్రస్ట్ బోర్డు డైరెక్టర్ చందులాల్, సీనియర్ నాయకులు ఉట్ల మోహన్, తదితరులు పాల్గొన్నారు.



శ్రీరామ హెూమ్‌నీడ్స్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే సీతక్క

నవతెలంగాణ- ములుగు

ములుగు జిల్లా కేంద్రంలో శ్రీరామ హెూమ్‌నీడ్స్ నూతన షాప్‌ను కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత, ఎమ్మెల్యే సీతక్క బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ గృహెూపకరణాలు, వస్తువులను ప్రజలకు తక్కువ ధరలకు అందించి మంచి ఆదరణ పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా,బ్లాక్, మండల, గ్రామ నాయకులు కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





నీట్ ఫలితాల్లో ఇద్దరికి చోటు

నవతెలంగాణ-గణపురం

మండలంలో ఇద్దరు విద్యార్థులు నీట్ ఫలితాల్లో సీటు సాధించారు. గణపురం మండలం చెల్పూర్ గ్రామానికి చెందిన అల్లూరి షైనీ గణపురం మండల కేంద్రానికి చెందిన బొల్లం భరత్ మెడికల్ సీటుకు ఎంపికయ్యారు. చెల్పూర్ గ్రామానికి చెందిన అల్లూరి శ్రీనివాస్ తిరుమల రెండవ కూతురు అల్లూరి శైని. మండల కేంద్రానికి చెందిన బొల్లం భాస్కర్ అరుణ రెండవ కుమారుడు భరత్ బుధవారం విడుదలైన నీట్ ఫలితాల్లో సీటు సాధించారు. షైనీకి సింగరేణి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ - రామగుండం లో ప్రభుత్వ కాలేజ్ లో సీటు వచ్చింది. భరత్ ఘనపురం మోడల్ పాఠశాలలో 10వ తరగతి ఇంటర్ చదివాడు వీరికి మండల ప్రజలు అభినందించారు.

అరెస్ట్ చేయకపోవడం దారుణం

కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు ఇసునం మహేందర్

నవతెలంగాణ - కాటారం

ముత్తారం మండలం సీతంపేటకి చెందిన దళిత సర్పంచ్ పులిపాక నగేష్‌ను కులం పేరుతో దూషించిన వ్యక్తిపై అట్రాసిటీ కేసు నమోదు చేసి 30 రోజులు గడుస్తున్న నిందితులను అరెస్టు చేయకపోవడం దారుణమని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు మహేందర్ అన్నారు. బుధవారం మండలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జులై 24వ తేదీన అబివృద్ధి పనులు చేపిస్తున్న సమయంలో అన్నం రాజమల్లు కులం పేరుతో దూషించారని గ్రామస్తుల సమక్షంలో విచారణ జరిపి నెల రోజులు గడుస్తున్నా నిందితుడిని అరెస్టు చేయలేదన్నారు. చట్టాలను రక్షించాల్సిన పోలీసులు చట్టాలను నిర్వీర్యం చేయడం సబబు కాదని అన్నారు. దళిత సర్పంచ్‌కు పోలీసులు న్యాయం చేయకపోతే సామాన్య ప్రజలకు ఏ విధంగా న్యాయం చేస్తారని ఆవేదన వ్యక్తం చేశారు. నిందితుడిని వెంటనే అరెస్టు చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన నిర్వహిస్తామని తెలిపారు. జిల్లా కార్యదర్శి గుర్రం దేవేందర్, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీధర్, జిల్లా కమిటీ సభ్యులు పొట్టన్న తదితరులు పాల్గొన్నారు.



ములుగు సబ్ రిజిస్ట్రార్ తస్లీమా బదిలీ

నవతెలంగాణ - ములుగు

ములుగు సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ బదిలీ అయ్యారు. తెలంగాణ రాష్ట్ర రిజిస్ట్రేషన్స్, స్టాంప్ ల శాఖలో రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన బదిలీలలో భాగంగా ములుగు సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మంగళవారం మహబూబాబాద్ బదిలీ అయ్యారు. కొన్ని రోజుల క్రితం భూపాలపల్లిలో నూతనంగా ఏర్పాటు అయిన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి డిప్యూటేషన్ పై అదనపు బాధ్యతలు తస్లీమా చేపట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన సాధారణ బదిలీలలో భాగంగా మహబూబాబాద్ జిల్లాకు బదిలీ అయ్యారు.ములుగు జిల్లాలో 13 సంవత్సరాలు సుదీర్ఘకాలంగా ఉద్యోగ ధర్మాన్ని అనుసరించి,ఆఫీసు పనిని సమర్థవంతంగా నిర్వర్తిస్తూ, ప్రభుత్వానికి,ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ, సకాలంలో పనులు పూర్తి చేసి అప్పగిస్తారనే బిరుదు ప్రజలలో ఉంది. సేవా దృక్పథంతో అనాధ,అభాగ్యులకు చేయూతనిస్తూ, నిరుపేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు.

'బోరింగ్‌కు మరమ్మతు చేపించాలి'

నవతెలంగాణ-ములుగు

జంగాలపల్లి సంతలో ఉన్న బోరింగ్‌కు తక్షణమే మరమ్మతు చేయించి ప్రజలకు తాగు నీరు అందించాలని సీపీఐ(ఎం) నాయకులు గుండెబోయిన రవిగౌడ్, గుట్ట మీది ముసలయ్య, ఆలయ ప్రచార కార్యదర్శి గుండమీది వెంకటేశ్వర్లు అధికారులను కోరారు. జంగాలపల్లి లోని అంగడి (సంత)లోని బోరింగ్ 3నెలలుగా వినియోగంలో లేదని తెలుసుకుని వారు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారానికి ఒకసారి ప్రతి బుధవారం జంగాలపల్లిలో జరిగే సంతకు వెంకటాపూం (రామప్ప),గోవిందరావు పేట, ములుగు మండలాల పరిధిలోని గ్రామాల ప్రజలు నిత్య అవసరాల కోసం జంగాలపల్లి కి వందలాది మంది ప్రజలు వస్తున్నారని అన్నారు. తాగు నీరు కూడ లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వెంటనే మరమ్మతుల చేపట్టాలని అధికారులను కోరారు.

ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌కు శుభాకాంక్షలు

నవతెలంగాణ-నెల్లికుదురు

మూడవసారి ముచ్చటగా ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి కాబోతున్నాడని బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపినట్లు రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ కోసం వెంకటేశ్వర్, రెడ్డి యాదవ సంఘం మండల అధ్యక్షుడు బొల్లు లింగమూర్తి, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు పులి రామచంద్రు తెలిపారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండల నాయకులతో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో సాయి, తదితరులు పాల్గొన్నారు.



సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని వెంకట్రాంపురం గ్రామంలో ఆర్అండ్‌బి రోడ్డు నుండి ముత్యాలమ్మ గుడి వరకు రూ. 5 లక్షల అంచనా వ్యయంతో ఎస్‌టిఎస్‌డిఎఫ్ నిధుల నుండి మంజూరు అయిన సీసీ రోడ్డు పనులకు బుధవారం మహబూబాబాద్ జిల్లా జడ్పీ చైర్మన్ బిందునాయక్ శంకుస్థాపన చేశారు. ఈకార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్ కసనబోయిన శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు యాస పిచ్చయ్య, సూరినేని రంగయ్య, కేదాసు వెంకన్న, మునగాల సైదులు, కొంపెల్లి భద్రి తదితరులు పాల్గొన్నారు.



పాలకుర్తి, వల్మిడీ ఆలయాలకు విద్యాసాగర్‌గౌడ్ విరాళం



నవతెలంగాణ-పాలకుర్తి

టూరిజం ప్యాకేజీలో పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చెందుతున్న పాలకుర్తి, వల్మిడీ ఆల యాలకు రిటైర్డ్ డీఈవో, ఆదర్శ లా కాలేజీ కరెస్పాండెంట్ బూర విద్యాసాగర్ గౌడ్ బుధ వారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖామంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు రూ.8 లక్షల విరాళాన్ని అందజేశారు. ఈసందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ చారిత్రా త్మకమైన పాలకుర్తి నియోజకవర్గంలోని ఆల యాలను సీఎం కేసీఆర్ సహకారంతో అభి వృద్ధి చేస్తూ పర్యాటక కేంద్రాలుగా తీర్చి దిద్దుచున్నామని తెలిపారు. పర్యాటక కేంద్రా లుగా అభివృద్ధిలో భాగస్వామ్యం అయ్యేందుకు విద్యాసాగర్ గౌడ్ పాలకుర్తి ఆలయానికి రూ.ఐదు లక్షలు, వల్మీడి శ్రీ సీతా రామచంద్రస్వామి ఆలయానికి రూ.3 లక్షలు విరాళంగా అందించడంతో ఆయనను మంత్రి ఎర్రబెల్లి అభినందించారు.

నాకు అండగా ప్రజలు వారితోనే నాప్రయాణం



నవతెలంగాణ-మహబూబాబాద్

నాకు అండగా ఉన్న మానుకోట ప్రజలతోనే నా జీవన ప్రయాణం కొనసాగుతుందని ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు బుధవారం క్యాంప్ కార్యాలయంలో వికలాంగులకు పెంచిన పెన్షన్ చెక్కులను అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. రూ.3016 నుండి రూ.4016లకు పెంచిన దివ్యాంగుల అసరా పెన్షన్ చెక్కులను పొందిన పేదల జీవితాల్లో వెలుగులు కనిపిస్తున్నాయన్నారు. సీఎం కెసిఆర్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని అన్నివర్గాలను ఆదుకుంటూ అండగా ఉందన్నారు. ప్రజలు కూడా ప్రభుత్వానికి అండగా ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బీఆర్స నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ముచ్చటగా మూడోసారి కెసిఆర్ సీఎం: ఎమ్మెల్యే శంకర్‌నాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రాణాలు పనంగా పెట్టిన ముఖ్యమంత్రి కేసీఆర్ మూడోసారి సీఎంగా 100 సీట్లతో గెలుపొం దడమే లక్ష్యమని ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ అన్నారు బుధవారం మానుకోటలో ముత్యాలమ్మ గుడి వద్ద ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్-సీతామహాలక్ష్మి దంపతులు బోనం సమర్పించారు. బోనాల పండుగ సందర్భంగా బుధవారం మహబూబాబాద్ పట్టణంలోని కోర్టు వద్ద ఉన్న ముత్యాలమ్మ తల్లికి ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ కుటుంబ సమేతంగా బోనం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. మానుకోట నియోజకవర్గం ప్రగతి పథంలో నడవాలంటే మరోసారి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను గెలిపించుకోవాలని బీఆర్ఎస్‌ను ఆదరించాలన్నారు అదిమరిస్తే మోసం చేస్తారని ప్రజలు అప్ర మత్తంగా ఉండాలని, అడ్డంగా ప్రజలను కొనుగోలు చేయడానికి వస్తున్నారని జాగ్రత్తగా ఉండాలని సూచించారు మానుకోట పజలు ఆయురారోగ్యాలతో ఎద గాలని కోరారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డా.రామ్మోహన్ రెడ్డి , యాళ్ల మురళీధర్ రెడ్డి కౌన్సిలర్ మారినేని శ్రీదేవి రఘు, వైస్ చైర్మన్ ఫరీద్ , గద్దె రవి, గోగుల రాజు, చిట్యాల జనార్ధన్, మర్నేని రఘు, యాళ్ల మురళీధర్ రెడ్డి, లునావత్ అశోక్, తేళ్ల శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

పేదోళ్ల ఇండ్లపై బుల్డోజర్

59 జీవో డబ్బులు కట్టాలని హుకూం జారీచేసిన అధికారులు



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ మున్సిపాలిటీ 16వ వార్డు లోని ఎల్‌బీజీనగర్, గిరిప్రసాద్ నగర్, హనుమంతురావు నగర్ కాలనీల్లో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీవోనెం 59 లో పేదల దరఖాస్తు చేసుకున్న వారు ప్రభుత్వ రిజిస్ట్రేషన్ చార్జీలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ నోటీసులు ఇచ్చి గృహాలు కూల్చి వేయడానికి ప్రయత్నించగా సీపీఎం ఆధ్వర్యంలో ప్రజలు అడ్డుకున్నారు. బుధవారం ఆర్డిఓ అలివేలు ఎమ్మార్వో ఇమ్మానియేల్, ఆర్ఐలు కృష్ణప్రసాద్, బషీర్, పోలీస్ మున్సిపల్ అధికారులు కాలనీకి వెళ్లారు కాలనీలో 44 మందికి నోటీసులు జారీ చేశారు. పేదలు దరఖాస్తు చేసుకున్న ప్రకారం 100 గజాలు పోనూ మిగితా స్థలానికి 59 జీవో ప్రకారం డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు. రెవెన్యూ అధికారులు ఒక్కొక్క గజానికి ప్రభుత్వ వ్యాల్యుయేషన్ 4500 వేయగా ప్రజలు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. తాము 59 జీవో ప్రకారం దరఖాస్తు చేసుకున్న 2016లో గజానికి రూ.1000 మాత్రమే ఉందని పేదలు గజానికి అంత డబ్బు చెల్లించలేదని కేవలం రూ.1000 మాత్రమే చెల్లిస్తామని తెలిపారు. దీనికి అధికారులు అంగీకరించ లేదు. పేదలకు అవకాశం ఇస్తానని మూడు విడతలుగా చెల్లించుకోవచ్చని ఆర్డిఓ అలివేలు తెలిపారు. అందుకు ప్రజలు ఒప్పుకోలేదు. దీంతో సీపీఎం పట్టణ కార్యదర్శి బానోతు సీతారాంనాయక్, సీపీఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు రావుల రాజులు మాట్లాడుతూ తాము కలెక్టర్‌ను కలుస్తామని కొంత గడువు కావాలని కోరగా అందుకు అంగీకరించారు.

ఎమ్మెల్యే శంకర్ నాయక్‌కు లక్ష మెజార్టీ ఖాయం

నవతెలంగాణ-ఇనుగుర్తి

వచ్చే తెలంగాణ అసెంబ్లీ సాధారణ ఎన్నికల్లో మహబూబాబాద్ శాసనసభ్యులు శంకర్‌నాయక్ లక్ష మెజార్టీతో ఘన విజయం సాధిస్తారని తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ కసరబోయిన విజయ్‌యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. శంకరన్నకు మళ్లీ టికెట్ కేటాయించడంతో ఆనందం వ్యక్తం చేస్తూ ఆయన బుధవారం మీడియాతో మాట్లాడారు ఎమ్మెల్యే శంకర్ నాయక్ సేవలను సమర్థతను గుర్తించిన సీఎం కేసీఆర్ మూడవసారి ఆయనకు టికెట్ కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఇనుగుర్తి మండలాన్ని నూతనంగా ఏర్పాటు చేసినందుకు ఎమ్మెల్యే ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ వస్తుందన్నారు. ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ప్రతి గ్రామంలో కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేశారని తెలిపారు ఏచిన్న సమస్య వచ్చినా నేను ఉన్నానంటూ కార్యకర్తలకు పార్టీలకతీతంగా ప్రజలందరికీ భరోసా ఇస్తూ ముందుకు వెళుతున్న గొప్ప నాయకుడని కొనియాడారు. మండల ప్రజలంతా ఎమ్మెల్యే శంకర్‌నాయక్ వెంటే ఉన్నారని తెలిపారు. ప్రతిపక్ష పార్టీలకు ఊహకందని ఆలోచనతో ఎలాంటి పోటీ లేకుండా సునాయస విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ముచ్చటగా మూడవసారి ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిచి సీఎం కేసీఆర్ నాయకత్వంలో జిల్లా నుంచి మంత్రి కావడం ఖాయమన్నారు.

దివ్యాంగుల జీవితాల్లో వెలుగు నింపుతున్న అపర భగీరథుడు సీఎం కేసీఆర్



రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖామంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



నవతెలంగాణ-తొర్రూరు

దివ్యాంగుల జీవితాల్లో వెలుగు నింపుతున్న అపర భగీరథుడు మన ముఖ్యమంత్రి కేసీఆర్ అని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. బుధవారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్ వద్ద ఏర్పాటుచేసిన దివ్యాంగుల ఆసరా పెన్షన్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శశాంకతో కలిసి మంత్రి పాల్గొని మాట్లాడారు. ముందుగా రూ.3016 దివ్యాంగుల ఆసరా పెన్షన్‌ను రూ.4016 కు పెంచుతూ మంజూరి పత్రాలను, కళ్యాణ లక్ష్మి చెక్కులను కలెక్టర్‌తో కలిసి లబ్ధిదారులకు మంత్రి అందజేశారు. ఆసరా పెన్షన్ల అందజేయుటలో దేశానికే తెలంగాణ రాష్ట్రం ఆదర్శమని మంత్రి ఎర్రబెల్లి అన్నారు. దివ్యాంగులకు మానవతా దృక్పథంతో కుటుంబ పెద్దగా ఆసరా పెన్షన్‌లను అందించాలనే సంకల్ప కార్యదీక్షుడు కెసిఆర్ అని మంత్రి తెలిపారు. ఆసరా పెన్షన్లు అందజేయడంలో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శప్రాయమని, ఎవరు పెంచమని అడగకముందే అన్నీతానై అందజేస్తున్న ముఖ్యమంత్రికి ప్రతిఒక్కరూ రుణపడి ఉండాలని మంత్రి చెప్పారు. రూ.200 పెన్షన్ నుండి రూ.4016కు పెంచిన మనసున్న మహానేతని, పెన్షన్లు అత్యధికంగా అందజేస్తున్న రాష్ట్రంగా అభివృద్ధి పథంలో నడుస్తుందని, పాలకుర్తి నియోజకవర్గంలో సుమారు 6 వేల మందికి అందిస్తున్నామని రూ.60 లక్షలు అదనంగా వస్తుందని, సంవత్సరానికి రూ.7 కోట్ల 22 లక్షలు ఖర్చు అవుతుందని మంత్రి అన్నారు. దివ్యాంగులకు 100 నాలుగు చక్రాల మోటర్ వాహనాలను త్వరలో అందజేయనున్నట్లు అందుకు రూ.13 కోట్ల 2 లక్షలు అవుతుందని, గతంలో ట్రస్ట్ నుండి కూడా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టామని, కెసిఆర్ కుటుంబ పెద్దగా అందరిని కాపాడుకుంటున్నాడని, కరోనా సమయంలో కూడా పెద్దగా ప్రాణ నష్టం జరగకుండా అన్ని విధాలుగా వైద్య సౌకర్యాలు కల్పించారని, ఖర్చులతో రూ.40 లక్షలతో ఆనందయ్య మందును పంపిణీ చేయడం జరిగిందని దానితో ఆరోగ్యవంతంగా కోలుకున్నామన్నారు. తొర్రూర్‌లో 108 అత్యవసర సేవలకు అంబులెన్స్‌ను కూడా అందజేసామని, రూ.4 కోట్లతో 20వేల మందికి నియోజకవర్గంలో ఉచిత డ్రైవింగ్ లైసెన్సులు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. రూ.6కోట్లతో కుట్టు మిషన్ల శిక్షణ చేపట్టి భోజన సౌకర్యాలను కల్పిస్తూ కుట్టు మిషన్లను అందజేయడం జరుగుతుందన్నారు. శిక్షణ పొందిన వారికి సెప్టెంబర్ 8న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు మంత్రి తెలిపారు. 79 వేల మంది ఉపాధి కూలీలకు రూ.300లతో టిఫిన్ బాక్స్ కిట్లను అందజేయడమైనదని, పాలకుర్తిలో రాష్ట్రంలో చూడని అభివృద్ధిని చూపిస్తానని మరొకసారి తనను మనసారా దీవించాలని మంత్రి కోరారు. 40 శాతం వికలాంగత్వం ఉన్న ప్రతిఒక్కరికి పెన్షన్లు అందజేస్తామని మరి కొద్ది రోజుల్లో ఆన్‌లైన్ సైట్ ఓపెన్ కాబోతుందని తెలిపారు. కళ్యాణ లక్ష్మితో రూ.1 లక్ష 16లు పెండ్లికి అందజేస్తూ కుటుంబానికి పెద్ద దిక్కు అవుతూ తల్లిదండ్రుల గుండెల భారాన్ని దించిన కార్యదీక్షుడు కేసీఆర్ అన్నారు. గ్రామాల వారిగా గృహలక్ష్మి లిస్టు తయారుచేసి పంపాలని, రూ.36 కోట్లతో ఐదు ఎకరాలలో వంద పడకల ఆస్పత్రిని అన్నారం రోడ్ లో నిర్మించనున్నట్లు మంత్రి తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ శశాంక మాట్లాడుతూ జిల్లాలో 2.12 లక్షల కుటుంబాలు ఉండగా 1 లక్ష17 వేల మంది అనగా 40 శాతం కుటుంబాలు రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న ఆసరా పెన్షన్లను, సంక్షేమ ఫలాలు పొందుతున్నారన్నారు. రూ.28కోట్లు నెలకు జిల్లాకు వస్తున్నాయని, 15 వేల 600మంది పెన్షన్ లబ్ది దారులు ఉన్నారని, రూ.6కోట్ల 27 లక్షలు వస్తున్నాయని ఎలాంటి ఇబ్బందులు జరగకుండా స్లాట్ బుకింగ్‌లు కూడా డివిజన్ల వారిగా ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, ఎంపీపీ చిన్న అంజయ్య, జడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్, పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, పెద్దవంగర ఎంపీపీ ఈదురి రాజేశ్వరి, దేవస్థాన కమిటీ చైర్మన్ రామచంద్రయ్యశర్మ, డిఆర్‌డిఓ సన్యాసయ్య, అడిషనల్ డిఆర్డిఓ వెంకట్, ఆర్డీవో నరసింహరావు, వైస్ చైర్మన్ సురేందర్‌రెడ్డి, వార్డ్ కౌన్సిలర్లు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మండల నాయకులు ప్రజాప్రతినిధులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

వికలాంగులకు పెన్షన్ మొదలుపెట్టింది ఎన్టీఆర్.. అమలు చేసింది కేసీఆర్: మంత్రి ఎర్రబెల్లి

పాలకుర్తి:

అత్యంత దీనమైన స్థితిలో ఉన్న వికలాంగులను గుర్తించి ఎన్టీ రామారావు పెన్షన్ విధానాన్ని మొదలు పెట్టాడని, అట్టి పెన్షన్ విధానాన్ని కెసిఆర్ అమలు చేస్తున్నాడని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖామంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల మండలాల్లోని వికలాంగులకు ప్రభుత్వం ప్రకటించిన రూ.4016 పెన్షన్ మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ వికలాంగులను, ప్రజలను మోసం చేసేందుకే కాంగ్రెస్ పార్టీ దొంగ హామీలు ఇస్తుందని విమర్శించారు. 60 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ప్రజలు మోసపోయారని, పెన్షన్ పెంపుదలలో వికలాంగులను, ప్రజలను ఆదుకోవడంలో కాంగ్రెస్ పార్టీ ఏమి చేసిందని ప్రశ్నించారు. ఎన్టీ రామారావు వికలాంగుల కోసం ప్రవేశపెట్టిన పెన్షన్ విధానం 30 రూపాయల నుండి 200,400 వరకు కొనసాగిందని, సీఎం కేసీఆర్ వికలాంగులను ఆదుకునేందుకు రూ.4016 అందజేస్తున్నారని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం వికలాంగులకు అందజేస్తున్న పెన్షన్‌ను కాంగ్రెస్, బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. తెలంగాణలో వికలాంగుడికి 40 శాతం ఉంటే ప్రభుత్వం రూ.4016లు ఇస్తుందని, కాంగ్రెస్, బిజెపి పాలిత రాష్ట్రాల్లో 75శాతం ఉంటే వెయ్యి రూపాయలు, తక్కువ ఉంటే 600 రూపాయలు అందజేస్తుందని తెలిపారు. దేశాన్ని పాలిస్తున్న నరేంద్ర మోడీ స్వరాష్ట్రం గుజరాత్‌లో వికలాంగులకు పెన్షన్ అంతంత మాత్రమేనన్నారు. తుపాకీ వెంకట్ రాములు తరహాలో కాంగ్రెస్ పార్టీ గ్రామాల్లో ఓట్లు అడిగేందుకు బయలు దేరుతుందని, ప్రజలు కాంగ్రెస్ జిమ్మిక్కులను, మోసాలను తిప్పికొట్టేందుకు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. అభివద్ధి సంక్షేమంతో పాటు దివ్యాంగులకు అమలు చేస్తున్న పెన్షన్ విధానం పట్ల ఎవరైనా కెసిఆర్‌ను విమర్శిస్తే తిరగబడాలని ప్రజలకు సూచించారు. సీఎం కేసీఆర్ రైతులకు నాణ్యమైన 24 గంటల ఉచిత కరెంటును అందజేస్తున్నారని, తెలంగాణలో జలాశయాలు జలకళలాడుతున్నాయని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో చెరువులు, కుంటలు, రిజర్వాయర్లు ఎండిపోయాయన్నారు. నియోజకవర్గంలోని వికలాంగులకు 120 త్రీ వీలర్ మోటార్ వాహనాలను అందజేస్తానని తెలిపారు. అభివద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న సీఎం కేసీఆర్ కు వికలాంగులు, ప్రజలు అండగా ఉండి కాపాడుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లోని యువకులకు ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత లైసెన్సులను అందజేస్తున్నామని తెలిపారు. కరోనా కష్టకాలంలో ప్రజలకు ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ అండగా ఉందన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా ఇన్‌ఛార్జ్ అదనపు కలెక్టర్ సుహాసిని, డిఆర్డిఓ రామ్‌రెడ్డి, ఏపీడి నూరొద్దీన్, ఎంపీపీలు నల్ల నాగిరెడ్డి, ధారావత్ జ్యోతి, జెడ్పి ఫ్లోర్ లీడర్ పుస్కూరి శ్రీనివాసరావు, జెడ్పిటిసి కేలోతు సత్తమ్మ జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి మదర్, ఎంపీడీవో వనపర్తి అశోక్ కుమార్, తహసిల్దార్ తీరందాస్ వెంకటేష్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, పాలకుర్తి సొసైటీ చైర్మన్ అశోక్ రెడ్డి, వైస్ చైర్మన్ వేణు, వికలాంగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎండి అజీమ్, నాయకులు మంద ఎల్లయ్య రావుల సత్యనారాయణ దిండిగళ్ళ వెంకన్న, బీఆర్ఎస్ మండల కార్యదర్శి మాచర్ల ఎల్లయ్యలతో పాటు ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ పర్యటనకు అధికారులు సిద్ధంగా ఉండాలి: కలెక్టర్



నవతెలంగాణ-జనగామకలెక్టరేట్

వచ్చేనెల 4న రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జిల్లాకు వస్తున్నందున అధికారులు అన్ని ఏర్పాట్లు చేసి సిద్ధంగా ఉండాలని కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య ఆదేశించారు. కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో బుధవారం అదనపు కలెక్టర్లు రోహిత్ సింగ్, సుహాసిని, సంబంధిత అధికారులతో కలిసి ఆయన ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే నెల 4న పాలకుర్తి మండలం వల్మిడి గ్రామంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ పున:ప్రతిష్టాపన, వివిధ పర్యాటక ప్రాంతాల అభివద్ధి, శంకుస్థాపన నిమిత్తం ముఖ్యమంత్రి కేసీఆర్ జిల్లాకు వస్తున్నారని, అందుకు తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. సెప్టెంబరు 1 నుండి 4వ తేదీ వరకు ప్రత్యేక కార్యక్రమాలు ఉంటాయని, సుమారు 30 వేల మంది భక్తులు హాజరుకానున్నట్లు, అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేయాలని చెప్పారు. షామియానాలు, టెంట్, కుర్చీలు, మరుగుదొడ్లు, సాంస్కతి కార్యక్రమాలు నిర్వహించాలని, విద్యుత్తుకు అంతరాయం లేకుండా సరఫరా చేయాలని, వెలుగులతో ఆలయాన్ని తీర్చిదిద్దాలన్నారు. ప్రత్యేక కంట్రోల్ రూమ్, హెలిపాడ్ పరిశీలన, వైద్య శిబిరాలు, విషయ సూచికలను ఏర్పాటు చేయాలని, సౌండ్ సిస్టం, డెకరేషన్స్, ఫైర్ సిబ్బంది ప్రత్యేక క్యాంపు ఏర్పాటు చేయాలన్నారు. వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సకల ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.

ఏర్పాట్లపై కమిటీలు :

వాల్మీడి శ్రీ సీతారామచంద్రస్వామి విగ్రహాల ప్రతిష్టాపన సందర్భంగా చేయనున్న ఏర్పాట్లకు సంబంధించిన వివిధ కమిటీల ద్వారా అధికారులు సమన్వయంతో పనిచేయాలని, భక్తులకు ఎలాంటి సమస్యలు, ఇబ్బందులు రాకుండా ఏర్పాటు చేయాలన్నారు. సెప్టెంబరు ఒకటి నుండి నాలుగు వరకు నాలుగు రోజులపాటు జరిగే ఈ ఉత్సవాల కోసం ఆర్టీసీ బస్సులను ప్రత్యేకంగా నడిపించాలని, పాలకుర్తి చుట్టూ ఉన్న తొర్రూరు, హనుమకొండ, వరంగల్, జనగామ డిపోల నుండి బస్సులు ప్రత్యేకంగా వేయాలన్నారు. బస్సులు నడిచే సమయాలను ముందే ప్రజలకు తెలిసే విధంగా ప్రచారం నిర్వహించాలన్నారు.

పార్కింగ్‌పై ప్రత్యేక దృష్టి :

ఆర్టీసీ, పోలీసులు, ఇతర అధికారులు గుట్ట సమీపంలో, కింది భాగంలో పార్కింగ్ కోసం ప్రత్యేక ఏర్పాటు చేయాలని, ముందుగానే తగు స్థలాన్ని పరిశీలించి అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేసి, వాహన సంబంధమైన సమస్యలు లేకుండా రద్దీకి ఇబ్బంది లేకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. దేవాదాయ శాఖ అధికారులు దేవాలయ ప్రాంగణంలో బ్యాగు, గాజులు, పులిహోర, లడ్డు తీర్థప్రసాదాల పంపిణీకి ఏర్పాట్లు చేయాలన్నారు. నాలుగు రోజులు సంస్కతి కార్యక్రమాలు వచ్చే నెల ఒకటి నుండి నాలుగు వరకు వాల్మీడీ దేవాలయ ప్రాంగణంలో జరిగే నాలుగు రోజుల ఉత్సవాల్లో ప్రతిరోజు సాయంత్రం రెండు, మూడు గంటల పాటు సంస్కతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని, సాంప్రదాయాన్ని కళాకారులు, పేరిణి కళాకారుల శివతాండవం, భరతనాట్యం షెడ్యూల్ ప్రకారం నిర్వహించేందుకు అధికారులు రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోయే తెలంగాణ హరితహారం కార్యక్రమంలో భాగంగా ఈనెల 26న సామూహిక మొక్కలు నాటే కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా నిర్వహించనున్నట్లు, జిల్లాలో 2,60,000 మొక్కలు నాటే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు రామ్మూర్తి, మురళీకష్ణ, డిఆర్డిఏ పిడి రామ్ రెడ్డి, డిపిఓ రంగాచారి, జెడ్పి సీఈవో అనిల్ కుమార్, సి పి ఓ ఇస్మాయిల్, ఎంపీటీసీఎల్ ఎస్సీ వేణుమాధవ్, కాంట్రాక్టర్ నరసింహారెడ్డి, అన్ని విభాగాల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

174 సర్వే నెంబర్ భూములను పోరాటం చేసిన నిరుపేదలకు అందించాలి: సీపీఎం

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలోని చిన్న రాంచర్ల గ్రామ పరిధిలోగల 174 సర్వే నెంబర్‌లో ఉన్న 80 ఎకరాల భూమిని ప్రభుత్వం వెంటనే స్వాధీన పరుచుకొని పోరాటం చేస్తున్న నిరుపేదలకు అందించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండీ అబ్బాస్ డిమాండ్ చేశారు. బుధవారం వేడుకల మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలోని నెల్లుట్లలో జరిగిన భూపోరాటం చేసిన నిరుపేదలకు సైతం ప్రభుత్వ భూమి పేదలకు పంచేవిధంగా కృషి చేయాలన్నారు. పాలకుర్తిలో రోడ్డు వెడల్పులు తీసివేయబడిన చాకలి ఐలమ్మ విగ్రహాన్ని సైతం నెలకొల్పాలని కోరారు. ఈకార్యక్రమంలో మోకు కనకారెడ్డి సీపీఎం జిల్లా కార్యదర్శి రాపర్తి రాజు, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సాంబరాజు యాదగిరి, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, సింగారపు రమేష్, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, ఇర్రి అహల్య సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య, ఎండీ.అబ్బాస్, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు



సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూడిద గోపి, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బెల్లంకొండ వెంకటేష్, చుంచు విజేందర్, చిట్యాల సోమన్న, బోడ నరేందర్, పొదాల నాగరాజు, మ్యానిగెల రమేష్, కోడెపాక యకయ్య భూక్య చందునాయక్, ఎండీ షాభాన తదితరులు పాల్గొన్నారు.

నూతన తహసిల్దార్‌గా నాగదివ్య బాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ-తరిగొప్పుల

మండల నూతన తహసిల్దార్ గా విన్నకోట నాగదివ్య బుధవారం బాధ్యతలు చేపట్టారు.ప్రస్తుతం తహశీల్దార్ గా బాధ్యతలు నిర్వహించిన హరిప్రసాద్ బదిలీపై వెళ్లడంతో నాగదివ్యబదిలీపై వచ్చారు.

వీరన్న గుడికి మంత్రి ఎర్రబెల్లి ఆర్థికసాయం



నవతెలంగాణ-దేవరుప్పుల

మండలంలోని పెద్దమడూరు గ్రామానికి చెందిన విశ్వకర్మ సంఘాలకు చెందిన వీరన్న గుడి నిర్మాణం కోసం విశ్వకర్మ సంఘాలు అడిగిన వెంటనే వీరన్న గుడి కోసం మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు రూ.యాభై వేల అర్థికసాయం అందచేశారు .అదేవిధంగా బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పల్లా సుందరాంరెడ్డి తన వంతు సాయంగా రూ.ముప్పై వేల ఆర్థిక సహాయం చేశారు. వీరికి విశ్వకర్మ కుల పెద్దలు,"ఎద్దమడూరు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈనెల 27వ తేదీన ప్రారంభోత్సవానికి మంత్రిని ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఎంపీటీసీ పానుగంటి గిరి, ఆకవరం పెద్దారెడ్డి, విశ్వకర్మ సంఘం జిల్లా అధ్యక్షులు దిగోజు నరసింహచారి, మండల నాయకులు నారెడ్డి సంజీవ రెడ్డి, యువజన నాయకులు ధిగోజు కిషోర్ కుమార్, పానుగంటి కృష్ణ, గ్రామ పార్టీ నాయకులు పోచంపల్లి కొండయ్య, బి.మల్లయ్యగౌడ్, సత్యనారాయణ, యాకాంతం, మదనయ్య, దశరథ, నగేష్ పరమాత్మ సోమేష్, తదితరులు పాల్గొన్నారు.

27న మండల కేంద్రం లో గద్దర్ సంస్మరణ సభ



నవతెలంగాణ-గార్ల

ప్రజా యుద్ధనౌక, ప్రజా వాగ్గేయకారుడు గద్దర్ సంస్మరణ సభను ఈనెల 27వ తేదీన సాయంత్రం ఐదు గంటలకు స్థానిక తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద నిర్వహించనున్నట్లు గద్ద స్మారక కమిటీ సభ్యులు జంపాల విశ్వ తెలిపారు. స్థానిక సీపీఎం కార్యాలయంలో బుధవారం నిర్వహించిన గద్దర్ స్మారక కమిటీ సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉద్యమాల గడ్డ పేరు ఉన్న గార్లతో గద్దర్‌కు విడదీయరాని అనుబంధం ఉందని ఆయన గుర్తు చేశారు. గద్దర్ సంస్మరణ సభకు ప్రధాన వక్తలుగా ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ కాశీం, కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ కూరపాటి వెంకట్‌నారాయణ, టివివి రాష్ట్ర అధ్యక్షులు అంబటి నాగయ్యలు పాల్గొననున్నట్లు తెలిపారు. ప్రముఖ కళాకారులు కొమ్మిరే వెంకన్న, సాకి భూక్య సత్యనారాయణ, బండ వెంకన్న, సందె రాజమౌళి, పగిడిపాల వెంకట్రావు, డప్పు శ్రీను, బయ్యారం కీర్తి తదితరులు పాల్గొని తమ ఆటపాటలతో ధూమ్ ధామ్ సంస్కృత కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈసంస్మరణ సభకు గద్దరు అభిమానులు, కళాకారులు, మిత్రులు, తెలంగాణ ఉద్యమకారులు పాల్గొని గద్దర్‌కు నివాళులు అర్పించేందుకు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈసమావేశంలో గద్దర్ స్మారక కమిటీ సభ్యులు వజ్రం నాగేశ్వరరావు, కందునూరి ఈశ్వర్ లింగం, జడ సత్యనారాయణ, కట్టెబోయిన శ్రీనివాస్, కందునూరి శ్రీనివాస్, గుగులోత్ సక్రు, జె.వెంకన్న, జి.మురళీతారక్, లోకేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

గౌడలకు అండగా మంత్రి ఎర్రబెల్లి



నవతెలంగాణ-పాలకుర్తి

గౌడ సామాజిక వర్గానికి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖామంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అండగా ఉన్నారని గౌడ సంఘాల ఐక్యవేదిక మండల అధ్యక్షుడు, విసునూరు ఎంపీటీసీ మాటూరి యాకయ్య అన్నారు. గౌడ కుల సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో పాలకుర్తిలో గౌడ సామాజిక వర్గానికి ఫంక్షన్ హాల్ నిర్మించాలని మంత్రి ఎర్రబెల్లిని కోరడంతో పాలకుర్తి శివారులో గల ఈరవెన్ను రోడ్డు కూసిగుట్ట సమీపంలో స్థలాన్ని కేటాయించడంతో బుధవారం గౌడ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో స్థలాన్ని చదును చేశారు. ఈసందర్భంగా యాకయ్య మాట్లాడుతూ గౌడ సంఘాల నాయకులు ఐక్యమత్యంతో ఫంక్షన్‌హాల్ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయించుకోవడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. అడిగిన వెంటనే ఫంక్షన్ హాల్ నిర్మాణానికి మంత్రి స్థలాన్ని కేటాయించడంతోపాటు నిధులు మంజూరు చేశారని, గౌడ సామాజిక వర్గం మంత్రికి అండగా ఉండాలని కోరారు. ఈకార్యక్రమంలో ఐక్యవేదిక సోషల్ మీడియా కన్వీనర్ గూడ రవీందర్ గౌడ్, పోశాల వెంకన్న, గూడా దామోదర్, కమ్మగాని రమేష్‌గౌడ్, బండి సోమయ్య, కారుబోతుల వేణు, కారుబోతుల శ్రీనివాస్, కారుబోతుల వెంకటయ్య, కల్లెం పరుశురాములు, పొడిశెట్టి వెంకన్న, బొమ్మగాని కొమురయ్య, మూల మహేష్, బండి అయోధ్య తదితరులు పాల్గొన్నారు.

లాభాల్లో మహిళా సంఘాలు

నవతెలంగాణ-నర్మెట్ట

ఉషశ్రీ మండల సమాఖ్య కార్యాలయం లో మండల సమాఖ్య అధ్యక్షురాలు ఎర్ర సుప్రియ అధ్యక్షతన బుధవారం ఉషశ్రీ మండల సమాఖ్య 15 వ వార్షిక సర్వ సభ్య సమావేశాన్ని నిర్వహించారు. మండల సమాఖ్య ప్రగతి నివేదిక చదివి వినిపించారు. మండల సమాఖ్య ఈఆర్థిక సంవత్సరం వరకు 6133312 రూపాయల లాభము లో 19115472 రూపాయలు టర్నోవర్ తో నడుస్తుందని అని తెలిపారు. మండల సమాఖ్య లో మొత్తం 26 గ్రామైఖ్య సంఘాలు 566 చిన్న సంఘాలు 6348 మంది సంఘ సభ్యులు ఉన్నారని తెలిపారు. ఈసమావేశానికి ఎంపీపీ తేజావత్ గోవర్ధన్, జడ్పీటీసీ మాలోతు శ్రీనివాస్ జడ్పీ కో ఆప్షన్ మెంబర్ ఎండీ.గౌడ్ ఎంపీడీవో ఖాజా మోహినుద్దిన్ ఎమ్మార్వో వెంకన్న మండల సమాఖ్య కార్యదర్శి వడ్లూరి ప్రేమలత, కోశాధికారి లక్కిరెడ్డి రాధిక, ఎపిఎం కె.నాగేశ్వరరావు. ఐబి ఎపిఎం మదరపు రవి సిసిలు టి.కవిత బి.యాదగిరి జి. కనుకరాజు ఆర్.కుమారస్వామి, బి.సోమ్ లాల్, ఆర్.ప్రమోద్ గ్రామైఖ్య సంఘాల అధ్యక్షురాలు విఓఏలు తదితరులు పాల్గొన్నారు.

కడియం రాకతో సందడే సందడి

రఘునాథపల్లి-నవతెలంగాణ

మాజీ ఉపముఖ్యమంత్రి స్టేషన్ ఘన్‌పూర్ బీఆర్ఎస్ అభ్యర్థిగా టికెటు ప్రకటించడంతో మొట్టమొదటిసారిగా బుధవారం స్టేషన్‌ఘన్‌పూర్‌కు వెళుతుండగా రఘునాథపల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ గులాబీ జెండాలు పట్టుకుని కార్యకర్తలు నాయకులు జాతీయ రహదారి పైకి రావడంతో ఎక్కడ చూసినా సందడే సందడి నెలకొంది. స్టేషన్‌ఘన్‌పూర్ గడ్డ గులాబీ అడ్డ నినాదంతో కార్యకర్తలు నినాదాలు చేశారు.. మాజీ జెడ్పిటిసి రాష్ట్ర నాయకులు మారు జోడు రాంబాబు నాయకత్వంలో 3000 మంది భారీ ఎత్తున బైక్ ర్యాలీతో సభకు వెళ్లారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు మల్కాపురం లక్ష్మయ్య గౌడ్, హుస్సేన్ నాయక్, ఎదునూరి గట్టేశం, మహమ్మద్ భాష్మియామధు, శ్రవణ్‌కుమార్ వడ్లకొండ శివకుమార్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కారుణ్య నియామక పత్రాలు అందజేత



నవతెలంగాణ-సుబేదారి

హనుమకొండ కలెక్టరేట్ సమావేశం మందిరంలో కారుణ్య నియామకంపై ఎంపిక కాబడిన 33 మందికి నియామక పత్రాలు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ బుధవారం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. జూనియర్ అసిస్టెంట్లుగా స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్లో, కాలేజియేట్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్లో, ఐఅండ్‌సిఏ ఇంట ర్మీడియట్ ఎడ్యుకేషన్, పీఆర్ డిపార్ట్మెంట్లో , ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్, రెవెన్యూ డిపార్ట్మెంట్‌లో మొత్తం 33 మందికి అందించారు. నూతనంగా ఎంపికైన 33 మందికి ఉద్యోగ బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించాలని కలెక్టర్ తెలియజేశారు. కార్యక్రమంలో అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ సత్యనారాయణ, సీనియర్ అసిస్టెంట్ మహమ్మద్ ఇర్ఫాన్ సోహెల్‌లు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలను పరామర్శించిన నాగుర్ల



నవతెలంగాణ-నడికూడ

మండలంలోని నర్సక్కపల్లె గ్రామానికి చెందిన కొడపాక సరోజన, పూస్కూరి వీరక్కలు అకాల మరణం చెందగా వారి నివాసానికి వెళ్లి, వారి కుటుంబ సభ్యుల ను తెలంగాణ రాష్ట్ర రైతు ఋణ విమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు ఓదార్చి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బిసి సంఘం రైతు విభా గం రాష్ట్ర అధ్యక్షుడు వరికెల కిషన్ రావు, ఉప సర్పంచ్ నాగూర్ల ధర్మారావు, నాయకులు నవతా, శివాజీ, సూరావు, శివరావు, సురావు వినయ, నాగూర్ల శ్యామ్ రావు తదితరులు పాల్గొన్నారు.

మావోయిస్టు హరిభూషన్ సతీమణి సుశీల మృతి

పూలమాల వేసి నివాళులర్పించిన మందకృష్ణ మాదిగ



నవతెలంగాణ-సంగెం

మండలంలోని నల్లబెల్లి గ్రామంలో విప్లవనేత కామ్రేడ్ మామిడాల హరిభూషన్ సతీమణి మామిడాల సుశీల మంగళవారం అనారోగ్యంతో మృతిచెందారు. ఎ మ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణమాదిగ నల్లబెల్లిలోని హరిభూషన్ స్వగృహానికి చేరుకొని మృతదేహానికి పూల మాలవేసి, కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి, నివాళులు అర్పించారు. విప్లవ ఉద్యమంలో హరిభూషన్‌తో ఉన్న స్నే హబంధం ఆయన స్మారక స్తూపాన్ని నిర్మించడంలో క్రియాశీల పాత్ర పోషించిన మంద కృష్ణమాదిగ విషయం గ్రామస్తులు గుర్తుచేశారు. విప్లవ ఉద్యమ సమ యంలో హరిభూషన్ సతీమణి సుశీల భర్త ఉద్యమ ప్రయాణంలో వెన్నంటే ఉండి ప్రోత్సహించారు. అదే గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా కన్వీనర్ కట్ల రాజశేఖర్ తండ్రి కట్ల సాంబయ్య చనిపోగా ఆ కుటుంబాన్ని పరామర్శించి చిత్రపటానికి పూలమాలతో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నేతలు మంద కుమార్, వేల్పుల సూరన్న, కళ్లెపెల్లి ప్రణయ్‌దీప్, కందికట్ల విజయ్, మంద రాజు, బిర్రు మహేందర్, జనగం కుమార్, సర్పంచ్ మామిడాల సుదర్శన్, మామిడాల ప్రవీణ్, ఎమ్మార్పీఎస్ రాష్ట్రఉపాధ్యక్షులు జన్ను దినేష్, చిరంజీవి, చాతల్ల రమేష్‌మాదిగ, గోలి సుధాకర్, గోపాల్, ఎంపిటిసి కట్ల సుమలతనరేష్, వివిధపార్టీల నాయకులు కొట్టంరాజు, బాధవత్ నర్సింహనాయక్, మామిడాల శంకరయ్య, చంద్రయ్య, కట్ల నాగరాజు, ఏడాకుల సంపత్, ప్రవీణ్, అనిల్, రవీందర్, ప్ర భాకర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

హీనంగా చూస్తే ఘోరంగా దెబ్బ కొడతాం

బీఆర్ఎస్ ప్రభుత్వంపై మండిపడుతున్న ముదిరాజులు

నవతెలంగాణ-ఆత్మకూర్

బీఆర్ఎస్అసెంబ్లీ సీట్లకే టాయింపులో ముదిరాజులకు ఒకస్థానంకూడా కేటాయించ కుండా అవమానించి హీనంగా చూసిన కేసీఆర్‌కు ముదిరా జులు ఘోరంగా దెబ్బకొడతారని ఆత్మకూరు మత్స్యశాఖ చైర్మన్ బ య్య తిరుపతి హెచ్చరించారు.బుధవారం ఆత్మకూరు మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ దొర అహంకారం తో ముదిరాజులకు ఒక్కఅసెంబ్లీ సీట్ ఇవ్వకుండా అవమానించారని గతంలో ముదిరాజుల ఓట్లతోనే అధికారంలోకి వచ్చిన విషయాన్ని మర్చిపోయారన్నారు.5 శాతం ఉన్న రెడ్లకు 40శాతం సీట్లు ఇచ్చి 30శాతం ఓట్లు ఉన్న ముదిరాజులకు ఒక్క సీటు ఇవ్వకుండా అవమానిస్తావా బీఆర్ఎస్‌కు తగిన గుణపాఠం చెప్తామన్నారు. తె లంగాణ తెలంగాణ ఉద్యమంలో ముందుండి ఉద్యమాలు చేసిన ముదిరాజు లను అవమా నిస్తావా నీఅడ్రస్సు గల్లంతు చేయడమే మా ధ్యేయమని అన్నారు.ఈ సమావేశంలో ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షులు గుండెబోయిన బిక్షపతి, మెపా మండల ప్రధాన కార్యదర్శి బయ్యపైడి,ముదిరాజ్ సంఘం డైరెక్టర్స్ గుండె బోయిన శ్యామ్, బయ్యు కుమారస్వామి, బయ్యు నరేష్, కుల పెద్దలు బయ్యు మ హేందర్, వంశీ,సతీష్, బాషబోయిన కన్నయ్య, ఐలయ్య,మెపా ఉపాధ్యక్షులు రవి కుమార్,సాంబయ్య వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

పేద బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అందించింది కాంగ్రెస్ పార్టీ..పార్లమెంట్ నియోజకవర్గ సమావేశంలో వరంగల్ పార్లమెంట్ ఇంచార్జి శ్రీ రవీంద్ర ఉత్తమ్ రావు దళ్విహన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఈ రోజు హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏఐసిసి అబ్జర్వర్ , వరంగల్ పార్లమెంట్ ఇంచార్జి రవీంద్ర ఉత్తమ్ రావు దళ్వి హాజరైనారు. ఈ సందర్భంగా నియోజకవర్గాల వారిగా సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ఏఐసిసి అబ్జర్వర్, వరంగల్ పార్లమెంట్ ఇంచార్జి శ్రీ రవీంద్ర ఉత్తమ్ రావు దళ్వి మాట్లాడుతూబిఆర్ఎస్ పార్టీ బిజెపి పార్టీ తో చేతులు కల్పి లోపాయికరి ఒప్పందంతో తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి జరుగుతుంది పేద బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు సంభాని చంద్రశేఖర్, టిపిసిసి ప్రచార కమిటీ కన్వినర్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేనీ, టిపిసిసి ఉపాధ్యక్షులు వరంగల్ పార్లమెంట్ ఇంచార్జి బి.శోభా రాణి, టిపిసిసి ఉపాధ్యక్షుడు వేం నరేందర్ రెడ్డి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, సిరిసిల్ల రాజయ్య, దొమ్మాటి సాంబయ్య, గంద్ర సత్యనారాయణ, ఇనగాల వెంకట్రాం రెడ్డి, నమిండ్ల శ్రీనివాస్, హనుమండ్ల ఝాన్సి, ఆయిత ప్రకాష్ రెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి కూచన రవళి, టిపిసిసి అధికార ప్రతినిధి డాక్టర్ రియాజ్, కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, పోతుల శ్రీమాన్, ఎస్.సి. డిపార్టుమెంటు చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి అనుగ్రహం ఉంటేనే విజయం

నవతెలంగాణ-ఆత్మకూర్

అమ్మవారి అనుగ్రహం ఉంటేనే చేసే ప్రతీపనిలో విజయం వరిస్తుందని ఉత్తర తెలంగాణ జిల్లాల కోఆర్డినేటర్ కాంగ్రెస్ పార్టీ పరకాల ఇన్చార్జి ఇనగాల వెంకట్రాంరెడ్డి అన్నారు. బుధవారం గీసుగొండ మండలం మచ్చాపూర్ గ్రామంలో మైసమ్మ తల్లివిగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధా న కార్యదర్శి, ఉపసర్పంచ్ అప్పని కరుణాకర్, వార్డు సభ్యులు కత్తి రాజేంద్రప్రసాద్, గ్రామ పార్టీ అధ్యక్షులు రవికుమార్, సీనియర్ నాయకులు గడ్డం నరసింహ, రాజు, సునీల్, గణేష్,మహేష్, ధనరాజ్,క్రాంతి,అనిల్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రచారం ప్రారంభించాలి : కాంగ్రెస్

నవతెలంగాణ-పర్వతగిరి

కాంగ్రెస్ గెలుపు కోసం నాయకులు, కార్యకర్తలు గ్రామాల వారీగా ప్రచారం మొదలుపెట్టాలని కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం అంకితభవంతో పనిచేయాలని మండల పార్టీ అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్ అన్నారు.మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు కాంగ్రెస్ పార్టీ ఇందిరా గాంధీ అనేక సంక్షేమ పథకాలు హరిజన గిరిజనులకు అందించిందని అన్నారు.రాబోయే రోజుల్లో వచ్చే ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీని ఓడించే విధంగా గ్రామ గ్రామాన ఆయా గ్రామాల పార్టీ అధ్యక్షులు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రచారం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కొమ్ము రమేష్, భాస్కర్ నాయక్, భూక్యా దేవా నాయక్, శంకర్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీలోకి వలసలు

నవతెలంగాణ-నల్లబెల్లి

మండలంలోని కన్నారావుపేట, ముచ్చింపుల, దస్తగిరిపల్లె గ్రామాల నుండి కాంగ్రెస్, బిజెపి పార్టీలకు చెందిన 25 కుటుంబాలు బుధవారం ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కండువా కప్పుకొని చేరారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్గుల ప్రవీణ్‌గౌడ్, మాజీ ఎంపీపీ సారంగపాణి, క్లస్టర్ బాధ్యులు శ్రీనివాస్ గౌడ్, శివాజీ, నాయకులు, సర్పంచులు నానబోయిన రాజారాం, ఎంపీటీసీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

తీవ్ర మనస్తాపంలో 'తాటికొండ' .... బుజ్జగించే యత్నంలో 'పల్లా'

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్యను బుజ్జగించడానికి వచ్చిన ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి తిరుగుముఖంపట్టారు. బుధవారం హన్మకొండలోని 'తాటికొండ' ఇంటికి 'పల్లా' చేరుకున్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ బీఆర్ఎస్ టికెట్ విషయంలో 'తాటికొండ'ను పార్టీ పక్కనపెట్టిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో తీవ్ర మనస్తాపానికి గురై బోరున విలపించిన ఎమ్మెల్యే రాజయ్యకు నచ్చచెప్పడానికి 'పల్లా'స్వయంగా ఆయన ఇంటికివచ్చారు. 'తాటికొండ' ఇంట్లో లేకపోవడం,సమాచారం తెలిసినాక లవడానికి సుముఖతవ్యక్తం చేయకపోవడంగమనార్హం.

స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్యకు ముందు నుండి రైతుబంధు సమితి రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి గాడ్‌ఫాదర్‌గా వ్యవహరించారు. ఈ సారి మాత్రం 'తాటికొండ'కు 'పల్లా' టికెట్ ఇప్పించలేకపోయారు. దీంతో ఎమ్మెల్యే రాజయ్య తీవ్ర మనస్తాపానికి గురయ్యారు. మంగళవారం స్టేషన్‌ఘన్‌పూర్‌కు వచ్చిన 'తాటికొండ' తన అనుచరుల వద్ద బోరున విలపించిన విషయం విదితమే. డాక్టర్ అంబేద్కర్ విగ్రహం ముందు సాష్టాంగ నమస్కారం చేసి విలపించారు.

ఈ సంఘటన ఆయన అనుచరులను తీవ్రమనోవేదనకు గురిచేసింది. ఎమ్మెల్యే రాజయ్య స్థానంలో ఎమ్మెల్సీ కడియం శ్రీహరికి పార్టీ అవకాశ మి వ్వడాన్ని ఎమ్మెల్యే రాజయ్యతోపాటు ఆయన అనుచరులు జీర్ణించుకోలేక పోతున్నారు. అంతవిషాదంలోనూ ఎమ్మెల్యే రాజయ్య పార్టీకో సం పనిచేయాలని, సీఎం కేసీఆర్ తన రాజకీయ భవిష్యత్తుకు హామీనిచ్చినందున అందరం కలిసి పని చేసి పార్టీని గెలిపించాలని కోరారు.

ఫలించని మంత్రాంగం

రైతుబంధు సమితి రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డిపైనే ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య ఆశలు పెట్టుకున్నారు. చాలా ఏళ్లుగా వీరిద్దరి మధ్య మంచి అనుబంధముంది. ఈసారి పార్టీ టికెట్ విషయంలో వీరిమంత్రాంగం బెడిసికొట్టడం చర్చనీయాంశంగా మారింది. పలు సందర్భాల్లో 'పల్లా'నే ఎమ్మెల్యే రాజయ్యకు మద్దతుగా నిలబడ్డారు. అటువంటిది ఈసారి అంచనాలు తప్పడంతో 'తాటికొండ' జీర్ణించుకోలేకపోతున్నారు. పార్టీటికెట్ సీఎం కేసీఆర్ తనకే ఇస్తాడన్న ధీమాతో వున్న ఎమ్మెల్యే రాజయ్యకు తొలి జాబితాలోనే పేరు దక్కకపోవడం, తన స్థానంలో 'కడియం' పేరు ప్రకటించడం మింగుడుపడడం లేదు. గతంలో అనేకమార్లు 'పల్లా' మద్దతుతో ముందుకు సాగిన 'తాటికొండ'కు ఆయన మద్దతు లభించకపోవడం వల్లనే ఈసారి పార్టీ టికెట్ దక్కలేదన్న ప్రచారం పార్టీవర్గాల్లో ముఖ్యంగా 'తాటికొండ' మద్దతుదారుల్లో చర్చ సాగుతుంది. 'పల్లా' జనగామ నుండి పార్టీ టికెట్‌నాశించడంతో 'తాటికొండ' కోసం గట్టిగాపట్టుపట్టే అవకాశం లేకపోయిందన్న ప్రచారం కూడా పార్టీ వర్గాల్లో జరుగుతుంది.

బుజ్జగించే ప్రయత్నం..

తీవ్ర మనోవేదనతో వున్న ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్యను ఓదార్చడానికి ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. బుధవారం 'తాటికొండ' అందుబాటులోకి రాకపోవడంతో 'పల్లా' ఎమ్మెల్యే అనచరులతో చర్చలు జరిపారు. త్వరలోనే సీఎం కేసీఆర్‌ను ఎమ్మెల్యే రాజయ్యతోపాటు కలవనున్నామని, ఈ మేరకు ఎమ్మెల్యేకు రాజకీయ భవిష్యత్తు విషయంలో సీఎంతో చర్చించనున్నట్లు తెలిపినట్లు సమాచారం.

'పల్లా' తనఇంటికి వచ్చినట్లు సమాచా రం తెలిసినా కలవడానికి 'తాటికొండ'ని రాకరించిన ట్లు విశ్వసనీయంగా తెలిసింది.ఈ వ్యవహారం బిఆర్ఎస్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

సొంత గడ్డ ప్రజల రుణం తీర్చుకుంటా : ఝాన్సీరెడ్డి

నవతెలంగాణ-రాయపర్తి

సొంతగడ్డ అయినా పాలకుర్తి నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకోవడానికి రాజకీయ ప్రవేశం చేశానని పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అనుమాడ్ల ఝాన్సీరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని కిష్టాపురం క్రాస్ విఆర్ గార్డెన్‌లో మండల పార్టీ అధ్యక్షుడు మాచర్ల ప్రభాకర్ అధ్యక్షతన మండల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు ఐక్యమత్యంగా ఉండి పార్టీని మరింత బలోపేతం చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలను కంటికి రెప్పలా కాపాడుకుంటా అని హామీ ఇచ్చారు. నాకు డబ్బు అవసరం లేదని ప్రజల ఆధార అబిమానాలు, ఆప్యాయతే ముఖ్యమన్నారు. గతంలో పాలకుర్తి నియోజకవర్గం మండలాలలో సేవా కార్యక్రమాలు చేపట్టాలని మరింత సేవ చేయడానికి ఎన్నికల బరిలో నిలుస్తున్నానని తెలిపారు. కార్యకర్తల బలం.. ప్రజల అభిమానం ఉంటే ప్రజా సేవకురాలిగా మారడానికి సిద్ధంగా ఉన్నాను. ప్రజల దయవల గెలిస్తే ప్రభుత్వం ఇచ్చే జీతాన్ని కూడా ప్రజాసేవకే ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.



పార్టీలోకి వస్తున్న కార్యకర్తలను, నాయ కులను స్వాగతించుకొని గౌరవించాల న్నారు. ఇకముందు గ్రామాల్లో కూడా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. బిఆర్ఎస్‌పార్టీ నుండి తిర్మలాయపల్లి నాయకుడు ముద్రబోయిన వెంకన్న, కొండాపురం మాజీ సర్పంచ్ మురళి, రాయపర్తితో పాటు పలు గ్రామాల నుండి యువత కాంగ్రెస్ పార్టీలో చేరారు.

ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జాటోత్ అమ్యు నాయక్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు చిర్ర మల్లయ్య, బీసీ సెల్ మండల అధ్యక్షుడు మచ్చ కుమారస్వామి, ఎస్టి సెల్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ నాయక్, మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు ఆఫ్రోస్ ఖాన్, యువజన మండల అధ్యక్షుడు మహమూద్,ఎస్సి సెల్ జిల్లా నాయకులు భగవాన్, సీనియర్ నాయకులు అయ్యగారు, కష్ణ రెడ్డి, మహేందర్ రెడ్డి, మచ్చ నీలయ్య, రవీందర్ రెడ్డి, కోతి కళ్యాణ్, వివిధ గ్రామాల అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

అరూరికి పట్టపగలే చుక్కలు

అభివృద్ధి పనులపై నిలదీసిన దుబ్బతండా గిరిజనులు

నవతెలగాణ-వర్ధన్నపేట

వరంగల్-ఖమ్మం జాతీయ రహదారిపై డీసీతండా ప్రాంతంలో ఎమ్మెల్యే కాన్వాయ్ అడ్డగించి తమ తండాకి ఇప్పటి వరకు రోడ్డు వేయలేదని,డబుల్ బెడ్రూం ఇండ్లు కట్టివ్వలేదని,నీళ్ళు ఇవ్వలేదని ఎమ్మెల్యే పై ఆగ్రహించిన తండా వాసులు ఏ మొహం పెట్టుకొని మా తండాకు వచ్చావు అని ఎమ్మెల్యే అరురి రమేశ్ నిలదిత చేస్తాచేస్తా అంటూ పోలీసులు, కార్యకర్తల సాయంతో అక్కడి నుండి తప్పించుకొని వెళ్లిన ఆరూరి రమేశ్ దుబ్బ తండా వాసులు మాట్లాడుతూ తమ తండా కు ఇప్పటి వరకు ఒక రోడ్డు వేయలేదని,డబుల్ బెడ్రూంఇండ్లు కట్టించలేదని ఈ సారి ఎన్నికల్లో ఆరురిరమేశ్‌కు ఓట్లతో గట్టిబుద్ధిచెబుతామని తండావాసులు హెచ్చరించారు.

స్వేరోస్ ఆధ్వర్యంలో సంబరాలు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

స్వేరో అనే పదం ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందినందుకు తమ ఆత్మ గౌరవానికి ప్రతీకగా స్వేరోల సమక్షంలో లిటిల్ స్వే రో లు ప్రజ్ఞాన్ సాహు, రెగినాలతో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకోవడం జరిగింది.అణగారిన వర్గాలు వేల సంవత్సరాలుగా అజ్ఞానంతో అణచివేతకు పీడనకు గురవుతున్న జాతులలో జ్ఞాన జ్యోతులు వెలిగించడం కోసం జ్ఞాన సమాజాన్ని తయారు చేసే క్రమంలో మాజీ గురుకులాల కార్యదర్శి స్వేరోస్‌ఫౌండర్ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గురుకులాలలో చదివిన విద్యార్థుల అందర్నీ ఏకతాటిపైకి తీసుకువచ్చి స్వేరో నె ట్వర్క్ ద్వారా ఒక నూతన సమాజానికి నాంది పలకడం గొప్ప విషయం అని అభి ప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో స్వేరోస్ జిల్లా అధ్యక్షుడు శనిగరపు రాజేంద్ర ప్రసాద్, మాదరపు రవికుమార్, బోట్లకార్తిక్, మందశ్యామ్ ,ఒంటేరు చక్రి, శనిగర పు శ్రీనివాస్,లెనిన్, సాజన్, రాజ్‌కుమార్, మనోజ్, సాయికుమార్ పాల్గొన్నారు.

బీజేపీ నాయకులను విడుదల చేయాలని రాస్తారోకో

నవతెలంగాణ-నల్లబెల్లి

భారతీయ జనతా పార్టీ అనుబంధ విభాగమైన యువమోర్చా ఆధ్వర్యంలో నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ నర్సంపేట ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసు ముట్టడి కార్యక్రమం నిర్వహించగా నల్లబెల్లి మండల నికి చెందిన బీజేపీ మండల అధ్యక్షుడు నరసింహారెడ్డి, వేముల రాజు, మామిం డ్ల ఐలయ్య, కరుణాకర్, లక్ష్మణస్వామి ఇతర పార్టీ నాయకులను ముందస్తు అరెస్టు చేయగా దానికి నిరసనగా మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో నిర్వహించి అరెస్టు చేసిన వారిని వెంటనే బేసరత్తుగా విడుదల చేయాలని నినాదాలు చేశారు. అ ఈ కార్యక్రమంలో మండల నాయకులు బోట్ల పవన్, కుమారస్వామి, మల్లారెడ్డి, నారాయణ, రామచంద్రలు పాల్గొన్నారు.

మహిళలు అన్యాయాలను ఎదురించాలి

ఎన్ఆర్ఐ డైరెక్టర్ శోభారెడ్డి

నవతెలంగాణ-హసన్‌పర్తి

సమాజంలో మహిళలపై జరుగుతున్న అన్యాయాలు, దాడులను ధైర్యంగా ఎదుర్కోవాలని ఎస్ఆర్ఐ జూనియర్ కళాశాల డైరెక్టర్ శోభారెడ్డి యువతులకు పిలుపునిచ్చారు. మండలంలోని ఎర్రగట్టుగుట్ట ఎస్ఆర్ఐ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ రాజు అధ్యక్షతన సఖీ వన్ స్టాప్ కేంద్రం హన్మకొండ కేస్ వర్కర్ వి.వినీల ఆధ్వర్యంలో మహిళల అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సును ద్దేశించి శోభారాణి మాట్లాడుతూ సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్, మహిళా అభివృద్ధి సంక్షేమశాఖ వారి ఆధ్వర్యంలో సఖీ వన్ స్టాఫ్ కేంద్రం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బాదితు లు 0870-2452112 లేదా 181 టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించి న్యాయం పొందవచ్చన్నారు. ఈ సమావేశంలో ఎస్ఆర్ఐ జూనియర్ కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది, చింతగట్టు, భీమారం, హనుమకొండ సఖీ వన్ స్టాఫ్ కేంద్రం లీగల్ కౌన్సిలర్ ఎ.శ్రీదేవి, విద్యార్థినీలు పాల్గొన్నారు.

మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పుష్ప

నవతెలంగాణ-కాశిబుగ్గ

కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నగరంలోని లేబర్ కాలనీకి చెందిన గిరిగిరి పుష్ప నియమితులయ్యారు. ఈమేరకు బుధవారం మాజీ ఎమ్మెల్సీ కొండామురళి చేతుల మీదుగా పుష్ప నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాపై నమ్మకంతో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించిన కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు సునీత రావు, కృషి చేసిన మాజీ మంత్రి కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి లకు కతజ్ఞతలు తెలియజేశారు. రాబోయే ఎన్నికల్లో వరంగల్ తూర్పు నుండి కొండ సురేఖను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని అన్నారు.

ఎంజేపీలో చంద్రయాన్ 3 మోడల్ ప్రదర్శన



నవతెలంగాణ-కమలాపూర్

మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాలలో చంద్రయాన్ 3 రోవర్ లాండింగ్ సక్సెస్ కావాలని, అదే విధంగా విద్యార్థులకు అవగాహన కల్పించడం కొరకు చంద్రయాన్ 3 మిసెల్ లాండర్ రోవర్ మోడల్ను విద్యార్థులు తయారు చేశారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు ఓడెల మల్లయ్య మాట్లాడుతూ విద్యార్థులు సాంకేతిక విద్య పట్ల అవగాహన కలిగి ఉండాలని, భవిష్యత్తులో గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏటీపీ ఎస్ విజయ్, టిడబ్ల్యూ కె రవి, రమేష్, దీపా, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

చంద్రయాన్ 3 విజయవంతంతో యువతసంబరాలు



నవతెలంగాణ-వర్ధన్నపేట

దేశం గర్వించదగ్గ చంద్రయాన్ 3 ప్రయోగం చంద్రుడి సౌత్‌పోల్‌పై ద్వితీయంగా ల్యాండ్ కావడంతో వర్ధన్నపేట పట్టణ యువకులు భారీ ఎత్తున అంబేద్కర్ సెంటర్ కు చేరుకొని చేతిలో జాతీయజెండా పట్టుకుని, బాణా సంచాపేల్చి వారి దేశభక్తిని చాటారు. సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రుడు పై సేఫ్‌ల్యాండ్ చేసిన దేశాలలో భారత చేరడం ఆనందంగా ఉందన్నారు. అంతేకాక ఇతర దేశాలకు భిన్నంగా ల్యాండ్ చేయడం గర్వించదగ్గ గొప్ప విషయం అన్నారు. ప్రపంచ దేశాలు భారత వైపు చూస్తున్నాయని వారన్నారు. ఈ కార్యక్రమంలో దొమ్మటి భానుచందర్ గౌడ్, కోమలగిరి రాము, నాగేల్లి సురేష్, చిన్న, సుధీర్, రాంబాబు, కొండేటి శ్రీకాంత్, రాజు, చిక్కులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ అధికారుల నిర్వాకం

ప్రపంచ దేశాలు భారతదేశం వైపు చూస్తూ టీవీల ద్వారా సాంకేతిక మాధ్యమాల ద్వారా చంద్రయాన్ 3ని వీక్షిస్తుంటే వర్ధన్నపేట పట్టణ ప్రజలు మాత్రం అంధకారంలో ఉన్నారు, ఒకవైపు దేశం గర్వించేదగ్గ ఘట్టం మొదలు కాబోతున్న తరుణంలో వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో మాత్రం విద్యుత్ శాఖ అధికారులు నూతన కరెంటు స్తంభాలకు కొత్త విద్యుత్ లైన్ల పునరుద్ధరణ కార్యక్రమం చేస్తు, విద్యుత్ తీసివేసి పట్టణాన్ని అంధకారంలో చేశారని,ఇది విడ్డూరంగా ఉంది, అని పట్టణ ప్రజలు ముక్తకంఠంతో ఖండిస్తున్నారు.

సాంకేతిక నైపుణ్యల మెరుగుదలతోనే పరిపూర్ణ ఇంజనీర్లు

ఎల్ఐటీ ప్రాజెక్టు మేనేజింగ్ డైరెక్టర్ వైఎస్ఎస్‌కెకె.చక్రవర్తి

నవతెలంగాణ-హసన్‌పర్తి

ఇంజనీరింగ్ విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాల మెరుగుదలతోనే పరిపూర్ణ ఇంజనీర్లుగా తయారవుతారని ఎల్ఐటీ మైండ్ ట్రీ ప్రోగ్రాం ప్రాజెక్టు మేనేజింగ్ డైరెక్టర్ వైఎస్ఎస్‌కెకె.చక్రవర్తి అన్నారు. మండలంలోని ఎర్రగట్టుగుట్ట కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్ విద్యార్థుల కోసం ఇంటరాక్టీవ్ సెషన్లతో రెండు సెమినార్లను ప్రిన్సిపాల్ డాక్టర్ కె.అశోక్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని ఎ ల్ఐటీ మైండ్ ట్రీ ప్రోగ్రాం ప్రాజెక్టు మేనేజింగ్ డైరెక్టర్ వైఎస్ఎస్ఎస్‌కెకె.చక్రవర్తి, హైదరాబాద్ హెచ్ఆర్ టాలెంట్, అక్విజిషన్ టీమ్ ఎం.కిరణ్‌కుమార్ సంయుక్తంగా అందించిన గోల్ సెట్టింగ్, కెరీర్ ప్లానింగ్ అనే మొదటి సెమినార్, రెండవ ఇంటరాక్టివ్ సెషన్ "లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్" వరంగల్ ప్రముఖ సైకాలజిస్ట్ బరుపాటి గోపి ముఖ్య ప్రసంగీకులు పాల్గొని విద్యార్థులకు సైకాలజీ డెవలప్‌మెంట్ విధానాల గురించి వివరించారు. కిట్స్ కళాశాల యాజమాన్యం, ఫార్మర్ రాజ్య సభ ఎంపీ, కిట్స్ వరంగల్ చైర్మన్ కెప్టెన్ వి.లక్ష్మీకాంతరావు, కోశాధికారి పి.నారాయణరెడ్డి, అదనపు కార్యదర్శి, హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్‌లు అధ్యాపక సిబ్బందిని అభినందించారు. అనంతరం ముఖ్య అతిథులు తమ ప్రసంగంలో విద్యార్థులకు పలు సందేశాలను నివృత్తి చేశారు. ఈసందర్భంగా ప్రముఖ సైకాలజిస్ట్ బరుపటి గోపీ మాట్లాడుతూ మార్పు నిర్వహణ, వ్యక్తుల మధ్య నైపుణ్యాలు, అడాప్టబిలిటీ, ఫ్లెక్సిబిలిటీ, సంఘర్షణ నిర్వహణ, వైవిధ్య నిర్వహణ, మూడ్ మేనేజ్‌మెంట్, ఆకాంక్ష నిర్వహణ, ఒత్తిడి నిర్వహణ, మాత పదాల అంగీకారం వంటి అంశాలను హైలైట్ చేశారు. ఈ కార్యక్రమంలో డీన్ అకడమిక్ అఫైర్స్ ప్రొఫెసర్ వి.రాజగోపాల్, డీన్ వై.పురందర్, మేనేజర్ కార్పోరేట్ రిలేషన్స్ ఇ.కిరణ్‌కుమార్, వివిధ విభాగాల విభాగాధిపతులు డాక్టర్ డి.ప్రభాకరాచారి, డాక్టర్ కె.శివశంకర్, ఎస్ఐపీ కన్వీనర్లు డాక్టర్ పి.ప్రభాకర్‌రావు, డాక్టర్ ఆర్.శ్రీకాంత్, ఇంటర్న్‌షిప్‌లు, ఎంఓయూల ఇన్‌ఛార్జ్ సెల్ ప్రొఫెసర్ వి.రామయ్య, ఐక్యూఏసి చైర్మన్, ప్రొఫెసర్ సి.వెంకటేష్, పరీక్షల నియంత్రణాధికారి, ప్రొఫెసర్ పి.కామాక్షి, డాక్టర్ చంద్రభాయి, డాక్టర్ కె.రాజేంద్రప్రసాద్‌తో పాటు 858 మంది విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజ్వల్ సంస్థ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన

నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని సీకే తండాలో డబ్ల్యు డబ్ల్యు ఎఫ్ ఇండియా ప్రజ్వల్ సంస్థ వారి సహకారంతో బుధవారం రైతులకు వర్షాకాలం సీజన్లో వచ్చు పత్తి పంట పై చీడ పీడపురుగులపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పత్తి పంటలో వచ్చే పురుగులపై రైతులకు సూచనలు చేశారు. బార్డర్ క్రాఫ్ట్ ఇంటర్ క్రాఫ్ట్ వల్ల ఉపయోగాలు ఆదేవిధంగా పురుగు మందులు పిచికారి చేసే రైతులు జాగ్రత్తగా పర్యావరణంకు హాని కలగకుండా గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నపిల్లలు పురుగుమందులు పిచ్చిగారి చేసే ప్రాంతాలకు వెళ్ళకుండ జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. అలాగే పురుగుమందు డబ్బాలను కవర్లను జాగ్రత్తగా నాశనం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాగంగా 40 మంది రైతులతో నిషేధించిన పురుగుమందు మోనోక్రోటోపాస్ వాడొద్దని గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పి యు మేనేజర్ వర్షిణి,శ్రీధర్,సిబ్బంది స్మైలాబ్ బాబు, భద్రు నాయక్, వేణు, రాజు, మమత తదితరులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ రాష్ట్ర కార్యదర్శిగా శ్రీనివాస్



నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని గుంటూరుపల్లి ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎంగా విధులు నిర్వర్తిస్తున్న కొయ్యడి శ్రీనివాస్ ను రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి పింగిలి శ్రీపాల్ రెడ్డి, బీరెల్లి కమలాకర్‌రావులు బుధవారం నియమించారు. ఈ సందర్భంగా కొయ్యడి శ్రీనివాస్‌ను వరంగల్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఈదునూరి రవీందర్‌రెడ్డి, సామల పట్టాభి, పర్వతగిరి మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు భూక్య రాములు, వుగ్గె రమేష్, పొనుగోటి అశోక్‌రావు, వెంకట రామరాజు, వల్లాజి నరసింహస్వామి, కుమారస్వామి, నాగేశ్వరరావు తదితరులు అభినందించారు.

కుట్టు మిషన్ శిక్షణతో మహిళలకు ఉపాధి

నవతెలంగాణ-నడికూడ

మండలంలోని కౌకొండకు చెందిన మహిళలకు కెఎన్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో నెల రోజుల పాటు భోజన వసతి కలిపించి ఉచితంగా కుట్టు మిషన్ శిక్షణ నేర్పించారు. బుధవారం కుట్టు మిషన్ శిక్షణముగింపు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వారిని ప్రోత్సహించి ఇంతమంచి చక్కటి అవకాశాన్ని కలిపించినందుకు గాను శిక్షణ తీసుకున్న మహిళలు సర్పంచ్ మేకల రమేష్, ఎంపిటిసి మేకల సతీష్ లకు శాలువాలు కప్పిసన్మానించారు. ఈ సందర్భంగా మహిళలు కేఎన్ఆర్ ట్రస్ట్ వారికి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

ఎమ్మెల్యేను కలిసిన బీఆర్ఎస్ అధ్యక్షులు

నవతెలంగాణ-మట్టెవాడ

బీఆర్ఎస్ తరపున అసెంబ్లీ బరిలో దిగే ఎమ్మెల్యేల జాబితాలో వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ రెండవసారి సిట్టింగ్ ఎమ్మెల్యేగ అవకాశం దక్కించుకోవడంతో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ కు అన్ని వర్గాల నుండి శుభాకాంక్షలు వెల్లువల వస్తున్నాయి. తూర్పు నియోజకవర్గంలోని బీఆర్ఎస్ పార్టీకి చెందిన డివిజన్ అధ్యక్షులు బుధవారం శివనగర్ లోని ఎమ్మెల్యే నివాసం లో ఎమ్మెల్యే నన్నపూనేని నరేందర్‌ని కలుసుకొని శాలువా కప్పి గజమాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అన్ని డివిజన్లలలో కార్యకర్తలను సమన్వయ పరుచుకుంటూ వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో నన్నపూనేని నరేందర్ నీ భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని ఈ సందర్భంగా డివిజన్ల అధ్యక్షులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తూర్పునియోజకవర్గంలోని వివిధ డివిజన్ల అధ్యక్షులు బిఆంఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఆనందోత్సవాల్లో సిద్ధార్థ విద్యార్థులు

నవతెలంగాణ-చెన్నారావుపేట

మండల కేంద్రంలోని సిద్ధార్థ గురుకుల విద్యాలయంలో చంద్రయన్ త్రీ సక్సెస్‌ను విద్యార్థులు వీక్షించారు. చంద్రయాన్ 3 సక్సెస్ లో ప్రాజెక్టును విజయవంతం చేసిన సైంటిస్టులకు అభినందనలు తెలిపారు. అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆనందోత్సవాల్లో పాల్గొన్నారు.

అరూరి గెలుపు ఖాయం



నవతెలంగాణ-పర్వతగిరి

రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే అరూరి రమేష్ మళ్లీ హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమని మండలం లోని గోరుగుట్ట తండా సర్పంచ్ బానోతు వెంకన్న నాయక్ ధీమా వ్యక్తంచేశారు. హనుమకొండ లోని ఎమ్మెల్యే నివాసంలో బుధవారం మండల బిఆర్ఎస్ నాయకులతో కలిసి ఎమ్మెల్యే రమేష్ ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టి.సోమారం మాజీ ఎంపిటిసి మహ్మద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం

నవతెలంగాణ-శాయంపేట

సీఎం కేసిఆర్ అన్ని వర్గాల ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తాయని సంక్షేమ పథకాల సర్వే మండల ఇంచార్జీ కొమ్ముల భాస్కర్ అన్నారు. మండలంలోని మైలారం, పెద్దకోడెపాక గ్రామాల్లో బుధవారం సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు అబ్బు ప్రకాశ్‌రెడ్డి, మైలారం సర్పంచ్ అరికిల్ల ప్రసాద్, ఎంపీటీసీ గడిపె విజయ విజయ్‌కుమార్‌లతో కలిసి ఆయా గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి సర్వేలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సునీత సాంబరెడ్డి, పెద్దకోడెపాక గ్రామ శాఖ అధ్యక్షులు కోగిల కిరణ్, యువజన నాయకులు కోగిల అర్జున్, రమేష్, సాయి పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల ముందస్తు అరెస్ట్

నవతెలంగాణ-నెక్కొండ

తెలంగాణలో బీజేపీ రాష్ట్ర కమిటీ యువమోర్చా పిలుపుమేరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడి సందర్భంగా మండలంలో బిజెపి నాయకులను ముందస్తుగా బుధవారం అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు రాంగోపాల్ గౌడ్, మండల ఉపాధ్యక్షులు దామరచర్ల రామారావు , రంగారావు, నాయిని అశోక్, సుబ్బారావు, ఎండి. యాకూబ్ లను అరెస్టయిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా రాంగోపాల్ మాట్లాడుతూ ప్రజలకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణం చేపట్టకపోవడంపై ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడికిపిలుపునివ్వడంతో పోలీసుల అరెస్టు చేసినట్లు చెప్పారు.

చేతివృత్తులకు అండగా బీఆర్ఎస్ : పెద్ది


నవతెలంగాణ-చెన్నారావుపేట

చేతివత్తుల వారికి తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు.బుధవారం మండల పరిధిలోని అమీనాబాద్, అడ్డ బాట తండా, గొల్లభామ తండా, గ్రామాలకు చెందిన 110 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ నుండినాయకులు, కార్యకర్తలు బి ఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు. అనంతరం సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ నియమ నిబంధనలకు కట్టుబడి విధేయతతో నమ్మకంతో పార్టీకి సేవ చేయాలన్నారు. టిఆర్ఎస్ ను నమ్మి పార్టీలో చేరిన వారికి కంటికి రెప్పలా కాపాడుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కంది కష్ణారెడ్డి, జిల్లా కో ఆప్షన్ సభ్యుడు ఎండి రఫీ,బుర్రి తిరుపతి, బల్నే వెంకన్న, కష్ణ చైతన్య రెడ్డి, ఎంపీటీసీలు, మాజీ జెడ్పిటిసి, కో ఆప్షన్ సభ్యులు, పలు గ్రామాల సర్పంచులు, క్లస్టర్ బాధ్యులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



చంద్రుడిపై మన అడుగు అద్భుత విజయం

మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



నవతెలంగాణ-వరంగల్

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) చేపట్టిన మూన్ మిషన్ చంద్రయాన్-3 విజయవంతమవడం చరిత్రలో అత్యంత అద్భుత విషయమని రాష్ట్ర పంచాయతీరాజ్ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. బుధవారం సాయంత్రం 6.04 గంటలకు ల్యాండర్ విక్రమ్ చంద్రుడి దక్షిణ ధృవంపై సాఫ్ట్‌ల్యాండ్ అయ్యింది. దీంతో ఈ ఘనత సాధించిన తొలి దేశంగా భారత్ నిలిచింది. చంద్రుడి పై మన తొలి అడుగుపడింది. ఇది మన పయనానికి దారి తీస్తుంది. భవిష్యత్తులో మరిన్ని విజయాలకు అంకురార్పణ జరిగిందన్నారు. ఇది భారత జాతి గర్వించదగ్గ విషయమని ఇస్రో శాస్త్రవేత్తలకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు.

పట్టణాభివృద్ధికి నిధులు మంజూరు : ఎమ్మెల్యే పెద్ది



నవతెలంగాణ-నర్సంపేట

నర్సంపేట పట్టణాభివృద్ధికై రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన ఎమ్మెల్యే మాట్లాడుతూ మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ నర్సంపేట పర్యటనకు వచ్చిన క్రమంలో విజ్ఞప్తి మేరకు పట్టణంలో మౌళిక సదుపాయాలను మరింతగా మెరుగుపరచడానికి టీయుఎఫ్ఐడీసీ కింది రూ. 20 కోట్ల నిధులను మంజూరుకు అంగీకరించారని గుర్తు చేశారు. జీవో 630 ద్వారా ఇట్టి నిధులను మంజూరు చేసినట్లు ఈ ఉత్తర్వుల్లో పేర్కొన్నట్లు చెప్పారు. నర్సంపేటను ఆదర్శవంతంగా అభివృద్ధి చేయడానికి దోహదపడతాయన్నారు. వేగవంతంగా సాంకేతిక అనుమతి తీసుకొని పనులను చేపట్టాలని అధికారులకు, పాలక వర్గానికి సూచించారు. పట్టణాభివృద్ధికి ఎమ్మెల్యే అధిక నిధులు మంజూరు చేయించి నందుకు మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజనీకిషన్, కౌన్సిలర్‌లు కృతజ్ఞతలు తెలిపారు.

ఎమ్మెల్యే ఆరూరికి గజమాలతో సత్కారం



నవతెలంగాణ-కాశిబుగ్గ

ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటించిన జాబితాలో వర్ధన్నపేట నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ అభ్యర్థిగా ఆరూరి రమేష్‌కు మూడవసారి అవకాశం దక్కడం పట్ల గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం 14వ డివిజన్ అధ్యక్షుడు ముడుసు నరసింహ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ను తన నివాసంలో కలిసి గజమాలతో ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు. రాబోయే ఎన్నికలలో వర్ధన్నపేట నుండి ఆరూరి రమేష్ ను మరోసారి భారీ మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. 14వ డివిజన్‌కు చెందిన గణిపాక శివ ఆధ్వర్యంలో పలువురు యువకులు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే ఆరూరి రమేష్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో 14వ డివిజన్ కార్పొరేటర్ తూర్పాటి సులోచనసారయ్య, డివిజన్‌మహిళా అధ్యక్షురాలు మాధవి సీనియర్ నాయకులు గంద్రతి భాస్కర్, కేతిరి రాజశేఖర్, సుభాష్, మల్లయ్య రాజేందర్, కళ్యాణ్, అజాం, అఫ్జల్, రాజాపోషాలు, స్టాలిన్, సుదర్శన్, నగేష్, చోటు, యాదగిరి, గోవిందు, సతీష్, ఎలియా, శంకర్, సలీం, శ్రీను, అజయ్, రాజు, హరిబాబు, మహేష్, గోపాల్, బాబు, విజయ, సమ్మక్క, మరియా, కోమల తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే దొంతి గ్రామాల సందర్శన

నవతెలంగాణ-చెన్నారావుపేట

ఇటీవల మండల కేంద్రంలో మృతి చెందిన జట్టబోయిన పైడి కుటుంబాన్ని బుధవారం మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పరామర్శించారు. ఎల్లాయిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్‌నాయకుడు భాషబోయిన మహేష్-లావణ్య దంపతులకు కుమార్తె చిన్నారి స్నేహిత సారీ ఫంక్షన్ వేడుకలకు మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరైచిన్నారిని ఆశీర్వదించారు. ఆయన వెంట నాయకులు కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్, మొగిలి వెంకట్ రెడ్డి, మంద యాకయ్యగౌడ్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, నన్నెబోయిన రమేష్ యాదవ్,మంచాలసదయ్య, సర్పంచ్ సిద్దేన రమేష్, భూక్య భాస్కర్,భూక్య మోహన్‌నాయక్, బండి హరీష్, రూపిక శ్రావణ్ కుమార్, సురేష్, నర్సు నాయక్, చిప్ప ఈశ్వర్,భాష బోయిన బిక్షపతి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శ్యామల చెరువు కబ్జాపై జడ్సన్ ఆరోపణలు అవాస్తవం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

గ్రేటర్ వరంగల్ బల్దియా పరిధిలోని 55 వ డివిజన్‌లోని సర్వే నంబర్ 642 లో గల శ్యామల చెరువు 67.20 ఎకరాలు ఎఫ్‌టిఎల్ పరిధిలోని చెరువు భూమి కబ్జాకు గురైందని కాంగ్రెస్ నాయకులు బక్క జడ్సన్ ఇటీవల ఎమ్మెల్యే ఆరూరిపై చేసిన ఆరోపణలు నిరాధారమని,అవాస్తమని వాటిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు శ్యామల చెరువుకట్ట మీద ఉన్న శివయ్య మీద ప్రమాణం చేస్తూ శ్యామల చెరువులో ఎలాంటి అక్రమాలు జరుగలేదని దమ్ముంటే బక్క జడ్సన్ ఎన్నికల్లో పోటీ చేయాలని 57వ డివిజన్ మాజీ కార్పొరేటర్ జక్కుల వెంకటేశ్వర్లు బుధవారం మీడియాకు ముందు సవాల్ విసిరారు.అనంతరం 55 వ డివిజన్ బారాస అధ్యక్షుడు అటికం రవీందర్ గౌడ్ మాట్లాడుతూ బీజేపీ నాయకులు బూర సురేందర్ గౌడ్ 33ఫీట్లు కలిగిన నాలాను కబ్జాచేసి అక్రమంగా 5 అంతస్థుల భవనం నిర్మించారని ఆరోపించారు. అనంతరం దళిత భూముల బాధితులు సంఘాల రాజమౌళి మాట్లాడుతూ తమ కుటుంబ అవసరాల కోసం పెళ్లిళ్ల కోసం ఎఫ్టీఎల్ పరిధిలోని తమ భూములను అమ్ముకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు చింతల లక్ష్మణ్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలి

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట-ఆత్మకూరు గ్రామాల మధ్య రోడ్డు విస్తరణ పనులలో ఇండ్లు కోల్పోయిన నిర్వాసితులకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరీ చేసి ఆదుకోవాలని బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నరహరిశెట్టి రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని అర్హులకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. సంక్షేమ పథకాలను నిరుపేదలకు, అర్హులకు అందజేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-నెక్కొండ రూరల్

నర్సంపేట శాసనసభ్యుడు పెద్ది సుదర్శన్ రెడ్డి చేతుల మీదగా చంద్రుగొండ గ్రామానికి, సంబంధించి కాంగ్రెస్ కార్యకర్తలు సుమారు 30 కుటుంబాల వరకు నెక్కొండ బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సంఘని సూరన్న ఆధ్వర్యంలో బిఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జాటోత్ రమేష్ నాయక్ , జెడ్పిటిసి సరోజన, హరికిషన్ నాయక్, బిఆర్ఎస్ మండల కార్యకర్తలు పాల్గొన్నారు.

గడప గడపకు ఎమ్మెల్యే అరూరి...

లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి కళ్యాణలక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-వర్ధన్నపేట

దేశంలో పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు అండగా నిలుస్తున్న ఏకైక ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వమని వర్ధన్నపేట ఎమ్మెల్యే శ్రీ అరూరి రమేష్ అన్నారు. బుధవారం వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని పలు తండాలు, కాలనీలకు చెందిన 21మంది కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్దిదారులకు రూ.21,02,436లు, ఐదుగురు ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్దిదారులకు రూ.2లక్ష 93వేల రూపాయల విలువగల చెక్కులను ఎమ్మెల్యే అరూరి రమేష్ లబ్దిదారుల ఇంటింటికి వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఈ పథకం పేద ప్రజలకు ఎంతో ఆసరాగా నిలుస్తుందన్నారు. పేదల సంక్షేమానికి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సహాయంతో ఎంతో మంది పేదకుటుంబాలకు పెళ్లి భారం తగ్గిందని తెలిపారు. ఆడపిల్లల తల్లిదండ్రులు ఆర్థికంగా ఇబ్బందిపడవద్దు అనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను ప్రవేశపెట్టారని అన్నారు. ఆరోగ్యశ్రీలో వర్తించని వ్యాధులకు సీఎంఆర్ఎఫ్ ద్వారా వైద్యచికిత్సకు తగిన ఆర్థికసాయం బాధితులకు అందిస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రెడ్లవాడలో బీఆర్ఎస్‌లోకి చేరికలు

నవతెలంగాణ-నెక్కొండ

మండలంలోని రెడ్లవాడ గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సమక్షంలో బుధవారం బిఆర్ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పెద్ది పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వల్లెపు సుధాకర్, వల్లెపు మహేష్, వల్లెపు దేవేందర్, వల్లెపు కర్ణకర్లోపాటు పలువురు బిఆర్ఎస్‌లో చేరిన వారిలోఉన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ జలగం సంపత్‌రావు, సర్పంచ్ రావుల శ్రీలత ప్రసాద్, బిఆర్ఎస్ మండల నాయకులు ఆవుల శ్రీనివాస్, ఉప సర్పంచ్ వీర భద్రయ్య, గ్రామపార్టీ అధ్యక్షుడు గడుదాసు వేణుగోపాల్, ఆర్ఎస్ఎస్ కన్వీనర్ జ యరాం, ఉపాధ్యక్షుడు రావుల వెంకన్న, వెంకట నారా యణ, గడుదాసు శ్రీనివాస్, గద్దర్, భాస్కర్, శ్రీపాల్ పాల్గొన్నారు.

నాన్ లేఅవుట్ వెంచర్ చేసేవారిపై కఠిన చర్యలు

కుడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్‌రాజ్ యాదవ్



నవతెలంగాణ-హనుమకొండ

నాన్ లేఅవుట్ వెంచర్లు చేసేవారిపై కఠిన తప్పవని కుడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్ రాజ్‌యాదవ్ అన్నారు. వరంగల్ జిల్లా ఐనవోలు మండలం పంథిని, పున్నెలు గ్రామాల పరిధిలో అక్రమ వెంచర్ల ఏర్పాటు విషయం చైర్మన్ దృష్టికి రాగా ఆయన బుధవారం కుడా అధికారులను ఆదేశించారు. పంథిని గ్రామంలోని సర్వే నంబర్ 26లో లోకేష్, సాగర్ రెడ్డి అనే వ్యక్తులు దాదాపు 6ఎకరాల్లో ఏర్పాటు చేసిన అక్రమ వెంచర్‌లో ఏర్పాటు చేసిన హద్దు రాళ్లను కుడా సిబ్బంది తొలగించారు. ప్రహారీ కూల్చివేశారు. సదరు వ్యక్తులకు నోటీసులను సైతం అందజేశారు. అలాగే పున్నెలు సర్వే నంబర్ 81లో రెండు ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన వెంచర్‌తో పాటు అదే గ్రామ పరిధిలోని 583 సర్వే నంబర్ 20 గుంటలు విస్తీర్ణంలో ఉన్న మరో నాన్‌లేఅవుట్ వెంచర్ కుడా అధికారులు చర్యలు చేపట్టారు. భూ యజమానులకు నోటీసులు అందజేశారు. ఎవరు నాన్ లేఅవుట్ వెంచర్లు చేసిన ఉపేక్షించబోమని, కఠినచర్యలు చేపడతామని కుడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్ హెచ్చరించారు.

ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా వెంచర్ ఏర్పాటు చేసిన కుడా అధికారులకు సమాచారం అందించాలని కోరారు. అంతే కాకుండా నాన్ లేఅవుట్ ప్లాట్లను కొనుగోలు చేసి వినియోగదారులు ఇబ్బందులు పడద్దని సలహా ఇచ్చారు. గృహనిర్మాణ అనుమతులు, మౌలిక వసతుల లేమీతో ఇబ్బందిపడుతున్నారని వివరించారు. భూ యజమానులు ఎవరైనా వెంచర్ ఏర్పాటు చేయదలిస్తే కుడా ఆధ్వర్యంలో పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్‌షిప్ పద్ధతిలో వెంచర్లను ఏర్పాటు చేస్తున్నామని ,ఇటీవలే ఉనికిచర్లలో సైతం కుడా లేఅవుట్ వేంచర్ ఏర్పాటు చేసి అమ్మకాలు జరిపిన విషయాన్ని గుర్తు చేశారు. కావున వినియోగదారులెవరూ నాన్ లేఅవుట్ వెంచర్లలో ప్లాట్లను కొనుగోలు చేయరాదని విజ్ఞప్తి చేశారు.

నగరానికి నేపాల్, బంగ్లాదేశ్,మాల్దీవ్‌ల ప్రతినిధులు

నవతెలంగాణ-వరంగల్

నేపాల్,బంగ్లాదేశ్, మాల్దీవ్స్ దేశానికి చెందిన ప్రతినిధుల బృందం బుధవారం నగరంలో క్షేత్రస్థాయిలో పర్యటించి నగరంలో అవలంబిస్తున్న అధునా తన శానిటేషన్ స్థితిగతులను అధ్యయనం చేశారు. నేపాల్,బంగ్లాదేశ్, మాల్దీవ్స్, జ మ్మూ కాశ్మీర్‌కు చెందిన 20మంది ప్రతినిధులు, అధికారులతో కూడిన బృందం శానిటేషన్‌లో బల్దియా వినూత్నంగా అమలు చేస్తున్న పద్ధతుల అధ్యయన నిమి త్తం వడ్డేపల్లిలో గల పబ్లిక్ టాయిలెట్, అమ్మవారిపేటలోని రెండు ఎఫ్ఎస్‌టీపీలు, ఎంజీఎం ఆసుపత్రిలో నిర్వహించబడుతున్న ఎస్‌టిపిను, వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌లో గల మహిళా టాయిలెట్‌లను పరిశీలించారు. స్లడ్జింగ్, డీ స్లడ్జింగ్ విధానాలను, వ్యక్తిగత మరుగుదొడ్లను పరిశీలించి వీటి నిర్మాణం తీరు ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కుడా సమావేశ మందిరంలో నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి,కమిషనర్ షేక్‌రిజ్వాన్‌బాషాలను ఆయాదేశాల ప్రతినిధుల బృందం కలిసింది.ఈ సందర్భంగా నేపాల్,బంగ్లాదేశ్, మాల్దీవ్స్ బందానికి మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ రిజ్వాన్‌తో కలసి జ్ఞాపికను అందజేశారు.

అనంతరం మేయర్ గుండు సుధారాణి వరంగల్ మహ నగరంలో అమలు చేస్తున్న అధునాతన శానిటేషన్ పద్ధ తులను గురించి వివరిస్తూ నగరంలో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ లేదని,పూర్తిగా ఆన్-సైట్ పారి శుధ్యంపై ఆధారపడడం జ రిగిందని, నగర వ్యాప్తంగా సమర్థంగా పారిశుధ్య నిర్వహణకు కట్టుబడి ఉన్నామని వరంగల్ చారిత్రక నగరం, ఒకప్పుడు కాకతీయ రాజ్యానికి రాజధాని సెప్టెంబర్ 2022లో యునైటెడ్ నేషన్స్ ఎడ్యుకేషనల్, సైంటిఫిక్ అండ్ కల్చరల్ ఆర్గనైజేషన్ (యునెస్కో) గ్లోబల్ నెట్‌వర్క్ ఆఫ్ లెర్నింగ్ సిటీస్‌లో చేరిందని, అన్నారు.కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 3-10లక్షల జనాభాలోపు అత్యంతవేగంగా కదిలే నగరంగా వరంగల్ 3వస్థానం దక్కిందని, నగరాన్ని క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ 'బహిరంగ మలవిసర్జన రహితం'గా ప్రకటించి డిసెంబర్ 2017లో భారతదేశం జనవరి 2019లో ఓడీఎఫ్ తిరిగి ధృవీకరించ బడిందని.స్వచ్ఛ్ సర్వేక్షణ్ 2022 ర్యాంకింగ్ లో భారత దేశంలో వరంగల్ 62వ ర్యాంక్, తెలంగాణ రాష్ట్రంలో 2వ స్థానంలో నిలిచిందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మానసపుత్రిక కార్యక్రమం ఐన హరితహారం కొరకు బల్దియా బడ్జెట్ నుండి 10శాతం నిధులు ప్రత్యేకంగా కేటాయించి మహా నగరాన్ని హరితవనంగా తీర్చిదిద్దడం జరుగుతు న్నది.జనరల్ ఫండ్ కు అదనంగా రాష్ట్ర ముఖ్య మంత్రి కేసీఆర్, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ లు ప్రత్యేకంగా ప్రతీనెలా పట్టణ ప్రగతి ద్వారా నిధులు, సీఎంహామీ తదితర పథకాల నిధులతో కేటాయించడం వల్ల నగరంలో అభివృద్ధి చేపడుతున్నట్లు తెలిపారు. గ్రేటర్ వరంగల్ లో ఇంటిగ్రే టెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేసి ఇ-గవర్నెన్స్, ట్రాఫిక్ కంట్రోల్ సిస్టమ్, సీసీటీవీ సర్వైలెన్సు సిస్టమ్, సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంటు, పెలికాన్ సిగ్నల్‌సిస్టమ్, వేరియబుల్ మెస్సేజింగ్ సిస్టమ్, పబ్లిక్ అనౌన్సెమెంటు సిస్టమ్, ఎన్విరాన్మెంటల్ సెన్సార్ సిస్టమ్, మొదగునవి ఒకే చోట నుండి పర్యవేక్షించనున్నట్లు తెలిపారు. నగరానికి జాతీయ, అంతర్జాతీయ సందర్శకులు, బాంగ్లాదేశ్, నేపాల్ దేశాల నుండి ఇప్పటికే 6 మేయర్, అధికారుల బందాలు వరంగల్‌ను సందర్శించడం జరిగిందని అన్నారు. అనేక కార్యక్రమాలు నగరంలో ప్రయోగాత్మకంగా ప్రారంభించబడి రాష్ట్ర, జాతీయ స్థాయికి స్కేల్ చేయబడ్డాయని అన్నారు. నగరం పట్టణప్రగతి ప్రజావేదిక (సిటిజన్ ఎంగేజ్‌మెంట్ ప్లాట్‌ఫాం)ను స్థాపించి, డి-స్లడ్జింగ్ ప్రచారాలు అమలులో ఈ సమూహం కీలక పాత్ర పోషిస్తుందని, నగరం లో ఆదర్శ కాలనీలో షెడ్యూల్డ్ డెస్లడ్జింగ్ ప్రారంభించబడిందన్నారు. కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా జిడబ్ల్యూఎంసీ పరిధిలోని 66 వార్డ్‌లలో నిర్వ హించిన బడుతున్న శానిటేషన్, బయో మైనింగ్, వాహనాలకు జీపీ ఎస్, ఉద్యోగులకు బయో మెట్రిక్ హాజరు, ఎఫెస్టిపి, ఎస్టీపి, ఆదాయ వ్యయాలు గురించి వివరించారు.అంతకుముందు బల్దియా లో అమలు చేస్తున్న అధునాతన శాని టేషన్ పద్ధతులు, అభివద్ధి పై రూపొందించిన డాక్యు మెంటరీని ఈ సందర్భంగా ప్రదర్శించా రు.



ఈ కార్యక్రమంలో సీఎంహెచ్ ఓ డాక్టర్ రాజేష్, ఆస్కి ప్రతినిధులు రాజ్ మోహన్, అవినాష్, ఓం ప్రకాష్‌తోపాటు నేపాల్, బంగ్లాదేశ్, మాల్దీవ్స్ ప్రతినిధులు ఫరియా తస్నిమ్, తజ్రినా హబీబ్ అనన్య, తదితరులు పాల్గొన్నారు.

తీరుమారని అధికారులపై ఎంపీపీ ఆగ్రహం



నవతెలంగాణ-నడికూడ

మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం ఎంపీపీ మచ్చా అనసూర్య అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మండలంలోని జెడ్పీటీసీ, ఎంపీటీసీలు సభ్యులు, సర్పంచులు కో-ఆప్షన్ మెంబర్లు మండలంలోని అన్ని శాఖల అధికారులు సమావేశానికి హాజరుకావాలని ముందస్తు సమాచారం అందించిన కొంతమంది అధికారులు గై హాజరు కావడంపై ఎంపీపీ మండిపడ్డారు. ఇందులో గైహాజరైన శాఖలు ఎక్సైజ్ శాఖ, మత్స్యశాఖ, రోడ్లు, భవనాల శాఖ, జిల్లా గ్రామీణ అభివద్ధి శాఖ. ఇలా అధికా రులు రాకపోతే ఆయాశాఖలకు సంబంధించిన సమస్యలపై ఎవరు సమాధానం చెప్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత సర్వసభ్య సమావేశంలో కూడా పలుమార్లు హెచ్చరించిన సమావేశానికి రాకపోవడం నిర్లక్ష్యానికి నిదర్శనమని వారిపై చర్యల నిమిత్తం ఉన్నతాధికారులకు నివేదిక తయారుచేసి పంపించడం జరుగుతుందని తెలిపారు. వచ్చిన వారి శాఖలకు సంబంధించిన పూర్తి నివేదికలను వివరించారు. అనంతరం గ్రామాలలోని సమస్యలపై మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కోడపాక సుమలత కరుణాకర్, వైస్ ఎంపీపీ చంద కుమారస్వామి, ఎంపీడీవో రాజేంద్రప్రసాద్, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పోడు సాగు దారులందరికి పట్టాలు ఇవ్వాలి : ఏఐకేఎంఎస్

నవతెలంగాణ-కాశిబుగ్గ

అటవీ భూమి గత 40సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్నా ఆదివాసులందరికీ పట్టాలు ఇవ్వాలని అఖిలభారత రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాస్కర్ డిమాండ్ చేశారు. బుధవారం ఎల్బీనగర్ లోని ఐఎఫ్టియు కార్యాల యంలో మామిడాల బిక్షపతి అధ్యక్షతన జరిగిన ఏఐకేఎంఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి భాస్కర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా ఇటీవల మరణించిన రామచంద్రయ్య ప్రజా గాయకుడు గద్దర్ కు నివాళులు అర్పించారు. అనంతరం భాస్కర్ మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసులందరికీ పట్టాలిస్తానని ప్రకటించి దరఖాస్తు చేసుకున్న వారిలో సగం మందికి మాత్రమే ఇచ్చిందని పోడు భూములు రక్షించుకొనుటకు ఆదివాసులు చేసినటువంటి పోరాటంలో రాష్ట్ర ప్రభుత్వం అనేకమంది పై అక్రమ కేసులు బనాయించిందని వాటిని వెనక్కి తీసుకోవాలన్నారు. సమావేశంలో రాష్ట్ర నాయకులు గౌని ఐలయ్య, హుమ్లా, సత్యనారాయణ, మొగిలి ప్రతాపరెడ్డి, గిరి, రాచర్ల బాలరాజు పాల్గొన్నారు.



మోకాళ్ల మీద నిలబడి ఏఎన్ఎంల నిరసన



నవతెలంగాణ-హనుమకొండ

కెసిఆర్ ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని రెండవ ఏఎన్ఎంలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వరంగల్ జిల్లాలోని 2వ ఏఎన్ఎంలు లు 8వ రోజు సమ్మెలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మోకాళ్ళమీద కాళ్లపై నిలబడి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర సివిల్ సప్లై హమాలీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గుంపెల్లి మునిశ్వర్, ఏఐటీయూసీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్‌లు మాట్లాడుతూ నోటిఫికేషన్ రద్దు చేయాలని, రెగ్యులర్ చేసేంతవరకు సమ్మెను విరమించే ప్రసక్తి లేదన్నారు, కరోనా సమయంలో మరణించిన ఏఎస్ఎం లకు కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షులు కందిక చెన్నకేశవులు, జిల్లా ఉపాధ్యక్షులు ఎండి.యాకోబు, విక్టోరియా, సుమలత ఏఎన్ఎం ల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు సుజాత, కార్యదర్శి రజిత, ఏఎన్ఎంలు శ్యామల, సులోచన, చంద్రకళ ,రజిత దేవయాని, అనిత ,సుజాత, సరిత ప్రసన్న రాధిక , సుభాషిని తదితరులు పాల్గొన్నారు.

విదేశాల్లో విద్యనభ్యసించే మైనార్టీలకు ఉపకార వేతనాలు

నవతెలంగాణ-సుబేదారి

మైనారిటీ అభ్యర్థులు విదేశాల్లో చదువుటకు స్కాలర్షిప్స్ కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి మేన శ్రీను తెలిపారు. తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వము రాష్ట్రంలోని అల్ప సంఖ్యాక వర్గాల వారు విదేశాలలో పై చదువుల నిమిత్తము సిఎం ఓవర్సీస్ స్కాలర్షిప్ పథకము ద్వారా పోస్టు గ్రాడ్యుయేట్, డాక్టరల్ స్టడీస్ కొరకు అమెరికా, ఆస్ట్రేలియా, లండన్, కెనడా, ఫ్రాన్స్, జర్మనీ, జపాన్, న్యూజిలాండ్ ,సింగపూర్ దేశాలలోచదువుటకు అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి ఆయన తెలిపారు. స్ప్రింగ్ సీజన్ 2023అడ్మిషన్ తీసుకున్న అర్హత కలిగిన అభ్యర్థులు **www.telanganaepass.cgg.gov.in** వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలి. ఆన్ లైన్ నందు సమర్పించిన దరఖాస్తు , జత పత్రాలు జిల్లా మైనారిటీల సంక్షేమ అధికారి, హనుమకొండ కార్యాలయములో సమర్పించవలెనని అన్నారు. విద్యార్థుల తల్లితండ్రుల వార్షిక ఆదాయము రూ.5లక్షలలోపు ఉండాలి,ఇట్టి పథకము క్రింద ఎంపిక చేయబడిన ప్రతి విద్యార్థికి స్కాలర్ షిప్, ఆర్థిక సహాయము ఇరవై లక్షలు రెండు విడుతలలో చెల్లించబడునని తెలిపారు. ఒక వైపు విమాన ప్రయాణ చార్జీలు అరవై వేలు మించకుండా చెల్లించబడునని తెలిపారు.

దరఖాస్తులు ఆన్‌లైన్ నందు 21 సెప్టెంబర్ 5 గంటల వరకు నమోదు చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకు హనుమకొండ కలెక్టరేట్ 2వ ఫ్లోర్‌లోని మైనారిటీ ఆఫీస్ లో సంప్రదించాలన్నారు.

ఎమ్మెల్యే పెద్దికి ఓటమి తప్పదు



నవతెలంగాణ-చెన్నారావుపేట

దళిత బంధు, బీసి కుల వృత్తుల ఎంపికలో నిజమైన లబ్దిదారులకు కాకుండా కమిషన్లకు కక్కుర్తి పడి అధికార పార్టీ నాయకులకు కేటాయిస్తున్న ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డికి వచ్చే ఎన్నికల్లో ఓటమి తప్పదని మండల సామాజిక కార్యకర్త తొగరు చెన్నారెడ్డి హెచ్చరించారు. బుధవారం మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు నిరసన దీక్ష చేపట్టారు. అనంతరం దళిత సంఘాల నాయకులు నిరసనకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా చెన్నారెడ్డి మాట్లాడుతూ, అధికార పార్టీ నాయకుల ప్రమేయంతో అనర్హులను ఎంపిక చేస్తున్నారని దీనితో నిజమైన లబ్దిదారులకు తీవ్ర అన్యాయం జరుగుతున్నదని, వాటిపై జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించాలని స్పందించే వరకు దీక్ష కొనసాగిస్తామని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ స్పందించి అక్రమాలకు తావు లేకుండా గ్రామసభల ద్వారా దళితబంధు, బీసీ కులవృత్తుల పథకం వాస్తవ లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ వారికే దక్కేలాగా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని లేని పక్షంలోఈ పోరాటం మరింత ఉధతం చేస్తామని హెచ్చరించారు. దళిత బంధు పథకాన్ని రూ.10లక్షలను ఐదుగురు పంచుకోవాలని లబ్దిదారులను ఎమ్మెల్యే బెదిరిస్తున్నారని చేతనైతే మరిన్ని యూనిట్ తీసుకొచ్చి దళితులందరికీ దళిత బంధు అందేలా చేయాలన్నారు. ఈ పంపకాల ద్వారా కమిషన్లు పొందాలనుకునే ఆలోచన ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మానుకోవాలని, పద్ధతి మార్చుకోకపోతే రాబోయే ఎలక్షన్లో ప్రజలు ఓట్లద్వారా తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. నిరసనలో కార్యక్రమంలో మంద శంకర్, సముద్రాల బిక్షపతి, వంగపండ్ల రాజు, నూనె స్వామి, రాధారపు వీరస్వామి, ఇండ్ల సునీల్, ఎండి ఆసిఫ్, ఎండి సుభాన్, ఆకుల పల్లి అజయ్, పిల్లల వీరన్న, యాట శరత్ తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి



నవతెలంగాణ-హనుమకొండ

రాష్ట్రంలోని విద్యారంగ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించా లని రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వానికి టికెట్ల పంపకాల మీద ఉన్న శ్రద్ధ విద్యారంగ సమస్య పరిష్కరించ డానికి సమయం దొరకడం లేదని ఎబివిపి రాష్ట్ర కార్య సమితి సభ్యులు కుంట హర్షవర్ధన్ అన్నారు. హనుమకొండ లోని ఏబీవీపీ ఆధ్వర్యంలో సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలోజిల్లా కన్వీనర్ అయిత నిఖిల్, వరంగల్ మహా నగర కార్యదర్శి ఆరేపల్లి సుజిత్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అరుణ్, నయీమ్‌నగర్ జోనల్ ఇన్చార్జ్ మనోజ్ హనుమకొండ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ సాకేత్, ఎబివిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ పేదలకు ఓ వరం : చల్లా

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

సీఎంఆర్ఎఫ్ పేద ప్రజలకు ఒక వరమని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. బుధవారం హన్మకొండలోని తన స్వగృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నియోజకవర్గంలోని 14 మంది వ్యాధి బాధితులకు రూ.7.72 లక్షల సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారన్నారు. సీఎం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు ఎన్నటికీ మరిచిపోలేరన్నారు. ప్రతిగ్రామం అభివృద్ధి బాటలో నడిచేందుకు తెలంగాణ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా ప్రజల మద్దతు సీఎం కేసీఆర్‌కు, బిఆర్ఎస్‌కు మాత్రమే వుంటుందన్నారు. వచ్చే ఎన్నికల్లో మూడోసారి బిఆర్ఎస్ అధికారంలోకి రావడం, పరకాలలో గులాబీ జెండా మరోసారి ఎగురవేయడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, లబ్దిదారులు పాల్గొన్నారు.

వృథానీటిని నిలువరించేందుకు రైతుల శ్రమదానం

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని గట్లకానిపర్తి గ్రామంలోని బంధం చెరువు ఇటీవల కురిసిన వర్షాలతో మత్తడి దెబ్బతిని నీరు వృథాగా పోతుండడంతో బుధవారం ఆయకట్టు రైతులు శ్రమదానం చేసి మరమ్మతు పనులు చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ రైతులు వలుగుల ప్రభాకర్, అనంతుల అశోక్, మోరే నాగరాజు, వెంకటేశ్వర్లు, నరేడ్ల అఖిల్, లక్కర్స్ కవిరాజులు మాట్లాడుతూ ప్రతి ఏడాది వరద తాకిడికి చెరువు మత్తడి పై లేయర్ పోతుండడంతో సాగునీరు వధాగా పోతున్నట్లు తెలిపారు. నీటిపారుదలశాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధుల దష్టికి తీసుకెళ్లిన పట్టించుకోక పోవడంతో తమ సొంత ఖర్చులతో మట్టి పోసి మరమ్మతు పనులను చేపట్టుకుంటున్నట్లు రైతులు తెలిపారు. చెరువులో సమృద్ధిగా నీరు ఉంటేనే వేసవి కాలంలో కూడా తూముల ద్వారా వేల ఎకరాల్లో వరి పంట సాగు చేసుకోవచ్చని రైతులకు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చెరువు మత్తడి మరమ్మతు చేసి ఆయకట్టు సాగుకు నీటిని కాపాడాలని రైతులు కోరారు.

యువతకు ఒకసారి అవకాశం ఇవ్వండి : డీఎస్‌పీ



నవతెలంగాణ-నడికూడ

ధర్మ సమాజ్ పార్టీ పరకాల ఎమ్మెల్యే అభ్యర్థి పూరెళ్ళ రమేష్ పాదయాత్ర మూడవరోజు విజయవంతంగా కొనసాగు తుంది. ఈనెల 21న ప్రారంభమైన పాదయాత్ర మూడవరోజు రాయపర్తిలో ఇంటింటి ప్రచారం చేశారు. పర్యటనలో భాగంగా పూరెల్ల రమేష్ మాట్లాడుతూ రాయపర్తి గ్రామంలో అనువంత అభివద్ధి లేదని బిఆర్ఎస్ ప్రభుత్వం పై మండిపడ్డారు. గ్రామంలో డబల్ బెడ్ రూమ్ లు, దళితబంధు, మూడెకరాల భూమి మాటలకే పరిమితమైంది, సరైన డ్రైనేజీ వ్యవస్థ లేక నిత్యం ప్రజలురోగాల సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారు. ఇప్పటివరకు గ్రామంలో అభివృద్ధి చేయకపోగా దళితులను బెదిరించి భయభ్రాంతులకు గురిచేసి దౌర్జన్యంగా అక్రమంగా వారి పట్టా భూములను లాక్కుని రైతు వేదికను నిర్మించారని ధర్మారెడ్డిపై ధ్వజమెత్తారు. ప్రజల పట్ల ప్రేమ లేని అగ్రకుల పార్టీల అభ్యర్థుల మదపుటేనుగులను రాబోవు ఎన్నికల్లో ఓడించి ప్రజల తరఫున బరిలో ఉన్న ధర్మ సమాజ్ పార్టీకి పరకాలలో పట్టంకట్టాలని కోరారు. అనంతరం పులిగిల్ల గ్రామానికి చేరుకుని ఇంటింటా ప్రచారం చేసి వరికోల్ గ్రామానికి చేరుకుంది. ఈరోజు మొదలైన పాదయాత్ర రాత్రి కి నార్లపూర్ గ్రామానికి చేరుకుంటుందనీ తెలిపారు. కార్యక్రమంలో డీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి రాజు పూలమాల, జిల్లా నాయకులు మేకల యుగేందర్, గోల్కొండ రాజేష్, నియోజకవర్గ నాయకులు కె. ప్రతాప్, తిరుపతి, రాజు, రాజుకుమార్, రాజేష్, విష్ణు, ప్రవీణ్, రాహుల్, తరుణ్, పాదయాత్ర ఇన్చార్జి రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

రంగు ప్రణయ్‌కి మంత్రి ఎర్రబెల్లి అభినందనలు

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రానికి చెందిన డాక్టర్ రంగు ప్రణయ్ గౌడ్ ఈ నెల 13 న అదిలాబాద్ జిల్లా లోని రాజీవ్ గాంధీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ కాళోజి నారాయణరావు యూనివర్సిటీ ఆఫ్‌హెల్త్ సైన్స్ వారు 2017 బ్యాచ్ లో ఎంబిబిఎస్ పూర్తి చేసి పట్టా పొందిన సందర్భంగా బుధవారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆయన నివాసం లో రంగు ప్రణయ్ ని ఆప్యాయంగా పలకరించి శాలువాతో సన్మానించి పుట్టిన గడ్డకు, తల్లిదండ్రులకు నీ వైద్యసేవల ద్వారా మంచి పేరు తీసుకురావాలని అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వరరావు, ఉప సర్పంచ్ రంగు జనార్దన్, ఎంపిటిసి మాడుగుల రాజు, దొనికెన రాజు, పేరు వెంకటేశ్వర్లు,ప్రణయ్ తల్లిదండ్రులు రంగు రజిత,కుమార్ పాల్గొన్నారు.





కుల వృత్తుల వారికి వెన్నెముక కేసీఆర్

జెడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి

నవతెలంగాణ - ములుగు

కుల వత్తులు చేసుకునే వారికి వెన్నెముక ముఖ్యమంత్రి కేసీఆర్ అని ములుగు జెడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి అన్నారు. బుదవారం వెంకటపూర్ మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాస్ ఆధ్వర్యంలో సాంప్రదాయ కులవృత్తుల అభివద్ధి పథకంలో భాగంగా పంపిణీ చేసే 46 మంది లబ్ధిదారులకు రూ.46 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుల వృత్తులు చేసుకునే వారు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం రూ.లక్ష సహాయం చేస్తున్నదని అన్నారు. బీఆర్ఎస్ పాలనలో చేనేత కార్మికులకు, కల్లు గీత కార్మికులకు పింఛన్లు ఇచ్చామని, గొల్ల కుర్మలకు గొర్రెల పంపిణీ చేశామని అన్నారు. మత్స్యకారులకు ఉచితంగా చేప పిల్లలు, రొయ్యల పిల్లల పంపిణీ చేసినట్టు తెలిపారు. ప్రజలందరూ బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు.

25 వరకు ఆన్లైన్‌లో పొందుపర్చాలి : కలెక్టర్

నవతెలంగాణ - ములుగు

గృహలక్ష్మి దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను పూర్తి చేసి 25(శుక్రవారం) వరకు ఆన్‌లైన్‌లో పొందుపర్చాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ తాడ్వాయి తహసీల్దార్ కార్యాలయంను సందర్శించి గృహలక్ష్మి, ఓటర్ జాబితా నమోదు తదితర అంశాలపై మండల ప్రత్యేక అధికారి, తహసీల్దార్, ఎంపీడీఓలతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. గృహలక్ష్మి పథకం కింద ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం లబ్దిదారులను ఎంపిక చేయాలన్నారు. ఇండ్ల నిర్మాణానికి 3 లక్షల రూపాయలను ప్రభుత్వం అందిస్తుందని తెలపారు. లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలని పేర్కొన్నారు. 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరు అక్టోబర్ 1 నాటికి ఓటర్ నమోదు చేసుకునేలా కృషి చేయాలని సూచించారు. ఓటరుగా నమోదు కాని వాళ్ళని గుర్తించి మొబైల్ నెట్‌వర్క్ టవర్ల ఏర్పాటు కోసం అనువైన స్థలంను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ సత్య పాల్ రెడ్డి, మేడారం దేవస్థానం ఈఓ రాజేందర్, మండల ప్రత్యేక అధికారి అప్పయ్య, తహసిల్దార్ రవీందర్, ఎంపీడీవో ప్రసాద్, బిఎల్ఓలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా విచారణ చేపట్టాలి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి పుల్ల కరుణాకర్

నవతెలంగాణ-భూపాలపల్లి

రానున్న సాధారణ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని సంబంధిత పోలీస్ అధికారులు ఆయా గ్రామాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ప్రతి కేసులో పారదర్శకంగా విచారణ జరపాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ పుల్ల కరుణాకర్ అన్నారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో డీఎస్పీ, సీఐలు, ఎస్సైలతో నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ముందుగా జిల్లాలోని అన్ని పోలిస్టేషన్లలో పెండింగ్ కేసుల వివరాలను అడిగి తెలుసుకుని సత్వర పరిష్కారానికి కృషి చేయాలని ఆదేశించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ భాదితులకు న్యాయం చేకూర్చేలా పోలీసుల పనితీరు ఉండాలని అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల పట్ల కఠినంగా వ్యవహరించాలని, ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎన్ఫోర్స్మెంట్ వర్క్ పకడ్బందీగా అమలు చేయాలన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న దష్ట్యా బైండోవర్, ఎక్సైజ్ కేసులు, ఎన్‌బిడబ్ల్యు అమలు, ఆయుధాల డిపాజిట్ పై దృష్టి పెట్టాలని అన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటులో ప్రజలు భాగస్వాములయ్యేలా ప్రోత్సహించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పి శ్రీ రామోజు రమేష్, ఏఆర్ అదనపు ఎస్పీ వి శ్రీనివాస్, భూపాలపల్లి, కాటారం డీఎస్పీలు ఏ రాములు, జి రామ్మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ ఆర్జీలు త్వరితగతిన పూర్తి చేయాలి

జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) వేణుగోపాల్

నవతెలంగాణ-మంగపేట

పెండింగ్ అర్జీలను త్వరితగతిన పూర్తి చేయాలని మండల రెవెన్యూ అభివృద్ధి అధికారులకు జిల్లా అడిషనల్(రెవెన్యూ) కలెక్టర్ వేణుగోపాల్ సూచించారు. బుధవారం మండలానికి వచ్చిన ఆయన తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. అనంతరం మండల అభివృద్ధి అధికారి, తహసీల్దార్, ఇతర కార్యాలయ సిబ్బందితో అత్యవసర సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. గృహలక్ష్మి ధరఖాస్తులు, కళ్యాణలక్ష్మి, షాధిముభారక్ సర్టిఫికేట్ల వెరీఫికేషన్‌లో ఆలస్యం చేయవద్దని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో తహసీల్దార్ బైరి వీరస్వామి, ఎంపిడిఓ కర్నాటి శ్రీధర్, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ షకీల్ పాషా, డీటీ మల్లేశ్వరరావు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు కుమారస్వామి, ఏసుపాదం, జూనియర్ అసిస్టెంట్ నంద కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

'సార్వత్రిక విద్య ఎంతో సులభమైంది'

నవతెలంగాణ-మొగుళ్ళ పల్లి

సార్వత్రిక విద్య ఎంతో సులభమైనదని, వరంగల్ ఉమ్మడి జిల్లా ఓపెన్ స్కూల్ కో ఆర్డినేటర్ మురాల శంకర్ రావు, ఓపెన్ స్కూల్ మొగుళ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సామల రమేష్ అన్నారు. ఓపెన్ స్కూల్ ప్రాధాన్యత పై అవగాహనలో భాగంగా బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఓపెన్ టెన్త్ , ఇంటర్లో ప్రవేశాలకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించి వారు మాట్లాడారు. సామాజికంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాలు, మహిళలు,వివిధ వృత్తి పనుల వారు వారికి ఇష్టమైన సబ్జెక్టులను ఎంపిక చేసుకొని ఆదివారం, సెలవు దినాల్లో ముఖా ముఖి తరగతులకు హాజరై కోర్సు పూర్తి చేయవచ్చన్నారు. ఓపెన్ టెన్త్,ఇంటర్లలో ప్రవేశాలు పొందగోరే అభ్యర్థులు అధ్యయన కేంద్రాల కోఆర్డినేటర్లను సంప్రదించి ఆన్లైన్లో సంబంధిత రుసుం చెల్లించి ప్రవేశాలు పొందాలన్నారు.ప్రవేశాలకు చివరి తేదీ అపరాద రుసుముతో ఈ నెల 31వరకు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కో ఆర్డినేటర్ కుమారస్వామి,ఉపాధ్యాయులు వెంకన్న, సురేందర్, అనిల్, రాజు, కవిత, తిరుపతి, విజిత, శ్రీకల, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

వారికి ఓపెన్ స్కూల్ వరం లాంటిది : తహసీల్దార్

నవతెలంగాణ-చిట్యాల

సార్వత్రిక విద్య ఎంతో సులభమైనదని, చదువు మధ్యలో మానేసిన వారికి ఓపెన్ స్కూల్ ఓ వరం లాంటిదని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ పి సుమన్ అన్నారు. ఓపెన్ స్కూల్ ప్రాధాన్యత పై అవగాహనలో భాగంగా బుధవారం చిట్యాలలోని తహసీల్దార్ కార్యాలయంలో తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఓపెన్ టెన్త్ , ఇంటర్‌లో ప్రవేశాలకు సంబంధించిన పోస్టర్,బ్రోచర్‌ను వరంగల్ ఉమ్మడి జిల్లా ఓపెన్ స్కూల్ కో ఆర్డినేటర్ మురాల శంకర్ రావు, చిట్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అసిస్టెంట్ కో ఆర్డినేటర్ బుర్ర సదయ్యలతో కలిసి ఆవిష్కరించారు. ప్రవేశాలకు ఈనెల 31వరకు చివరి తేదీ అన్నారు. హెడ్మాస్టర్ శ్రీరాం రఘుపతి, ఉపాధ్యాయులు బుర్ర సదయ్య, ,వాడికారి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

కష్టపడి పనిచేసే వారికి అవకాశం కల్పించాలి

ములుగు ఎమ్మెల్యే సీతక్క

నవతెలంగాణ-గోవిందరావుపేట



ప్రజల కోసం కష్టపడి పనిచేసే వారికి అవకాశం కల్పించాలని ములుగు ఎమ్మెల్యే సీతక్క అన్నారు. బుధవారం మండల కేంద్రంలో కమ్మ సంఘం కళ్యాణ మండపంలో కాంగ్రెస్ పార్టీ మండల విస్తృతస్థాయి సమావేశం మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే సీతక్క హాజరై మాట్లాడారు. లక్నవరం కాలువల గండ్లు పూడ్చి రైతులకు సాగు నీరందించాలని డిమాండ్ చేశారు. ఓట్ల కోసం అధికార పార్టీ చేసే గారడీ మాటలు నమ్మవద్దని అన్నారు. మండలంలో ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల లక్నవరం ప్రధాన కాలువలు దెబ్బ తిన్నాయని, వరి నాట్లు వేయకుండా రైతులు ఎదురుచూస్తున్న కూడా ప్రభుత్వం కాలువల గండ్లు పూడ్చట్లేదన్నారు. అర్హులైన పేదలందరికీ ఇండ్లు ఇస్తామని చెప్పిన కేసీఆర్ నియోజకవర్గానికి 3000 మాత్రమే ఇస్తామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. మండలంలో దాదాపు 2000 కు పైగా బీసీ కుటుంబాలు, 1000కి పైగా మైనారిటీ కుటుంబాలు ఉన్నాయని, బీసీ బంధు, మైనారిటీ బంధు 20, 30 కుటుంబాలకు మాత్రమే ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. మండలంలో పట్టుమని పది మందికి కూడా పోడు పట్టాలు ఇవ్వకుండా మోసం చేశారని అన్నారు. పంట రుణమాఫి చేస్తానని నమ్మించి ఐదు సంవత్సరాలు దగ్గరికి వస్తున్న ఇంతవరకు పంట మాఫీ జరగలేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే సాగు చేసే ప్రతి ఒక్కరికీ పట్టాలు ఇస్తామని, పోడు భూములకు పట్టాలు అందిస్తామని, రైతులకు వెంటనే 2లక్షల రుణమాఫీ చేస్తామని, అర్హులైన ప్రతి వారికి ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని, ఇంటి నిర్మాణానికి 5లక్షల రూపాయలు తదితరవి అందజేస్తామన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజల సొమ్మును దోచుకుంటున్న బీఆర్ఎస్నుఢ గద్దె దించాలని కోరారు. అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరిన 150మందికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి కూచన రవళి రెడ్డి, మండల ఇన్‌చార్జి కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాంనాయక్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపెల్లి రాజేందర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవిచందర్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వంగ రవియాదవ్, ఎస్.సి.సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి సుధాకర్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కొమరం ధనలక్ష్మి, ఆర్‌టిఐ. జిల్లా అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు పాశం మాధవ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి జెట్టి సోమయ్య, జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి జంపాల చంద్రశేఖర్, జిల్లా ప్రచార కార్యదర్శి సూదిరెడ్డి జనార్ధన్ రెడ్డి, జిల్లా కార్యదర్శి సూదిరెడ్డి జయమ్మ, గోపిదాసు రజిత, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలి

60మంది యువత కాంగ్రెస్‌లో చేరిక

మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

నవతెలంగాణ-మల్హర్‌రావు



ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికుడిలా పని చేయాలని జాతీయ కాంగ్రెస్ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామానికి చెందిన 60మంది యువకులు యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గడ్డం క్రాంతి, గ్రామ శాఖ యూత్ అధ్యక్షుడు మెంనం శ్రీనివాస్ ఆధ్వర్యంలో, ఎమ్మెల్యే శ్రీదర్ బాబు సమక్షంలో బుధవారం బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా యువకులకు కండువా కప్పి కాంగ్రెస్ పార్టీ లోకి ఎమ్మెల్యే సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు నుండి బీఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పటి వరకు బడుగు బలహీన వర్గాలకు చేసిందీమిలేదన్నారు. 2018 ఎన్నికలకు ముందు నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తానని సీఎం కేసీఆర్ మాట తప్పినట్టు విమర్శించారు. స్వరాష్ట్రం ఏర్పడ్డాక మిగులు బడ్జెట్‌తో మొదలైన తెలంగాణ ప్రభుత్వం నేటికి సుమారు రూ.5 లక్షల కోట్ల అప్పులు చేసిందన్నారు. నిత్యవసర సరుకుల మీద అధిక రేట్లు పెంచి పేద ప్రజలకు పెనుబండగా కేసీఆర్ మారారని అన్నారు. రుణమాఫీ, ఉచిత కరెంటు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని కొనియాడారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక రైతులకు ఒకేసారి రూ.2లక్షల రుణమాఫీ, 24 గంటల ఉచిత కరెంటు ఇస్తామని హామీ ఇచ్చారు. నాడు కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు మంథని నియోజకవర్గానికి అనేక విద్యాసంస్థలను తీసుకొచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి మంథని నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఇంచార్జ్ ఎరవెల్లి విలాస్ రావు, భూపాలపల్లి జిల్లా డిసిసి అధ్యక్షులు ఐత ప్రకాశ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఐతా రాజిరెడ్డి, మండల రాహుల్, చీమల సందీప్, మహేష్ గౌడ్, కోడి రవికుమార్ ,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్





ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని సీఐటీయూ నాయకులు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మెట్టుకొండ లక్ష్మి, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నూరి రమేష్ మాట్లాడుతూ... రాష్ట్రంలో ఆశా వర్కర్లు గిరిజన ప్రాంతాల్లో 32 సంవత్సరాలు, మైదాన ప్రాంతంలో 18 సంవత్సరాల నుండి పనిచేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ పథకాలు, తదితర అన్నిరకాల పనులను ఆశాలతో చేయిస్తున్నారని అన్నారు. అయినా వారికి కేవలం రూ. 9,750 పారితోషికం చెల్లించడం సరికాదన్నారు. వారి పారితోషికాలను రూ.18,000 పెంచి ఫిక్సిడ్ వేతనం నిర్ణయించాలని డిమాండ్ చేశారు. శాంతియుతంగా ధర్నా చేస్తున్న ఆశాలు, సీఐటీయూ నాయకులను ధర్నాను ముగిం చి తిరిగి వెళ్లాలని పోలీసులు కోరారు. కలెక్టర్ వచ్చేంతవరకు తిరిగి వెళ్ళేది లేదనడంతో సీఐటీయూ నాయకులు రాష్ట్ర నాయకులు బందు సాయిలు, జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నూరీ రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు అడప సంతోష్ ల ను పోలీసులు అరెస్టు చేసి పోలిస్ స్టేషన్‌కు తరలించారు. అక్కడే ఉన్న సుమారు 300 మంది ఆశా వర్కర్లు మాట్లాడుతూ... అరెస్టు చేసిన నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేసారు. చేసేదేమీ లేక పోలీసులు వారిని తిరిగి కలెక్టర్ కార్యాలయం వద్దకు తీసుకొచ్చారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అక్కడికి చేరుకొని వారి సమస్యలను అడిగి తెలుసుకుని సమస్య పరిష్కారానికికృషి చేస్తానని హామీ ఇచ్చారు. డీఎంహెచ్ఓను పిలిపించుకుని పలు సూచనలు చేశారు. పెండింగ్ లెప్రెసి, కంటి వెలుగు, టిబి ఎండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేస్తానని అది కూడా రేపు సాయంత్రం లోగా చేస్తానని డీఎంహెచ్ఓ హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే, డీఎంహెచ్‌ఓకు వినతిపత్రాలు అందజేవారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర నాయకులు బంధు సాయిలు, జిల్లా ఉపాధ్యక్షులు అడప సంతోష్, జిల్లా కమిటీ సభ్యులు ఆకుదరి రమేష్, గోలి శ్రీనివాస్ రెడ్డి, అతోట శ్రవణ్, రాజేందర్, ఆశ యూనియన్ అధ్యక్షురాలు విజయ, కోశాధికారి హాయిరెడ్డి తిరుమల, జిల్లా ఉపాధ్యక్షురాలు రాధిక, జిల్లా సహాయ కార్యదర్శి రాజేశ్వరి, జయప్రద, తదితరులు పాల్గొన్నారు.

సెకండ్ ఏఎన్ఎంలను భేషరతుగా రెగ్యులర్ చేయాలి

కొనసాగుతున్న నిరువదిక సమ్మె

ఎమ్మెల్యే సీతక్క మద్దతు

నవతెలంగాణ - ములుగు



సెకండ్ ఏఎన్ఎంలు అందరినీ భేషరతుగా రెగ్యులర్ చేయాలని, ఎన్ఎంల నిరువదిక సమ్మెకు కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత, ఎమ్మెల్యే సీతక్క మద్దతు తెలిపి కోరారు. సెకండ్ ఏఎన్ఎంల, అసోసియేషన్, ఏఐటీయూసీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా బుదవారం 8వ రోజు ములుగు జిల్లా కేంద్రంలోని గాంధీ సెంటర్‌లో కండ్లకు గంతలతో నిరసన తెలిపారు. సీతక్క పాల్గొని వారికి సంఘీభావం తెలిపి మాట్లాడారు. ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు దుర్వినియోగం చేస్తూ సెకండ్ ఏఎన్ఎంలను మాత్రం రెగ్యులర్ చేయట్లేదన్నారు. 16 సంవత్సరాలుగా గ్రామీణ ప్రాంతాలలో పోలియో చుక్కలతో ప్రారంభించి, అనేకమైన ఆరోగ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం స్పందించి పరీక్షలతో సంబంధం లేకుండా రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఓవైపు రెగ్యులర్ కోసం వారు పోరాటం చేస్తూ ఉంటే కొత్త నోటిఫికేషన్ విడుదల చేసి ఇంకా ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే వారందరిని రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చారు. హెల్త్ కార్డులు, ఎక్స్‌గ్రేషియా కారుణ్య నియామకాలు, తదితర అనేక సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్,కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్ల పెల్లి రాజేందర్ గౌడ్, ఏఐటీయూసీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బై రెడ్డి బాగ్ వాన్ రెడ్డి, మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు నల్లెల భరత్ కుమార్,యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కుల రేవంత్ యాదవ్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మట్టే వాడ తిరుపతి,ఎంపీటీసీ మవురపు తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

వనదేవతలను దర్శించుకున్న జిల్లా కలెక్టర్

నవతెలంగాణ-తాడ్వాయి





మేడారంలో పొట్ట పండుగను పురస్కరించుకొని ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సమ్మక్క- సారలమ్మ వనదేవతలను ఆర్డిఓ సత్యపాల్ స్థానిక తహసీల్దార్ తోట రవీందర్, మేడారం ఈవో రాజేంద్రంతో కలిసి బుధవారం దర్శించుకు న్నారు. పూజారులు, ఎండోమెంట్ అధికారులు ఆలయ సాంప్రదాయాల ప్రకారం డోలు వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. వనదేవతలకు ఇష్టమైన పసుపు, కుంకుమ, చీరే, సారే సమర్పించి సమ్మక్క- సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు వనదేవతలకు ప్రత్యేక మొక్కలు చెల్లించారు. అనంతరం పూజార్లు, ఎండోమెంట్ అధికారులు కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఆర్డీవో సత్యపాల్, స్థానిక తాసిల్దార్ తోట రవీందర్ కు శాల్వాలు కప్పి ఘనంగా సన్మానించి, ప్రసాదం అందించారు. కాగా తాడ్వాయి ఎస్సై ఓంకార్ యాదవ్ సివిల్, సిఆర్పిఎఫ్ బలగాలతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ ఈవో రాజేంద్రం, సూపర్డెంట్ క్రాంతి, సిబ్బంది మధు, రాజేశ్వరరావు, రఘు, పూజార్లు జనార్ధన్, మునేందర్, అరుణ్, కష్టయ్య లక్ష్మణరావు, దశరథం పాపారావు, ప్రోటోకాల్ అధికారి గొప్ప సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

కులవృత్తులను ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం

ఎంపీపీ సూడి శ్రీనివాసరెడ్డి

నవతెలంగాణ-గోవిందరావుపేట



కులవృత్తులను బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని ఎంపీపీ సూడి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన 54మంది బీసీ కుల వృత్తుల వారికి రూ.లక్ష చెక్కులను అందించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రూ.లక్ష ఆర్థికసాయం నిరంతర ప్రక్రియ అన్నారు. గత ప్రభుత్వాలు కేవలం బీసీలను బలహీన వర్గాల వారిని ఓట్లు వేసే యంత్రాలుగా ఉపయోగించుకున్నారని అన్నారు. కానీ, స్వరాష్ట్రంలో కులవృత్తులకు పూర్వ వైభవం వచ్చేలా సీఎం కృషి చేస్తున్నారని అన్నారు. చేనేత, కల్లు గీత కార్మికులకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు. గొల్ల కురుమలకు ఉచితంగా గొర్రెల పంపిణీ చేశారన్నారు. సంక్షేమ పథకాలలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ అల్లం రాజకుమార్ మండల అధ్యక్షులు సూరపునేని సాయికుమార్, గోవిందరావుపేట రైతు బంధు కోఆర్డినేటర్ పిన్నింటి మధుసూదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి లకావత్ నరసింహ నాయక్, పథ్వీరాజ్ ఉట్ల సోషల్ మీడియా కోఆర్డినేటర్,ఎంపీటీసీలు ఆలూరి శ్రీనివాసరావు, వెలిశాల స్వరూప,నాగలక్ష్మి,చాపల ఉమాదేవి,తొలి మలిదశ గోవిందరావుపేట ఉద్యమకారుల సంఘం అధ్యక్షులు అజ్మీర సురేష్, గ్రామ కమిటీ అధ్యక్షులు అక్కినపల్లి రమేష్,బండి రాజశేఖర్,వంగరి ప్రభాకర్, మేడారం ట్రస్ట్ బోర్డు డైరెక్టర్ చందులాల్, సీనియర్ నాయకులు ఉట్ల మోహన్, తదితరులు పాల్గొన్నారు.



శ్రీరామ హెూమ్‌నీడ్స్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే సీతక్క

నవతెలంగాణ- ములుగు

ములుగు జిల్లా కేంద్రంలో శ్రీరామ హెూమ్‌నీడ్స్ నూతన షాప్‌ను కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత, ఎమ్మెల్యే సీతక్క బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ గృహెూపకరణాలు, వస్తువులను ప్రజలకు తక్కువ ధరలకు అందించి మంచి ఆదరణ పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా,బ్లాక్, మండల, గ్రామ నాయకులు కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





నీట్ ఫలితాల్లో ఇద్దరికి చోటు

నవతెలంగాణ-గణపురం

మండలంలో ఇద్దరు విద్యార్థులు నీట్ ఫలితాల్లో సీటు సాధించారు. గణపురం మండలం చెల్పూర్ గ్రామానికి చెందిన అల్లూరి షైనీ గణపురం మండల కేంద్రానికి చెందిన బొల్లం భరత్ మెడికల్ సీటుకు ఎంపికయ్యారు. చెల్పూర్ గ్రామానికి చెందిన అల్లూరి శ్రీనివాస్ తిరుమల రెండవ కూతురు అల్లూరి శైని. మండల కేంద్రానికి చెందిన బొల్లం భాస్కర్ అరుణ రెండవ కుమారుడు భరత్ బుధవారం విడుదలైన నీట్ ఫలితాల్లో సీటు సాధించారు. షైనీకి సింగరేణి ఇన్సిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ - రామగుండం లో ప్రభుత్వ కాలేజ్ లో సీటు వచ్చింది. భరత్ ఘనపురం మోడల్ పాఠశాలలో 10వ తరగతి ఇంటర్ చదివాడు వీరికి మండల ప్రజలు అభినందించారు.

అరెస్ట్ చేయకపోవడం దారుణం

కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు ఇసునం మహేందర్

నవతెలంగాణ - కాటారం

ముత్తారం మండలం సీతంపేటకి చెందిన దళిత సర్పంచ్ పులిపాక నగేష్‌ను కులం పేరుతో దూషించిన వ్యక్తిపై అట్రాసిటీ కేసు నమోదు చేసి 30 రోజులు గడుస్తున్న నిందితులను అరెస్టు చేయకపోవడం దారుణమని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు మహేందర్ అన్నారు. బుధవారం మండలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జులై 24వ తేదీన అభివృద్ధి పనులు చేపిస్తున్న సమయంలో అన్నం రాజమల్లు కులం పేరుతో దూషించారని గ్రామస్తుల సమక్షంలో విచారణ జరిపి నెల రోజులు గడుస్తున్నా నిందితుడిని అరెస్టు చేయలేదన్నారు. చట్టాలను రక్షించాల్సిన పోలీసులు చట్టాలను నిర్వీర్యం చేయడం సబబు కాదని అన్నారు. దళిత సర్పంచ్‌కు పోలీసులు న్యాయం చేయకపోతే సామాన్య ప్రజలకు ఏ విధంగా న్యాయం చేస్తారని ఆవేదన వ్యక్తం చేశారు. నిందితుడిని వెంటనే అరెస్టు చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన నిర్వహిస్తామని తెలిపారు. జిల్లా కార్యదర్శి గుర్రం దేవేందర్, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీధర్, జిల్లా కమిటీ సభ్యులు పొట్టన్న తదితరులు పాల్గొన్నారు.



ములుగు సబ్ రిజిస్ట్రార్ తస్లీమా బదిలీ

నవతెలంగాణ - ములుగు

ములుగు సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ బదిలీ అయ్యారు. తెలంగాణ రాష్ట్ర రిజిస్ట్రేషన్స్, స్టాంప్ ల శాఖలో రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన బదిలీలలో భాగంగా ములుగు సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మంగళవారం మహబూబాబాద్ బదిలీ అయ్యారు. కొన్ని రోజుల క్రితం భూపాలపల్లిలో నూతనంగా ఏర్పాటు అయిన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి డిప్యూటేషన్ పై అదనపు బాధ్యతలు తస్లీమా చేపట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన సాధారణ బదిలీలలో భాగంగా మహబూబాబాద్ జిల్లాకు బదిలీ అయ్యారు.ములుగు జిల్లాలో 13 సంవత్సరాలు సుదీర్ఘకాలంగా ఉద్యోగ ధర్మాన్ని అనుసరించి,ఆఫీసు పనిని సమర్థవంతంగా నిర్వర్తిస్తూ, ప్రభుత్వానికి,ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ, సకాలంలో పనులు పూర్తి చేసి అప్పగిస్తారనే బిరుదు ప్రజలలో ఉంది. సేవా దృక్పథంతో అనాధ,అభాగ్యులకు చేయూతనిస్తూ, నిరుపేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు.

'బోరింగ్‌కు మరమ్మతు చేపించాలి'

నవతెలంగాణ-ములుగు

జంగాలపల్లి సంతలో ఉన్న బోరింగ్‌కు తక్షణమే మరమ్మతు చేయించి ప్రజలకు తాగు నీరు అందించాలని సీపీఐ(ఎం) నాయకులు గుండెబోయిన రవిగౌడ్, గుట్ట మీది ముసలయ్య, ఆలయ ప్రచార కార్యదర్శి గుండమీది వెంకటేశ్వర్లు అధికారులను కోరారు. జంగాలపల్లి లోని అంగడి (సంత)లోని బోరింగ్ 3నెలలుగా వినియోగంలో లేదని తెలుసుకుని వారు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారానికి ఒకసారి ప్రతి బుధవారం జంగాలపల్లిలో జరిగే సంతకు వెంకటాపూం (రామప్ప),గోవిందరావు పేట, ములుగు మండలాల పరిధిలోని గ్రామాల ప్రజలు నిత్య అవసరాల కోసం జంగాలపల్లి కి వందలాది మంది ప్రజలు వస్తున్నారని అన్నారు. తాగు నీరు కూడ లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వెంటనే మరమ్మతుల చేపట్టాలని అధికారులను కోరారు.

మండల కేంద్రంలో విజృంభిస్తున్న దోమలు




పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-నరసింహులపేట

ఈ వర్షాకాలంలో విపరీతమైన దోమలు విజంభించి ప్రజలపై దాడి చేస్తున్నాయి. గతంలో రాత్రిపూట ప్రజలను కుట్టే ఈ దోమలు ఇప్పుడు ఉదయం పగలు రాత్రి అనే తేడా లేకుండా ప్రజలపై దాడి చేసి వారి రక్తాన్ని లాగేస్తున్నాయి.సన్నటి నల్లని ఈ దోమలు కుడితే "డ్రగ్ రెసిస్టెన్స్ మలేరియా"అనే కొత్త వ్యాధి వస్తుందని డాక్టర్లు భయాందోళన చెందుతున్నారు. మండలంలోని అన్ని గ్రామాలు తోపాటు తండాలు వర్షాకాలానికి ముందే హాస్పిటల్ డాక్టర్లతో సంబంధిత అధికారులతో సమావేశాలు ఏర్పాటు చేసి వర్షాకాలంలో ప్రజలకు ఎలాంటి వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఎంత చెప్పినా సంబంధించిన అధికారులు గ్రామ సర్పంచులు "చెవిటి వాని ముందు శంఖం ఊదిన చందంగా" ఉన్నదని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు.వర్షాకాలం వచ్చి 15 రోజులు కావస్తున్ గత ఐదు రోజుల నుంచి తుఫాన్ వర్షం వస్తున్న కూడా.మండల కేంద్రం తో పాటు వివిధ గ్రామాలు తండాలు ఇప్పటికీ కళ్ళు తెరవకపోవడం శోచనీయం. దీనివలన మండలఅధికారులు ప్రజల విమర్శలకు గురవుతున్నారు. ఇప్పటివరకు గ్రామాలలో తండాలలో ఏ ఒక్క వార్డులో కూడా దోమల మందు చల్లించలేదు అని ప్రజలు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరారుతః కొత్త రకం సన్నటి దోమలు కుట్టడం వలన పిల్లలు ,పెద్దలకు ఎక్కడ కొత్త వ్యాధులు వస్తాయి ఏమోనని మండల ప్రజలు భయపడుతున్నారు. మండలంలోని గ్రామాలు శివారు తండాలలో కాలనీలలో ఈ వర్షాలకు నీరు నిల్వ ఉండి వాటిపై దోమలు కాపురం చేసి గుడ్లు (లార్వా) సంతానోత్పత్తిని పెంచుతాయి.నీరు నిల్వ ఉండే కాలనీలలో తండాలలో దోమల నిర్మూలన మందును చల్లి వాటిని నిర్మూలించవలసిన అధికారులు ఇప్పటివరకు నిద్రమత్తులో జోగుతుంది. ఈ విషయంలోఏమి సమాధానం చెబుతుందో అని ప్రజలు అనుకుంటున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణ చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు.

కోటి మొక్కలు నాటే కార్యక్రమం విస్తతంగా చేపట్టాలి: కలెక్టర్

నవతెలంగాణ-మహబూబాబాద్

జిల్లాలో స్వతంత్ర భారత్ వజ్రోత్సవాల్లో భాగంగా ఈనెల 26వ తేదీన కోటి మొక్కల నాటే కార్యక్రమాన్ని విస్తతంగా చేపట్టే విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు. బుధవారం ఐడిఓసి లోని కాన్ఫరెన్స్ హాల్లో హరితహారం బీసీ సంక్షేమం క్రింద లక్ష రూపాయల చెక్కుల పంపిణీ గహలక్ష్మి వంటి పథకాలపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మూడు లక్షల 48 వేల మొక్కలు నాటేందుకు ప్రణాళిక చేపట్టడం జరిగిందన్నారు. అందుకు అధికారులు నర్సరీలను సందర్శించి మొక్కలను పరిశీలించుకోవాలని మొక్కలు లేని చోట అధికారులు ఫారెస్ట్ అధికారులను సంప్రదించాలన్నారు.ఈనెల 26వ తేదీన ముఖ్యమైన అతిథులను ఆహ్వానించాలని వారు నాటేందుకు మొక్కలు ముందుగానే సిద్ధం చేసుకోవాలన్నారు.ఇప్పటివరకు మొక్కలు నాటేందుకు గుంతలు తీయించే కార్యక్రమం పూర్తయింది అన్నారు. నాటిన మొక్కలకు బోర్డులు పెట్టించాలన్నారు అదే రోజు వీడియో కాన్ఫరెన్స్ ఉన్నందున నాటిన మొక్కల లక్ష్యాల పై త్వరితగతిన నివేదిక అందించాలన్నారు. అనంతరం బీసీ సంక్షేమం క్రింద ఒక లక్ష రూపాయల చెక్కుల పంపిణీ కార్యక్రమం సంబంధిత అధికారులను అడిగి తెలుసుకుని ప్రతి నియోజకవర్గానికి 300 చెక్కులు పంపిణీ చేయవలసి ఉన్నందున కార్యక్రమాన్ని వేగవంతంగా చేపడుతున్నామన్నారు ప్రతి చెక్కు ను పంపిణీ చేసిన అనంతరం ఆ రోజు నుండి నెల రోజుల్లో గ్రౌండింగ్ చేయాలన్నారు. గహ లక్ష్మీ పథకం పై మాట్లాడుతూ రెండు రోజుల్లో పరిశీలన కార్యక్రమం ముగించాలన్నారు ఆర్డీవోలు నియోజకవర్గ స్థాయి అధికారులు పర్యవేక్షణ చేపట్టాలన్నారు ముందుగా మండలానికి 20 నుండి 30 లోపుగా ప్రతిపాదనలు ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్ జడ్పీ సీఈఓ రమాదేవి డిఆర్డిఓ సన్యాసయ్య ఆర్ డి వో లు అలివేలు నరసింహారావు జిల్లా అధికారులు మండల ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.



మానుకోటలో ఫ్లెక్సీల వార్




నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఫ్లెక్సీ ల వార్ మళ్ళీ రగులుతుంది గులాబీ నేతల ఫ్లెక్సీలు చించి వేయడం చర్చ నీ అంశంగా మారింది గత కొంతకాలంగా మహబూబాబాద్ లో నలుగు గులాబీ నేతలకు చెందిన కార్యకర్తలు నాలుగు వర్గాలుగా కొనసాగుతున్నారు ఆ నలుగురు నాయకులు వేదికలపై చట్టా పట్టా లేసుకొని తిరుగుతున్నప్పటికీ కార్యకర్తల్లో మాత్రం గె టు రాళ్లు బాదుకున్నారు గత ఏడాది ఎంపీ ఎమ్మెల్యేల మధ్య జరిగిన ఫ్లెక్సీల చించివేతలో కేసులు కూడా నమోదు అయ్యాయి మళ్ళీ మానుకోటలో తాజాగా బుధవారం ఫ్లెక్సీలు చించివేత రాజకీయం తెరపైకి వచ్చింది గత నెల రోజులుగా ఎమ్మెల్యే టికెట్ మళ్ళీ ఇవ్వ వద్దంటూ సమావేశాలు పెట్టి బహిరంగంగా చర్చించారు దీంతో ఎమ్మెల్యే వర్గీయులు కూడా దీటుగా సమాధానం చెప్పారు మహబూబాబాద్ పట్టణంలో బైపాస్ రోడ్ లో ఎమ్మెల్సీ వర్గీయులు కట్టిన ఫ్లెక్సీ ని కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు చించి వేశారని ఆ ఆ వర్గం నాయకుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ముఖ్యమంత్రి కేసీఆర్ కేటీఆర్ హరీష్ రావు తో పాటు జిల్లా ముఖ్య నేతలు మా మంత్రి సత్యవతి రాథోడ్ ఎంపీ మాలోత్ కవిత ఎమ్మెల్యే శంకర్ నాయక్ ఎమ్మెల్సీ రవీందర్రావు చిత్రపటాలన్న పెరిగే ఫ్లెక్సీలు తొలగించినట్లుగా తెలుస్తుంది ఎమ్మెల్యేకు మళ్ళీ టికెట్ కేటాయించడంతో ఎమ్మెల్సీ వర్గీయులు తీవ్ర అసహనానికి ఆందోళనకు గురవుతున్నారు ఈ క్రమంలో ఎన్నికల నాటికి రాజకీయం మరింత రసక అందాలు పడేటట్లుగా కనిపిస్తుంది

కడియం సభకు వస్తూ మహిళ మృతి

నవతెలంగాణ-స్టేషన్ ఘన్ పూర్

ఐనవోలు మండలం గర్మిళ్లపల్లి గ్రామానికి చెందిన పిడుగు కొంరమ్మ(58) అనే మహిళ బుధవారం నియోజక వర్గ కేంద్రంలో కడియం స్వాగత సభకు వస్తున్న సందర్భంగా రైల్వే గేట్ దాటుతున్న క్రమంలో రైలు ఢీకొని మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. అంతేగాక కనీసం అత్యవసర పరిస్థితుల్లో వెళ్ళే అంబులెన్స్ కు కూడా దారి ఇవ్వలేదని, పాఠశాల విద్యార్థుల బస్సులను కూడా వెళ్లలేని పరిస్థితి నెలకొందని దాదాపు 2గంటలు వేచి వుండాల్సిన పరిస్థితి నెలకొందని, ముృందు పరిస్థితులు ఎలా ఉంటాయోనని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రభుత్వ పాఠశాలకు ప్రొజెక్టర్ అందజేత

నవతెలంగాణ-కురవి

ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు ప్రొజెక్టర్ ద్వారా విద్యా బోధన చేయడం వలన విద్యార్థిని, విద్యార్థులు సులభంగా ఆకర్షితులవుతున్నారని మండల విద్యాధికారి ఫూల్ చంద్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన బోధన సౌకర్యార్థం ప్రధానోపాధ్యాయులు సావిత్రి రూ.25000 వ్యయంతో పాఠశాలకు ప్రొజెక్టర్ అందజేశారు. పాఠశాల బందం ఆధ్వర్యంలో విద్యార్థిని ,విద్యార్థులకు టై ,బెల్టులు అందించారు.ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ .. ప్రైవేటు పాఠశాల కంటే దీటుగా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన , ఆకర్షణీయమైన విద్యా బోధనలు అందించేందుకు ప్రొజెక్టర్ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. పాఠశాల విద్యార్థిని విద్యార్థుల సౌకర్యార్థం గ్రామ సర్పంచి పద్మ నరసింహారావు రూ. 5వేలు, ఉప సర్పంచ్ సంగెం భరత్ రూ.2 వేలు, పాఠశాల చైర్మన్ కిన్నెర ఉపేందర్ రూ.2వేల రూపాయలను ప్రకటించారు. పాఠశాల ఉపాధ్యాయ బందాన్ని ఎంఈఓ అభినందించారు. ఈ కార్యక్రమంలో నోడల్ హెచ్ఎం జయ సాగర్, ఉపాధ్యాయులు మల్లయ్య, నిరంజన్ రెడ్డి, భాస్కర్, లక్ష్మీ దుర్గ, రవి, పిఆర్పి వెంకన్న, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

గంటూర్‌పల్లి-పెంబర్తి అభివృద్ధికి రూ.5.65 కోట్ల నిధులు

ప్రకటించిన ఎమ్మెల్యే ఆరూరి రమేష్

గ్రామస్తులకు ప్రొసిడింగ్ కాపీలను అందజేత

నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని గంటూర్‌పల్లి-పెంబర్తి గ్రామాల అభివృద్ధి పనులకు రూ.5.65 కోట్ల నిధులను వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ బుధవారం ప్రకటించారు. అంతేకాకుండా ఇందుకు సంబంధించిన ప్రొసిడింగ్ కాపీలను ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులకు, గ్రామస్తులకు ఎమ్మెల్యే తన చేతుల మీదుగా స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రూ.5.65 కోట్ల నిధులతో పెంబర్తి-గంటూర్‌పల్లి గ్రామాల మధ్య హైలెవల్ బ్రిడ్జి నిర్మాణంతో పాటు పెంబర్తి నుంచి గంటూర్‌పల్లి వరకు మెటల్ రోడ్డు నిర్మాణం, పెంబర్తి నుంచి అంబాల వరకు బీటీ రోడ్డు, పెంబర్తి స్కూల్ నుంచి మంగళపల్లి వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి, గంటూర్‌పల్లి మహిళా కమ్యూనిటీ భవన నిర్మాణానికి సంబంధించిన అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఇందుకు సంబంధించిన ప్రొసిడింగ్ అందజేయడంతో ఇరు గ్రామాల ప్రజలు ఎమ్మెల్యే ఆరూరి రమేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కేతపాక సునీతరాజు, జడ్పీటీసీ రేణికుంట్ల సునీతప్రసాద్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పెద్ది తిరుపతమ్మమల్లారెడ్డి, కొయ్యడ దీపిక, బీఆర్ఎస్ మహిళా మండల అధ్యక్షురాలు సక్కుబాయి, వీవోఏ కవిత, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సింగరేణి లాభాలపై శ్వేత పత్రం విడుదల చేయాలి

టీఎస్ యుఎస్ నాయకులు కామెర గట్టయ్య

నవతెలంగాణ -కోల్‌బెల్ట్

2022-2023 ఆర్థిక సంవత్సరం సింగరేణి సంస్థ గడించిన లాభాల విషయంలో సీఎం కేసీఆర్ 1000 కోట్లు, సంస్థ సీ అండ్ ఎండి ఎన్. శ్రీధర్ 700 కోట్లు కార్మికులకు పంచుతామనే ప్రకటనలతో నెలకొన్న గందరగోళం నేపథ్యంలో శ్వేత పత్రం విడుదల చేయాలని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ కామెర గట్టయ్య డిమాండ్ చేశారు. బుధవారం జయశంకర్ జిల్లా కేంద్రంలో ఆ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 11వ వేతన ఏరియర్స్ చెల్లింపు పై జాప్యం చేస్తున్న సింగరేణి యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం స్పష్టత లేని ప్రకటనలు చేస్తూ కార్మికులను అయోమయాన్ని గురి చేస్తున్నారని ఆరోపించారు. 2022-23 సింగరేణి లాభాల నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ వేయి కోట్ల రూపాయలు, సింగరేణి సీఎండి ఎన్ శ్రీధర్ పాత్రికేయుల సమావేశంలో సింగరేణి కార్మికులకు వచ్చిన లాభాల కింద 700 కోట్లు మాత్రమే ఇవ్వబోతున్నామని ప్రకటించారని, ఇలాంటి స్పష్టత లేని ప్రకటనలు చేస్తూ కార్మిక వర్గాన్ని గందరగోళానికి గురి చేస్తున్నారని వాపోయారు. వెంటనే 2022- 2023 ఆర్థిక సంవత్సరంలో కంపెనీకి వచ్చిన లాభాలపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.



11వ వేతన ఒప్పంద అగ్రిమెంట్ పూర్తై 3 నెలలు కావొస్తుందని, గత రెండు నెలలుగా కొత్త జీతాలు కూడా పేమెంట్ చేస్తున్నారని అన్నారు. కోల్ ఇండియాలో 23 నెలల ఏరియర్స్ కోసం ఆగస్టు నెల పేమెంట్ తో సెప్టెంబర్ 3వ తేదీన పేమెంట్ చేసే విధంగా సర్క్యులర్ విడుదల చేసిందని అన్నారు. కానీ సింగరేణిలో ఏరియర్స్ పేమెంట్ కొరకు ఇంతవరకు ఎటువంటి సర్క్యులర్ జారీకి చేయకపోవడం విడ్డూరం గా ఉందని అన్నారు. 2022-23 సంవత్సరానికి గాను సంస్థ గడించి సుమారు రూ.2,322కోట్లు లాభాలలో 40,శాతం కార్మికులకు లాబాల వాటా ఇవ్వాలని కోరారు. డిపెండెంట్ ఉద్యోగుల వయోపరిమితి 35,నుండి 40.సంవత్సరాలకు పెంచాలని అన్నారు. మారు పేర్లు వున్నవారికి ఉద్యోగఅవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. డిపెండెంట్ ఉద్యోగుల పేర్లలో ఒక్క అక్షరం తప్పున్న మెడికల్ బోర్డు అయి ఉన్న కార్మికుల వారసుడు ఉద్యోగంలో చేరాలంటే సింగరేణిలో కొంత మంది అధికారులు అవినీతికి పాల్పడుతున్నారని, కార్మికుల వద్ద నుండి వేలాది రూపాయలు లంచాలు డిమాండ్ చేస్తున్నారని ఆరోపించారు. ఆర్ఎల్‌సి, సిఎల్‌సి ఆదేశాలను సింగరేణి అధికారులు భేఖాతర్ చేస్తున్నారని అన్నారు. సింగరేణిలో ఎన్నికలు జరిగేంత వరకు అన్ని కమిటీల్లో రిజిస్టర్డ్ కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలని యాజమాన్యానికి ఆర్ఎల్‌సి, సిఎల్ ఆదేశాలు జారీ చేసినప్పటికీ ఆ ఆదేశాలను కంపెనీ పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సింగరేణిలో ఎన్నికలు జరిగేంత వరకు అన్ని కమిటీలలో రిజిస్టర్డ్ కార్మిక సంఘాలకు ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు. యాజమాన్యం ఏరియర్స్‌తో పాటు 40 శాతం లాభాల వాటా చెల్లింపులకు వెంటనే యాజమాన్యం సర్క్యులర్ విడుదల చేసి, ఆగస్టు జీతాల తో ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దాసరి జనార్ధన్, నామాల శ్రీనివాస్, కాసర్ల ప్రసాద్ రెడ్డి, రాళ్ల బండి బాబు, జయశంకర్, ఈ శ్రీధర్, వి రవి, కే. లింగయ్య తదితరులు పాల్గొన్నారు .

బాధితులకు ఎమ్మెల్యే సీతక్క పరామర్శ

నవతెలంగాణ - ములుగు



ములుగు కేంద్రానికి చెందిన ఇమ్మడి రాజయ్య యాదవ్ ఇటీవల మృతిచెందాడు. అదేవిధంగా దుడబోయిన గోపమ్మ ప్రథమ వర్ధంతి,జగ్గన్న పేట గ్రామానికి చెందిన అజ్మీరా చిమ్మ నాయక్ ప్రథమ వర్ధంతికి కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత,ఎమ్మెల్యే సీతక్క బుధవారం హాజరై బాధిత కుటుంబాలను పరామర్శించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా, బ్లాక్, మండల, పట్టణ, గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మంగపేట : మండలంలో పలు కుటుంబాలను ఎమ్మెల్యే సీతక్క బుధవారం పరామర్శించారు. కమలాపురానికి చెందిన పల్లి వేణు, బండారి రాజేష్ ఇటీవల మృతిచెందగా మృతుల కుటుంబాలను ఎమ్మెల్యే సీతక్క పరామర్శించారు. నరసింహ సాగర్ గ్రామానికి చెందిన గాదె శ్రవణ్ కుమార్ తండ్రి మల్లయ్య ఇటీవల మృతిచెందగా బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. నర్సింహసాగర్ గ్రామానికి చెందిన ఊకె లక్ష్మయ్య, ముళ్ళపూడి నాగమణి అనారోగ్యంతో బాధపడుతుండగా వారిని పరామర్శించారు. రాజుపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వీర్ల రఘునాథ శ్రీను ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా అతనిని పరామర్శించారు. బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సున్నం ఆనంద్ కుమారుడు మురళికృష్ణ ఇటీవల మృతిచెందగా బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. పార్టీ జిల్లా, డివిజన్, మండల నాయకులు పాల్గొన్నారు.

నేడు అన్నారం జీపీ భవన పారంభోత్సవానికి ఎమ్మెల్యే రాక

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండలం అన్నారం గ్రామంలో నేడు ఉదయం 9గంటలకు నూతన గ్రామ పంచాయతీ భవనం ప్రారంభోత్సవ కార్యక్రమం చేపడుతున్నారు. ముఖ్య అతిధులుగా ఏఐసీసీ కార్యదర్శి, మాజీ మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు హాజరవుతున్నారని సర్పంచ్ రమాదేవి చంద్రశేఖర్, ఎంపీటీసీ మంచినీళ్ల దుర్గయ్య బుధవారం ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎస్సీ సెల్,బిసి సెల్, ఎస్టి సెల్, మైనారిటీ సెల్ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ పరామర్శ

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలం బొమ్మాపూర్ గ్రామంలోని ఎస్సీ కాలనికి చెందిన పీక పెద్ద మల్లయ్య మంగళవారం రాత్రి బైక్ యాక్సిడెంట్‌లో మరణించాడు. బుధారం ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి, బొమ్మపూర్ సర్పంచ్ పద్మా రవీందర్ రెడ్డి కలిసి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. బాధిత కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సంబరతి పోషన్న, బల్ల శ్రావణ్, చింతకింది రాజు పాల్గొన్నారు.

ప్రజలకు ఎంతో సేవ చేశారు

నవతెలంగాణ -మహాముత్తారం



మహా ముత్తారం మండలం ములుగు పల్లి గ్రామం నుండి గత 15 సంవత్సరాల క్రితం ధన్వాడ గ్రామానికి వచ్చి నివసిస్తూ డాక్టర్ సత్యం ఆర్ఎంపీగా ప్రజలకు ఎంతో సేవలందించి ఇటీవల వరంగల్ హాస్పటల్లో బ్రెయిన్ స్ట్రోక్‌తో హఠాత్‌మరణం చెందారు. మృతుడి సొంత గ్రామమైన మహా ముత్తారం మండలం ములుగు పల్లి గ్రామానికి ధన్వాడ యువత ,పెద్దలు వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించి అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. రూ.41500 ఆర్థిక సహాయం అందజేశారు.

బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ చేయూత

నవతెలంగాణ -మహాముత్తారం



మహా ముత్తారం మండలం జీలపల్లి, లింగాపూర్, గ్రామాలకు చెందిన రెడ్డి సారక్క, గురిజాల ఎర్రయ్య, ఇటీవల మృతిచెందారు. బాధిత కుటుంబాలను బుధవారం మాజీ మంత్రి, ఏఐసీసీ కార్యదర్శి మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పరామర్శించించి ఆర్థిక సాయం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ కేవలం ఓట్లకే పరిమితం కాకుండా కష్టసుఖాల్లో కూడా అండగా ఉంటుందన్నారు. పార్టీని నమ్ముకున్న ప్రతి కార్యకర్తకు అండగా ఉంటుందని అన్నారు. అనంతరం బాధిత కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని భరోసా ఇచ్చిరు. మహిళ మండల అధ్యక్షురాలు జాడి కీర్తి బాయి,ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు అనుప వెంకటయ్య గ్రామ శాఖ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, గ్రామ శాఖ మహిళా అధ్యక్షురాలు పాయం సత్తక్క, వార్డు మెంబర్లు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



సంపద వనాల పని ప్రదేశాలను తనిఖీ

నవతెలంగాణ-చిట్యాల

సంపద వనాల పని ప్రదేశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా క్వాలిటీ కంట్రోల్ ఆఫీసర్ ధరం సింగ్ బుధవారం మండలం లోని ఒడితల, నైన్ పాక గ్రామాల సంపద వనాలు పని ప్రదేశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామయ్య, ఏపీఓ రామకృష్ణ ఈసీ టెక్నికల్ అసిస్టెంట్ లు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, పంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.



ఎన్నికలపై ఉన్న శ్రద్ధ విద్యారంగంపై లేకపోవడం సిగ్గు చేటు : ఏబీవీపీ

నవతెలంగాణ-మహాదేవపూర్

విద్యారంగం పూర్తిగా ధ్వంసమైన పట్టించుకోకుండా గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ఇప్పుడు అభ్యర్థుల జాబితాను ప్రకటించి ఎలక్షన్లకు సిద్ధమైన సిగ్గులేని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఏబీవీపీ తీవ్రంగా ఖండిస్తుందని నాయకులు అన్నారు. బుధవారం మహాదేవపూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నగర కార్యదర్శి గోగుల కృష్ణ మాట్లాడారు. కేజీ టు పీజీ ఉచిత విద్య నేటికీ నెరవేర్చలేదన్నారు. తెలంగాణలో నేడు నిధులు లేక నియామకాలు చేపట్టక తెలంగాణ విద్యా వ్యవస్థ చిన్నాభిన్నం అయిపోయిందన్నారు. 2014లో అధికారంలోకి వచ్చిన రాష్ట్ర ప్రభుత్వం అప్పుడు 11శాతం నిధులు విద్యకు కేటాయిస్తే నేడు 6శాతానికి తగ్గడాన్ని ఖండిస్తుందన్నారు. రాష్ట్రంలో 15 వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్న 6,800 ప్రాథమిక పాఠశాలల్లో ఒకటే టీచర్ తో నడుస్తున్న పట్టించుకోవట్లేదన్నారు. 8,624 ప్రభుత్వ పాఠశాలలో మూసివేసిన ఘనత బీఆర్ఎస్‌దేననియ అన్నారు. సంక్షేమ హాస్టళ్లకు సరైన భవనాలు, మౌలిక వసతులు లేవన్నారు. రానున్న రోజులలో విద్యార్థులు ఏకమై రాష్ట్ర ప్రభుత్వాన్ని గద్దెదించుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఎఫ్ కన్వీనర్ జక్కుల సుశాంత్, హరి, భరత్, ఆకాష్ ,అనిల్ మొదలగు కార్యకర్తలు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులు అప్రజాస్వామికం : బీజేపీ

నవతెలంగాణ-చిట్యాల

బీజేపీ నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం అప్రజాస్వామికమని చిట్యాల మండల బీజేపీ అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ అన్నారు. బుధవారం ఉదయం పోలీసులు అక్రమంగా తమను అరెస్టు చేశారని తెలిపారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హామీలు నెరవేర్చడంలో విఫలమైందని భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ ముట్టడి కార్యక్రమం చేపట్టిన సందర్భంగా ఈ ప్రాంత బిజెపి నాయకులను ముందస్తుగా ఎమ్మెల్యే పోలీసులు ద్వారా అరెస్టు చేయడం సిగ్గుచేటని అన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ప్రతి మానవునికి ప్రశ్నించే హక్కు ఉంటుందని హక్కులను కాలరాసే విధంగా ప్రశ్నించే గొంతును అనగదొక్కాలని చూస్తున్న ప్రభుత్వానికి రానున్న రోజుల్లో తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. అక్రమ అరెస్టులతో భయపడేది లేదని అన్నారు.

ముత్యాలమ్మ బోనాలు సమర్పణ

నవతెలంగాణ-మంగపేట

శ్రావణమాసం పురష్కరించుకుని మండల కేంద్రమైన మంగపేటలో బుధవారం ముత్యాలమ్మకు బోనాలు సమర్పించారు. శ్రీ బహుజన పూజారుల సంఘం మంగపేట మండల అధ్యక్షుడు మానపల్లి వేణు ఆధ్వర్యంలో డప్పు చప్పుళ్ల మధ్య ముత్యాలమ్మ తల్లికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ బహుజన పూజారుల సంఘం మంగపేట మండల అధ్యక్షుడు మానపల్లి వేణు, మండల ప్రధాన కార్యదర్శి పల్లపు హరీష్, అశ్విని, గుంజ సమ్మక్క, ఏడుకొండలు, రాము ,రవి, చిప్ప లక్ష్మీనారాయణ, గురువయ్య తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోవాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి బొడ్డు కిషోర్

నవతెలంగాణ -కాటారం

మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ పై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి బొడ్డు కిషోర్ అన్నారు. బుధవారం మండలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ విధులకు హాజరుకాకుండా ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా సొంత పనుల్లో నిమగ్నమై కళాశాలకు వచ్చినట్లు హాజరు వేస్తున్నట్టు ఆరోపించారు. ఈ విషయాన్ని సంబంధిత అధికారులకు విన్నవించినా చర్యలు తీసుకోకపోవడం బాధాకరమని అన్నారు. తక్షణమే ఆ ప్రిన్సిపాల్‌ని సస్పెండ్ చేయాలని కోరారు. కళాశాలలో కరెంటు సదుపాయం లేక ఫ్యాన్స్ పనిచేయడం లేదని, సరిపడా ఫర్నిచర్ లేదని, మంచినీటి సమస్య, బాత్రూం సమస్యలు అనేకం ఉన్నాయని ఆరోపించారు. దూర ప్రాంతాల విద్యార్థులు వాటర్



తాగడానికి వాటర్ బాటిల్ తెచ్చుకున్న దుస్థితి నెలకొందని అన్నారు. వెంటనే సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సాగర్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

త్వరలో కార్యాచరణ ప్రకటిస్తా : బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సీఎన్నార్

నవతెలంగాణ-మల్హర్‌రావు

మంథని నియోజకవర్గ బీఆర్ఎస్ టికెట్ ఆశించిన టికెట్ రాలేదని, త్వరలోనే తన కార్యాచరణ ప్రకటిస్తానని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చల్ల నారాయణరెడ్డికి వెల్లడించారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. మంథని నియోజకవర్గ వ్యాప్తంగా గడపగడపకు పాదయాత్ర కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు దగ్గరయ్యానన్నారు.కేసీఆర్ జన్మదినం సందర్భంగా కాళేశ్వరంలో మృత్యుంజయ హెూమం నిర్వహించినట్టు తెలిపారు. అదే రోజు నియోజకవర్గ ప్రజలకు సేవ చేయాలనే ఆలోచనతో వచ్చే అసెంబ్లీ ఎన్నికల బరిలో ఉంటానని తన కార్యాచరణ ప్రకటించానన్నారు. కాటారం పీఏసీఎస్ చైర్మన్ గా కొనసాగుతూ మంథని నియోజకవర్గంలో పలు కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొన్నాని అన్నారు. ఇటీవల సీఎం కేసీఆర్ ప్రకటించిన బీఆర్ఎస్ నియోజకవర్గ లిస్టులో తన పేరు రాకపోవడంతో మనస్థాపానికి గురయ్యాన్నారు. త్వరలో తన కార్యచరణాన్ని ప్రకటిస్తానని తెలిపారు.

త్వరలో భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తా : చల్ల నారాయణరెడ్డి

నవతెలంగాణ- కాటారం

టిఆర్ఎస్ పార్టీ మంథని టిక్కెట్ విషయంలో తీసుకున్న నిర్ణయం తనను తీవ్ర ఆవేదన గురి చేసిందని కాటారం పిఏసిఎస్ చైర్మన్ చల్లా నారాయణరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మంథని నియోజకవర్గంలో గడప గడపకు పాదయాత్ర కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు దగ్గరయ్యానని తెలిపారు. 40 ఏళ్ల సుదీర్ఘ రాధిక జీవితంలో తనని హృదయాలకు హత్తుకున్న ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గ అభివద్ధిని కొరకు తాను బిఆర్ఎస్ టికెట్ ఆశించానని, పార్టీ లైన్లో ముందుకు సాగినట్లు తెలిపారు. కెసిఆర్ పుట్టినరోజున కాలేశ్వరంలో హెూమం నిర్వహించి అదే రోజున తన భవిష్యత్తు కార్యాచరణ ప్రారంభించినట్లు తెలిపారు. సీఎం కేసీఆర్ ప్రకటించిన జాబితాలో తన పేరు లేకపోవడం మనో వేదనకు గురైన నారాయణరెడ్డి త్వరలో భవిష్యత్తు కార్యచరణ ప్రకటిస్తానని తెలిపారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి : ప్రజా సంఘాల డిమాండ్

నవతెలంగాణ -కాటారం

మంథని మధుకర్ మతి కేసులో నిందితులను కఠినంగా శిక్షించాలని ప్రజా సంఘాల నాయకులు పీక కిరణ్, మోతే సాంబయ్య బుర్రి శివరాజు, అక్కల బాపు డిమాండ్ చేశారు. బుధవారం మండలంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మంథని మండలం ఖానాపూర్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన దళిత యువకుడు మంథని మధుకర్ ను 2017లో హత్య చేసిన విషయాన్ని, కొంతమంది జిల్లా అధికారులు ఆత్మహత్యగా చిత్రీకరించడాన్ని ఖండిస్తున్నామన్నారు. మంథని మధుకర్ ఉదంతం పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని, నిందితులను వేగంగా గుర్తించి శిక్షించాలని కోరారు. మంథని మధుకర్ ఘటన పై రాష్ట్ర హైకోర్టు ఈ నెల 31 లోపు రీకౌంటు దాఖలు చేయాలని జిల్లా అధికారులను ఆదేశించినప్పటికి నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరించడం సరికాదన్నారు. మధుకర్ ఆత్మహత్య చేసుకున్నాడని కొంతమంది ఆరోపణ చేస్తున్నారని, ఆత్మహత్య చేసుకుంటే అతని శరీరం పై గాయాలు ఎందుకు ఉంటాయని ప్రశ్నించారు. నిందితులను గుర్తించి ఈనెల 31 లోపు అరెస్టు చేసి మధుకర్ కుటుంబాన్ని ఆదుకోకుంటే మంథని కాటారం కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

మహాదేవపూర్ ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో 227 అంగన్‌వాడీ కేంద్రాలు

నవతెలంగాణ-మహదేవపూర్



మహాదేవపూర్ ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో 227 అంగన్‌వాడీ కేంద్రాలు పనిచేస్తున్నాయని సీడీపీఓ రాధిక రెడ్డి తెలిపారు. బుధవారం ఆమె నవతెలంగాణతో మాట్లాడారు. హాదేవపూర్ ప్రాజెక్టు పరిధిలో కాటారం, మహముత్తారం, మలహర్, మహాదేవపూర్ పలిమెల మండలాలు ఉన్నాయని, ఇందులో మొత్తం 227కుగాను ఇందులో 13 మినీ అంగన్వాడి కేంద్రాలుపనిచేస్తున్నాయని అన్నారు. 108 కేంద్రాలకు సొంత బిల్డింగులకు గాను 51 బిల్డింగులు వివిధ దశలో నిర్మాణంలో ఉన్నాయని అన్నారు. అంగన్వాడి కేంద్రాలోల పిల్లలకు ఆటపాటలతోఎల్కేజీ యూకేజీ, సంబంధించిన వర్క్ బుక్కులు ఇస్తున్నామని అన్నారు. 14 నుండి 18 సంవత్సరాలు లోపు కిషోర్ బాలికలకు పౌష్టికాహార కోసం బాలామృతం ఇస్తున్నామన్నారు. ఆరోగ్య లక్ష్మి పథకం కింద ఆరు నెలల నుండి మూడు సంవత్సరాల లోపు పిల్లలకు, గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం అందజేస్తున్నామని చెప్పారు. వీటిని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

మండలంలో 4300 గృహలక్ష్మి దరఖాస్తులు

నవతెలంగాణ- మహదేవపూర్

రాష్ట్ర ప్రభుత్వంఇల్లు లేని వారికి సొంత జాగా ఉన్నవారికి రూ.3లక్షలతో గృహలక్ష్మి పథకం కింద ఇల్లు మంజూరు చేస్తామని అధికారులు, పాలకులు చెప్పిన విషయం విధితమే. కాగా మహాదేవపూర్ మండలంలో 7 నుండి 10వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని చెప్పడంతో మండలంలోని 4300 మంది దరఖాస్తు చేసుకున్నారని తాసిల్దార్ లక్ష్మి రాజయ్య బుధవారం ప్రకటనలో తెలిపారు. 11వ తేదీ నుంచి ప్రతి గ్రామంలో ఇంటింటే పరిశీలన చేశామన్నారు. తుది జాబితాను జిల్లా కలెక్టర్‌కు సమర్పిస్తామని ఆయన తెలిపారు.

363 మంది రైతులకు రూ.2కోట్ల55 లక్షలు మాఫీ

నవతెలంగాణ-మహదేవపూర్

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రైతు రుణమాఫీ లో భాగంగా మహదేవపూర్ యూనియన్ బ్యాంకు నుండి 363 మంది రైతులకు రూ.2కోట్ల55లక్షలు రుణ మాఫి చేసినట్టు బ్యాంకు మేనేజర్ పురుషోత్తం బుధవారం నవతెలంగాణకు తెలిపారు. రైతులందరూ రుణమాఫీ అయిన వారు మళ్లీ రెన్యువల్ చేసుకోవాలని కోరారు. రుణం తీసుకున్న రైతులు సకాలంలో చెల్లిస్తే వడ్డీ తక్కువ పడుతుందని, ఇతర సౌకర్యాలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు.